ఆంధ్రసచిత్రవార


పత్రిక

శ్రీరంగ పట్టణం



8-1-65

30పైసలు



'గినాపియర్రీ' అనే 23 సంవత్సరాల ఫ్రెంచి తార.

వీనస్ పిక్చర్స్ సమర్పించు అశోక్ మూవీస్

సుమంగళి

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు


నిర్మాత గోవిందరాజన్

రచన ఆత్రేయ

సంగీతం మహదేవన్

స్టూడియో: శ్రీ సారధి

నవయుగ విడుదల



NVKR

డిస్ట్రిబ్యూటర్స్ : అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్.

చతుర్విధాభినయకోవిదులైన కళాకారులు
కూలంకషప్రజ్ఞా దురంధరులైన
సాంకేతిక నిపుణులు కలసిమెలసి
కనకధారల రూపొందించిన
మహాభారత చిత్రప్రబంధం

మాధవీ ప్రొడక్షన్స్

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు B.A., నిర్మాత: A.S.R. ఆంజనేయులు

వాణీ రిలీజ్

సంగీతం: ఘంటసాల... రచన: సముద్రాల... పాటలు: సముద్రాల, ఆరుద్ర, కొసరాజు... ఫొటోగ్రఫీ: C. నాగేశ్వరరావు... ఆర్ట్: S.V. కృష్ణారావు... డ్యాన్సు: పసుమర్తి కృష్ణమూర్తి... ఎడిటింగ్: A. సంజీవి

సీరియల్ కథలు

నా నవలకు మూలము ఏదీ కాదు, నా భావనా శక్తి మాత్రమే. భావనాశక్తికి మూలము నా జీవితంలో తారసపడిన వ్యక్తులు కాదు, ఊహాజీవితంలో నాకు తారసపడిన వ్యక్తులు మాత్రమే. ఊహాకు అందిన ఆలోచనలూ, ఆలోచనలకు అందిన సంఘటనలూ సర్వ సామాన్యంగా అందరు రచయితలూ తమకు తాముగా సృష్టించుకునేవే. అవిధంగానే ఈ నవల ప్రారంభించి ముగించాను.

నా సమక్షంలోనూ, నా పరోక్షంలోనూ ఈ నవల గురించి అనేకమంది చర్చించారు. వారందరికీ నా ప్రణామములు. జానకి పాత్రను తాముగా భావించి కొంతమంది కంట తడి పెట్టుకున్నారు. సీత పాత్ర తాముగా భావించి కొంతమంది మురిసిపోయారు. రమాదేవి పాత్రను తాముగా ఎవరూ భావించక పోయినా, ఆ పాత్రను సానుభూతితో అర్థంచేసుకున్నారు. రామారావును మొదట్లో తృణీకరించినా, తరువాత అర్థంచేసుకొని తనలో కలుపుకున్నారు.

"రామారావు అంత తొందరగా మారిపోతాడా" అని కొంతమంది ప్రశ్నించారు. "జానకి లాంటి బాధలు పడేవారు ఇంకా ఈ కాలంలోనూ ఉన్నారా" అని కొంతమంది తమ సంశయాన్ని వెలిబుచ్చారు. అంతా మన సంఘంలో ఉన్నవాళ్లే. మనతో జీవిస్తున్నవాళ్లే. మనం వారిని దూరం చేసుకోలేము. వారు మననుంచి దూరంగా పోలేరు.

కొంతమంది ప్రశ్నించారు, "జానకి పాత్రను ఆవిధంగా అంతం చేయటంలో మీది కరుడుగట్టిన హృదయమా లేక మీరూ మాతోబాటుగా కళ్ళు తుడ్చుకున్నారా" అని. కళ్ళుకాదు, ముక్కూ కూడా తుడ్చుకున్నాను. అటువంటి పాత్రను ఎంచుకున్నప్పుడు ఏమైనా చెయ్యాల్సిందే.

పాఠకులు ఈ నవలయందు చూపిన ఆదరాభిమానలకు నామనఃపూర్వక వందనములు అర్పిస్తూ ప్రస్తుతానికి శలవు తీసుకుంటున్నాను.

"హరికిషన్" (విజయవాడ)

* * *

హరికిషన్‌గారి "హృదయకుసుమాలు" నవలగా అంగీకరించటానికి బాగానే ఉంది. కాని సీత పాత్ర మాత్రం చాలా అతిశయముగా ఉంది. పల్లె సమాజములో తిరిగి పదిమంది పరిచయమూ లేక, పెద్ద చదువూ లేక కేవలం స్కూలుఫైనలు మాత్రం చదివిన పిల్లచేత ఉపన్యాసం ధోరణిలో సంభాషణలు అందిచ్చిన రచయితగారిని పాఠకులు విమర్శనా దృష్టితో చూడకుండా ఉండలేరు.

మోచర్ల ప్రసన్న అనంతం (భీమవరం)

* * *

నూతన సంవత్సరానికి హృదయపూర్వక అభినందనలు. మీరు ప్రచురించుతున్న "బంగారు పడచిన బాట" సహజంగా ఉన్నది. చిన్నయసూరి రచించిన పంచతంత్రముతో పోల్చవచ్చును. నేటి చైనా భారతదేశమును గురించి ఈ కథ వ్రాశారని అనుకో వచ్చు. సర్పమంగళం పులిని చైనాగాను, బంగారంను భారతదేశముగాను కథలో చేసికొన్న శాంతి మాత్రాము పంచశీల ఒప్పందముగా తీసికొనవచ్చును. ఏది ఎట్లయిన సర్పమంగళం పాత్రకు చైనా సరిపోతున్నది. కలువకొలను సదానందంగారికి మా ధన్యవాదములు. రాజకీయ వాతావరణము సుస్పష్టంగా ఉంది.

మూర్తి వెంకట అప్పారావు,
వి సూర్యప్రకాశరావు (దబ్బాకుపల్లి)

* * *

ఉత్తరాలు

శ్రీ హరికిషన్ గారు 'హృదయ కుసుమాలు' చాల సమంజసంగా ముగించారు. ప్రారంభములో కొద్దిగ నిరుత్సాహ పడినను, రానురాను దానిని రక్తి కట్టించారు. స్త్రీలు చపలచిత్తులే అని అన్నారు కాని, 'సీత' పాత్ర చాల గంభీరంగాను, చిత్త స్థైర్యం గలదిగాను సృష్టించారు. పద్మ మధ్య మధ్య కొద్ది అనుమానాలు రేకెత్తినప్పటికి కథ చాల ఉత్తమముగానే నడచింది. అనుమానాలు తీర్చుకోడ నికే ననండి, పరదా పడి అనండి పాత పత్రికల్ని తిరగ వేయాలని స్పుంది రచయితకు నా అభివందనములు.

ఎస్ శాంతిదేవి, (అనకాపల్లి)

* * *

జానకి లాంటి భార్య స్త్రీలలోను రామారావుగారి లాంటి పురుషుడు భర్తలలో ఉండవచ్చును గాని ఆదర్శనీయులైన సీత వంటి వారు మహిళలు వెయ్యికి ఒకరుండుట అరుదు. అట్టివా మన ఆంధ్ర దేశము కాన అని నా నమ్మకము. చెల్లి సీత తన అక్క జానకి బావ రామారావు గార్ల కాపురాలు కాపురం సరిదిద్ది తర్వాత రమాదేవిని రామారావును భార్య భర్తలుగా చేసి బాబును తన ముద్దు బిడ్డగా చూచుకొనుటకు రామారావు హృదయకుసుముగా సీతను స్వీకరించుట న్యాయము చేకూర్చినది.

సీతవంటి కన్నె పిల్లలు నాటికి ఒకరైన ఆదర్శనీయముగా తయారయి 'జానకి సర్పంగుహోము' లాంటివి మన దేశమున కవసరము గాన ధర్మ దేవత సహాయముతో నైనా సర్పంగుహోమములు ఆదర్శముగా నడిపించుదురని దైవము ప్రార్థిస్తున్నాను. జనముతో వింటే ఇటువంటి కథలు హరికిషన్ వ్రాసి మహిళా లోకమును ఉద్ధరించినందుకు నా ధన్యవాదాలు.

చిట్టూరి సత్యవతి (కాకినాడ)

కథలు

శ్రీ జ్ఞానానందస్వాముల వారిని అడిగి, 'చూపి' కి అర్థం 'దాగుకొని, అని వ్రాసి ఉంటే బాగుండేదేమో అనిపించింది.

కె శ్రీరామ్ (హల్లి)

* * *

"అఖండ జ్యోతి" కథ అఖండగా యుంది. రచయిత అయిన శ్రీ శ్రీనివాస్ గారికి నా అభివందనములు.

కాం వెం రాఘవరావు (భువనేశ్వర్)

* * *

మహాశయా, ఆంధ్రపత్రిక 25—12—64 సంచికలో ప్రచురించిన "అటవి నిజం శి' కథ, 'దొంగగా ఎవ్వరూ పుట్టరు, కాని సంఘం దొంగగా తయారుచేస్తుంది' యన్న సూక్తి ఆధారంగా వ్రాసిన కథా రచయిత శ్రీ పి ఎస్ నారాయణగారికి, మీకూ ధన్యవాదాలు చాలా జోహార్లు. మంచి కథ చదివాను యన్న తృప్తి గలిగింది.

మద్దుగారు బాబ్జి (కలకత్తా)

* * *

వై రాంబాబు, శాంత గార్ల 'కల్పన' కథ సన్నింతో ఆకర్షించింది. ముందు ముందు ఏంకా తుందో ఆదుర్దాగా చదివాను. ఇంతకుముందు ఏ కథలోను లేని కొత్తదనము ఉంది. నాకు చాలా పేపటిపరకు వెంకట్రామయ్య ఎందుకు తననిపోయాడో అర్థమవలేదు. అర్థమయిన తరువాత 'సీత' వంటి స్త్రీలు ఉండబట్టే ఒంటరి ప్రదేశములో వెంకట్రామయ్య వంటి టంటరుల బారినుండి రక్షించబడుతున్నారు. కథ 'కల్పన' కన్న 'సీత' అని పెడితే సమంజసముగా ఉండేదేమో. ఎట్లయినను కథ నన్ను చాలా ఆనందపరచినది.

'లక్ష్మీప్రసూన' (పెనమలూర్)

వ్యాసాలు

మీ పత్రికలో ప్రచురించిన గుంటూరు ఎ ఐ సి సి సభల ప్రత్యేక సమీక్ష చాలా బాగుంది. కాని అందులో 'జనాకర్షణ కల్గిన వ్యక్తి పండిట్ నెహ్రూ, ఆయన లేకుండ జరిగిన రెండవ ఎ ఐ సి సి సభ గుంటూరు సభ' అని ప్రచురించారు. మా ఉద్దేశ్యంలో శ్రీ నెహ్రూ లేకుండ జరిగిన మొదటి సభ గుంటూరు సభ. శ్రీ నెహ్రూ లేకుండ జరిగిన మొదటి ఎ ఐ సి సి సభ ఏదో మీకు తెల్పాలని ఆశిస్తాను.

జవ్వాది వెంకట రాంబాబు (విజయవాడ)

* డిల్లీలో ఒకటి జరిగింది.

* * *

25—12—64 పత్రికలో రాజేంద్రప్రసాద్‌గారి లేఖ చదివిన తరువాత ఈ ఉత్తరము వ్రాయకుండా ఉండలేకపోయాను. గోపాలరత్నంగారు జయసింహను గురించి వ్రాసిన దానిలో ఏమీ అతిశయోక్తి లేదు. మన దేశము వచ్చిన ఇంగ్లండు జట్లను రెండవ రకము జట్లు అని ప్రసాద్‌గారు వర్ణించారు. కాని ఇటీవలే ఇంగ్లండు పర్యటించిన ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుపై ఆడినవారు ఆదే రెండవ రకము జట్టు ఆటగాళ్లని ప్రసాద్‌గారికి తెలియదేమో? శ్రీ విజీని గురించి ప్రసాద్‌గారి విమర్శ సమంజసమైనదే. ఎందుచేతననగా ఆంధ్రులైన కూడా విజీగారు ఆంధ్రలో క్రికెట్ ఆట అభివృద్ధికి పాటుపడకుండా, యు పి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉంటూ ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధికి దోహదముచేశా రనడము చాల పొరపాటు.

కాన్పూరుకు బదులుగ హైదరాబాద్‌ని టెస్ట్ సెంటరుగా చేయమంటూ ఆంధ్రులు చాలకాలము నుండి మొరపెట్టుకుంటున్నా, ఈ విషయమై శ్రీ విజీ ఆంధ్రులను సమర్థించక, పైగా కాన్పూరు నుండి టెస్ట్ సెంటరు మరొకచోటికి మార్చబడకుండా చేయడం చాల విచారకరము. ఏమైనా క్రికెట్, గురించి వ్రాసిన శ్రీ వి గోపాలరత్నంగారికి నా కృతజ్ఞతలు.

ఏకం గోవిందరావు (రాజమండ్రి)

64 వ పేజీ చూడండి

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 8—1—'65
క్రోధినామ సం॥ పౌష్య మాస శు॥ పంచమి
సంపుటము 57 సంచిక : 19

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15 60 ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ 120 00. అమెరికా రూ 176 80 ఆస్ట్రేలియా రూ 148 20

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15 60 పై.
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1



మీ పెళ్ళిగ్రాం పోస్టులోనే పంపాం! అక్షలమందికి లేని బాధ మీ కెందుకు?

మనలో మాట

ఈ సంచికలో సేము ప్రజలను పీడిస్తున్న ముఖ్య సమస్యలు రెండిటి మీద ఒక వనితాలోకం రచయిత్రి వ్యాఖ్య ప్రచురించాము; ఈ వ్యాసం కేవలం వనితాలోకం దృక్పథం పాఠకులకు అందచెయ్యాలనే ఉద్దేశంతోనే వేశాము. కాని కొంతకాలం దాకా ఈ వ్యాఖ్య 'వనితావాణి' శీర్షిక నింపే అవకాశం ఏర్పరచవచ్చు....

* * *

శ్రీ శ్రీకృష్ణ 1964ని సమీక్షించారు; అనారోగ్యం వల్ల రెండు వారాల క్రితం తమ న్యూఢిల్లీలేఖ పంపలేకపోయారు...

* * *


ఇంతకు ముందు శ్రీరంగం గురించి శ్రీ ఎస్. రామకృష్ణ పంపిన వ్యాసం, ఫొటోలు వేశాము. ఈ సారి శ్రీరంగ పట్నానికి సంబంధించిన వ్యాసం, ఫొటోలు ప్రచురిస్తున్నాము..

* * *

పై వారమే సంక్రాంతి ప్రత్యేక సంచిక! ఈ సంచికకు సంబంధించిన వివరాలు కొన్నివారాలుగా ప్రకటిస్తూనే వచ్చాము.....

విషయానుక్రమణిక

ముఖచిత్రం. 'మంగమ్మ శపథం'లో జమున


1965 స్థితి గతులు
మీరంతా ముందుగా బాంబులు మీ పారెయ్యాలి
ముందు మీరు పారెయ్యాలి
లాభం లేదు మీరే ముందు
అయినా సరే. శాస్త్రి గారి మౌనం తప్పదా.
నేనూ అందరితో పాటే వాడినే!
మీరెంతో నేనూ అంతే!
ఇండియాదే అన్యాయం!
అయూబ్ పలవరింత
మంచి మందు
1965 లో జయప్రకాశ్ తన మంచి మందును అంతటా ప్రవేశ పెడతాడు
1965 లో ఢిల్లీ కన్నా మద్రాసే బాగుంటుంది.
ఛలో మద్రాస్
లోహియా పిల్లతరహా కొనసాగక తప్పదు.
ప్రయివేటు రంగం
ప్రభుత్వ రంగం
క్లిష్టపరిస్థితిలో నేటి ప్రపంచం
రక్షణ ఏర్పాట్లలో కొరత
కమ్యూనిస్టుల చీలికలు పెరుగుతాయి
అణుశక్తి జ్వాలలు

న్యూఢిల్లీనుంచి 'శ్రీకృష్ణ' సమీక్ష

1964 విషాదపూరిత వాతావరణం!

ఏ రెండు గడియారాలూ ఒక విధంగా వుండవన్నది ఒక సుప్రసిద్ధమైన ఆంగ్లసామెత. చరిత్రలో సాగిపోయే ఏ రెండు సంవత్సరాలయినా అంతే.

ఒక సంవత్సరం వున్నట్టు మరోటి వుండదు. ఈ ఏడాది జరిగిన సంఘటనలు వచ్చేఏడాది జరుగుతాయని ఆశించటానికి అవకాశంలేదు, అలా ఆశించటంలో ఔచిత్యమూ వుండబోదు!

అసలు సంగతి ఇది! 1964 సంవత్సరానికి స్వస్తి చెప్పుకొంటున్న తరుణం ఇది. కొత్త సంవత్సరంలో రాగల కొత్త అదృష్టానికి సంబంధించిన ఆశలు అపోహలు ఎన్నెన్నో మనలో ఆవిర్భవిస్తున్నాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే 1964 సంవత్సరాన్ని జాతీయ విచ్ఛిన్నకర సంవత్సరంగానైనా లేదా అనైక్యతాపూర్ణ సంవత్సరంగానైనా అభివర్ణించవచ్చును. కాని, 1962 సంవత్సరానికి, దీనికీ ఎంతో వ్యత్యాసమున్నా పరాయివాని దృష్టిలో మాత్రం రెండు సంవత్సరాలలోనూ మన గౌరవం సన్నగిలిపోయింది.

1962 లో భారతదేశంలో అవమానం అప్రతిష్టల పాలయింది. 1964 లో ఐకమత్యం అనే పదార్థం మన దేశంలో ఎండమావుల్లాగా పిటి బుడగల్లాగా తయారయింది. ఈ రెండు సంవత్సరాల స్థూల పరిచయం ఇదే.

1964 సంవత్సరం శ్రీ నెహ్రూ అనారోగ్యంతో ఆరంభమయింది. ఆమాటకొస్తే, శ్రీ నెహ్రూ తనకు ఎన్నికల సమయంలో సంభవించిన అస్వస్థతనుంచి కోలుకోలేదు. అందువల్లనే కాబోలు చివరిసారిగా ఆయన ఏర్పరచిన మంత్రివర్గం కూడా అంతంతమాత్రంగానే ఉన్నది. కాకపోతే — చీఫ్ విప్ ను తీసికొచ్చి కాబినెట్ హోదా మంత్రిగా చేయటం విడ్డూరం కాక మరేంటి? చైనా దురాక్రమణ ధర్మమా అంటూ, తన మంత్రివర్గంలో నున్న 'పరాన్నభోక్త' లనంతా సాగనంపే సువర్ణ అవకాశం ఆయనకు లభించినా శ్రీ నెహ్రూ దాన్ని వినియోగించుకోలేకపోయారు.

అంతటితో ఆగలేదు. సంవత్సరం తిరక్కముందే దాక్షిణాత్యుడు కామరాజు కేంద్రంలో తన జెండాను ఎగురవేసి ఓ పథకం అంటూ ఆరంభించి కొన్ని ఆర్భాటం చేశారు. ఇదే అదనుచూచుకొని ఆరుగురు మంత్రులను స్వచ్ఛంద ప్రవాసానికి పంపటం జరిగింది. శ్రీయుతులు మొరార్జీదేశాయ్ జగ్జీవన్ రామ్ కె సి రెడ్డి గోపాల్‌రెడ్డి ఎస్ కె పాటిల్, కె ఎల్ శ్రీమాలి అనే ఆరుగురు సీనియర్ కాంగ్రెసువాదుల నిష్క్రమణంతో అక్కడికి అప్పటికి ఒక ఘట్టం ముగిసింది.

అనతికాలానికే శ్రీ నెహ్రూ కాలధర్మపు కార్యక్రమంలో సమసిపోయారు. ఇంతలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి పట్టాభిషేకం చేయటం జరిగింది. శ్రీ నెహ్రూ కార్యక్రమాన్ని శాస్త్రిగారు కొనసాగిస్తారని మంత్రివర్గంలోని 'భోక్త' ల నందరినీ ప్రవాసంలోకి పంపించి కొంత సముద్ధరణ కార్యక్రమం నిర్వహించగలరని భారతావని ఆశతో ఎదురుచూస్తున్నది. కనీసం మూడు నెలలలోగా అయినా మంత్రివర్గానికి ఓ చక్కని రూపం కల్పిస్తారని ప్రజలు ఆశించారు. కాని శ్రీ శాస్త్రి అది చేయక పోగా ఉన్న "ఒండుగమారి సరుకు"కు తోడు ... కొంత అలాంటి సరుకునే చే —



గాంధీ జీవితంపై తీయదలచిన చలనచిత్రానికి దర్శకత్వం వహించనున్న బ్రిటిష్ నటుడు నిర్మాత అయిన రిచర్డ్ ఎటెన్‌బరో ఇటీవల ఢిల్లీలో సమాచార, ప్రచారశాఖల మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నప్పటి దృశ్యం. ఈ చిత్రం నిర్మాత శ్రీ మోతీలాల్ కొఠారీ కూడా ఉన్నారు.

అప్పుల పాలయిపోయిన భారతావని!

ఇంగ్లీషు భాషకు స్వస్తి చెప్పటంలో ఔచిత్యం ఎంత?

కేంద్రంలో మంత్రుల మధ్య భేదాభిప్రాయాలు వస్తూనే ఉంటూనే ఉన్నాయి ప్రతిరోజు వాళ్ల మధ్యన ఏదో వింత జరగాల్సిందే ఈ తగవులాటలన్నీ చిత్రాతి చిత్రంగా ఉంటాయి కాని ఇంత సిద్ధాంత రాద్ధాంతం జరిగినా ప్రధాని శ్రీ శాస్త్రి తో ఉన్నతాసనంమీద కూర్చొని దీన్నంతా మౌనంగా చూస్తూనే ఉన్నారు ఇండియాలోని ఆర్థిక రాజకీయ రంగాలలో జరుగుతున్న తారుమారులన్నీ కూడా శ్రీ శాస్త్రికి తెలియనివి కావు.

లార్డ్ అట్లీ పేరు విజ్ఞులైన పాఠకు లందరికీ సుపరిచితమే ఆయన తాను వ్రాసిన పుస్తకం 'ఎ ప్రైమ్ మినిస్టర్ రిమెంబర్స్'' లో "ఏ సమస్య మైనా, ఏ అంశమైనా వ్యక్తికి గురిచేయటం తరచుగా మనం చేసే తప్పు'' అన్నారు 'కాల పరిణామాల వశాత్తు పరిస్థితులు వాటంతట అవే కుదుట పడకపోవు'' అన్నది శ్రీ అట్లీ వాదన

భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన ఒకానొక సోషలిస్టు ప్రధాని భావాలే ఇలా ఉన్నాయి! ఈనాటి మన దేశాన్ని పరిస్థితులను చూస్తే ఇక్కడి పెద్ద లంతా శ్రీ అట్లీ భావాలనే తూ చ తప్పకుండా అమలుజరుపు తున్నారనిపిస్తున్నది ప్రభుత్వంలో ఎవరి కదిపి చూచినా 'ఆగండి'' అనో లేదా "వేచి చూడండి' అనో సమాధానం లభిస్తుంది పార్లమెంటుకూ విశేషించి 'పబ్లిక్ అకౌంట్స్ కమిటీ'' కి జావ్యం చేసేందుకు సంపూర్ణమైన స్వాతంత్ర్యం ఉన్నది ప్రతి సంస్థ కొంటువెడ టానికి సవాలక్ష కారణా లుంటాయి ఉదాహరణకు పబ్లిక్ అకౌంట్సు కమిటీలో కాంగ్రెసువాదులంతా ఒక ముఠాలాగా పేరుకపోయి ఉన్నారు పైగా ఈ సంస్థ అధ్యక్షస్థానాన్ని అలంకరించిన వ్యక్తి ఒక కాంగ్రెసువాది కావటం మరీ విడ్డూరం అసలు ఆ కమిటీ చేసేదంటూ ఏమీలేదు— లేనిక పోగా తప్పుడల్లా ప్రభుత్వంతోపాటు దుయ్యబట్టటం మినహాయిస్తే!

1964 లో భారతదేశం, మున్నెన్నడూ లేనంత ఆర్థిక అస్తవ్యస్తపు పరిస్థితిని ఎదుర్కొంటున్నది ఆహారపు కొరత అధిక ధరలు దేశీయ స్వరూపాన్నే తల్లక్రిందులు చేశాయి అయినప్పటికీ, సమర్థవంతమైన కృషికి ఆరంభం జరుగలేదు స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా కేంద్రం మాట, రాష్ట్రాలలో చలామణి కా(లే)క పోవటం కూడా 1964 లో జరిగింది

దేశం ఈనాడు అష్టకష్టాలను— కాదు— అష్టాదశ కష్టాలను ఎదుర్కొంటున్నది దానికి తోడు ఏ వైపు చూచినా అప్పులే! ఈనాడు, మన దేశం— ఇంటర్నేషనల్ మానిటరీ ఫండు వారికి 75 మిలియన్ల డాలర్లను ఇవ్వవలసి ఉన్నది 'ఇండో — పాక్' ఇండస్ కమిషన్‌కు మరో 16— మిలియన్ల డాలర్ల ఋణం అలానే ఉన్నది పారిశ్రామికంగా అవసరమైన ముడిసరుకులు ఇతర పదార్థాల దిగుమతిలో 'పది శాతం కోత అనివార్య మయి పోయింది అయినప్పటికీ, 'ఎస్సో' వారిచే ఒకానొక మానె కర్మాగారాన్ని నిర్మాటు చేయించే ప్రతిపాదన కేంద్ర మంత్రిత్వశాఖ ఇంకా చర్చిస్తూనే ఉన్నది దీని ద్వారా ఏటా మూడు కోట్ల రూపాయలకు సరిపడే విదేశీమారకద్రవ్యాన్ని మిగల్చవచ్చునని అంచనా

1962 మార్చి నెలలో వెలువడిన రిజర్వుబ్యాంకు 'ప్రకటన' ఒకటి 'టెక్స్‌టైల్' పరిశ్రమకు చెందిన వివరాలను పరిశీలిస్తూ, వ్యాపార వ్యవహారాన్ని ప్రకటించింది ఒకానొక అంచనా ప్రకారం, భారతదేశం 1960 లో 339 6 కోట్ల రూపాయల విదేశ మారకద్రవ్యాన్ని సంపాదించేందుకు 492 12 కోట్ల రూపాయల విదేశమారక ద్రవ్యాన్ని వెచ్చించటం!

1960 నాటికన్నా, ఈనాటి స్థితిగతులు మరీ దారుణంగా, నిరాశాజనకంగాను ఉన్నాయి ఈనాటి అనిశ్చిత వాతావరణం పారిశ్రామిక ముడిపదార్థం దిగుమతులను మరికొంత తగ్గించేయగలవని ఒక విశ్వాసం ఎంత తతంగం జరుగుతున్నా సరి స్థితిలో అభివృద్ధిగాని అభివృద్ధికి కనీసపు కృషిగాని కనుపించకపోవటం మరీ విషాదకరం

ఈ బాధలన్నీ ప్రభుత్వ పెద్దల తలల కెక్కవు ఈ న్యూఢిల్లీ మహానగరంలో మామూలుగా జరిగే సభలు, సమావేశాలూ, వేడుకలూ వినోదాలు జరుగుతూనే ఉంటాయి గతవారమంతా కుటుంబ నియంత్రణ' వారోత్సవాలలో నగరం మార్మోగింది అంతకుముందు గాక తంతి తపాలా వారోత్సవాలూ ముగిశాయి

ఈనాటి ఆర్థిక అస్తవ్యస్తపు పరిస్థితికి శాస్త్రి గారి ప్రభుత్వమే కారణమని చెప్పటం కూడా పొరబాటే కావచ్చును శాస్త్రిగారిది నెహ్రూ వారసత్వం అంతేగాదు, ఇది అసమగ్రపు పరిపాలనకు, అవివేకపు నిర్ణయాలకు కూడా వారసత్వమే! వ్యవసాయ ఉత్పత్తులు అధికం కావాలని ఒకటికి నాలుగు సంఘాలనూ వాటిమీద కొన్ని ఉపసంఘాలనూ నియమించటం నెహ్రూజీ సాధించిన ఘనకార్యమే! తృతీయ ప్రణాళిక (నిరుపయోగం అని తెలిసి కూడా) శ్రీ నెహ్రూ దాని స్వరూపాన్ని తగ్గించలేక పోయారు ఫలితంగా తలకు మించిన పన్నులభారం సామాన్యుడి నెత్తిన పడింది పన్నులభారం ఎక్కువ కావటం— అంటే— మరో అర్థంతో చెప్పాలంటే— పన్నుల ఎగవేత కూడా అధికం కావటమే నన్నమాట ధరల పెరుగుదలకు అధిక పన్నులకు ఎంతో అవినాభావ సంబంధం ఉన్నది!

ఇదీ దీని స్వరూపం పరిస్థితి ఇంతగా విషమించకపోతే, ఇక విముక్తి ఎలా సంభవమో అనుమానాస్పదంగా ఉంది

దీనికి తోడు భాషా సమస్య ఒకటి 1965 జనవరి 26 నుంచి ఇంగ్లీషుకు అధికార భాషగా స్వస్తి చెప్పే ఆలోచనలో అర్థంలేదు అనాటినుంచి దేశంలో నవశకం ఆరంభం అవుతుంది ఇదంతా మంచికో లేక చెడుకో?

ఏమైనా 1964 భారతదేశానికి చెడ్డ సంవత్సరం 1965 ఎలా వుంటుందో వేచిచూదాం మన నాయకుల్లో యీ కొత్త సంవత్సరంలోనైనా ప్రయోజనకరమైన నూతనవివేకం కలిగితే మనం ధన్యులమే!





ఇటీవలనే జరిగిన 'యుకారిస్ట్' కాంగ్రెసు సందర్భంగా బొంబాయి వచ్చిన కార్డినల్ గ్రెగరీ అగాజియానియన్ అక్కడి 'గ్రేస్ సెంటర్'ను సందర్శించారు!

సరాగమాల — వి.ఎ.కె. రంగారావు

ర[illegible]యుక్తంగా జరిగింది. ఏ వూరు వెళ్ళినా పాటలూ పద్యాలూ రాగాల తోగాలు. అయినా రాయలసీమ రాళ సీమ అని ఈసడించిన వాడు ప్రాణ కోసం సాముచేసినవాడే. పెన్నగిరి, అహోబిలం, ఆలంపూర్ యెంతో అందమైన ప్రదేశాలు. అలసిపోయిన మనసులకు చూడగానే ఆహ్లాదాన్ని కలిగించే ప్రదేశాలు మరి. ఇవీ ఆ రాళ్ళసీమలోనివే కదా! చాలవట్టుకు రోడ్లు మాత్రం నడుములు జారేటట్లుగానే ఉన్నవి.

తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు మొదలైన వూళ్ళలో రికార్డు డీలర్లను కలుసుకున్నాను. సమగ్రమైన పద్ధతిలో రికార్డులను ఉంచి, వాటిని అమర్చవలసిన విధానంతో కంటికి ఇంపుగా, అమర్చి కొనేవారికి అన్ని సౌకర్యాలనూ అందిచ్చే వాటిలో అగ్రశ్రేణి ముఖ్యంగా అందుకొంటుంది కర్నూలులో ఉన్న హారీతా కంపెనీ. ఈ సంగతి ఆ వూరి వారికి నేను వేరే చెప్పనవసరం లేదు. కాని కొంత మంది డీలర్లు ఇటువంటి కంపెనీలను చూసి నేర్చుకోవలసినది యెంతైనా ఉంది.

ఇక మామూలుగా కిరాణాకొట్లు అంతర్భాగంలో ఉన్న రికార్డు షాపులు కూడ కొన్నిటిని చూశాను. సొంత దారులు ఒక మాట అంటారు. కేవలం రికార్డులనే పెట్టుకొని ఇటువంటి చిన్న చిన్న వూళ్ళల[illegible] అంటారు. కావచ్చు. అందుకని తక్కినసామానులూ అమ్మవచ్చు. కాని చేయి గూడని పని యేమిటంటే అన్నిరకాలు ఒకే దగ్గర చిల్లర మల్లరగా చూసేవారికి చిరాకు కలిగించేలా ఉంచకూడదు. ఈ ప్రాథమిక సూత్రం వారు పాటించటం లేదు మరి.

ఒక విచిత్రం జరిగింది. ఒక వూర్లో తక్కువగా బట్టలు వేసుకొన్న ఒక ఆసామి వచ్చి ఒక కవరు చేతిలో పెట్టాడు. ఏదో సరాగమాలకు సంబంధించిన ప్రశ్నావళీ లేఖను కాని అది చేతిలో ఉంచుకొని అతనితో నాలుగు మాటలాడాను. అతను సరాగమాల విషయాలు మాటలాడక రికార్డుల డీలర్షిప్ కావాలని అన్నాడు. ఆ విషయాలు నా అధీనంలో లేదని అన్నాను నవ్వేసి. యెంత మాట. కవరు ఉంచండి రంగారావుగారూ అన్నాడు. దానికేం అన్నాను. అతను లేచి బయటికి వెళ్ళగానే కవరు చించి చూశాను. అందులో ఉన్నవి అయిదు వందల నోట్లు. నవ్వుకునే ముందు విభ్రాంత పోయాను. వెంటనే కేకవేసి తిరిగి పిలిచి కవరు (జాగ్రత్తగా నోట్లు లెక్కపెట్టి) అతని చేతిలో పెట్టి, దగా పడ్డ తమ్ముడా పోయిరా అన్నాను. నేను లంచంగా పుచ్చుకొనేది పేరు పోసి డబ్బే పుచ్చుకుందామంటే అంతగా ఇచ్చుకునే తాహతు అతనికి కాదుకదా. అటువంటి వారికి ఒక పదిమందికి కూడా ఉండదు. అయినా నాకూ గ్రామఫోను కంపెనీకి యెటువంటి సంబంధమున్నదో అతనికి తెలిసి ఉంటే ఈ వృథా ప్రయాస పడి ఉండేవాడు కాదు.

అనంతపురంలో తక్కువ రసవద్గోష్ఠి జరిగింది. పాల్గొన్నవారు సరిగి రాధాకృష్ణ, చక్రవర్తి, కె. ఎస్. వేణుగోపాల్, సత్యరంగారావు ప్రభృతులు. జరిగిన చర్చ ఆధునిక గేయ కవిత్వంపైన, 'మగలే కొన్నల' పాటపై నా వ్యాఖ్య గురించి, కొన్ని సొంత రచనలను సరిగి రాధాకృష్ణ పాడి వినిపించారు. కొందరి ఆధునిక గేయకర్తల ఉద్దేశాన్ని చూస్తే వారిది ఆధునిక కవిత్వమే కాదు. ప్రతి మాటా, ప్రతిభావం సులభంగా అర్థం అవుతుంటే అది మాడర్న్ పొయిట్రీ యెలా అవుతుందో అని వారి వాదన! ? ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యులైన సత్యరంగారావు కబీర్ వేషంతో రంగస్థలంపై పెద్ద పేరు పొందిన వారట. మద్రాసే గాని మరొక వూరితో స్థిర పరిచయం లేని నాకు అది తెలుసుకొనే అవకాశం లేపోయింది.

'రామదాసు' నాటకంలో కబీర్ పాడే తారానాథ్ భజన ఒకటి పాడి వినిపించారు. మాటలు[illegible]

మార్టిన్ లూథర్ కింగ్



1964 నోబెల్ శాంతి బహుమతి పొందిన కింగ్

సుమారు రెండు సంవత్సరాల క్రితం ఈ వ్యాస రచయిత కొందరు ఆసియన్ మిత్రులతో శాన్ ఫ్రాంసిస్కోలో ఒక టాక్సీలో ప్రయాణం చెయ్యటం జరిగింది. ఇద్దరు భారతీయులు, ఒక పాకిస్తానీ, ఒక మలేసియా (చైనా జాతికి చెందినవాడు) దేశస్థుడు ప్రయాణం చేసిన ఆ టాక్సీ డ్రయివరు ఒక నీగ్రో. జాతి విచక్షణ చర్చరాగా మార్టిన్ లూథర్‌కింగ్‌ని గురించి 'మీ అభిప్రాయం ఏమి' అని ఒక భారతీయుడు అడగటం సంభవించింది. "హి ఈజ్ ఎ ఫూల్" అన్నాడు టాక్సీ డ్రయివర్. కోపంగా అతను 'బ్లాక్ ముస్లిం' సంఘానికి చెందిన వాడని తర్వాత తెలిసింది. ఈ సంఘం వారు తెల్లజాతి అమెరికన్లందరినీ హత మార్చాలంటారు.

మార్టిన్ లూథర్‌కింగ్ మతం దీనికి పూర్తిగా వ్యతిరేకం.

కింగ్ అమెరికన్ నీగ్రో. తన జాతివారికి వందల సంవత్సరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనే ఉద్యమం నాయకుడు. జాతివిచక్షణ దృష్టితో తెల్ల అమెరికన్లు నల్ల అమెరికన్ల పట్ల చూపుతున్న అమానుష క్రౌర్యాన్ని అరికట్టటానికి పూనుకున్న వ్యక్తి. కాని కింగ్ మతం అహింసామతం. నీగ్రోల ఉద్ధరణ శాంతియుతంగా జరగాలని ఆయన బోధిస్తాడు. అమెరికన్ రాజకీయ, సాంఘిక రంగాలలో శ్రీ కింగ్ పాత్రని భారత దేశంలో మహాత్మా గాంధీ పాత్రతో పోల్చవచ్చు.

మార్టిన్ లూథర్‌కింగ్ 35 సంవత్సరాల క్రితం అలబామాలో జన్మించాడు. క్రైస్తవ మత ప్రచారక వృత్తిని అవలంబించి తనజాతి ఉద్ధరణ ఉద్యమంలో మునిగిపోయాడు.

ఇంతదాకా ఆయన 16 సార్లు కారాగృహానికి వెళ్ళవలసి వచ్చింది. మొత్తం మీద 10 సంవత్సరాలు జయిలులో ఉన్నాడు. శ్వేతజాతి తీవ్రవాదుల చేతులలో ఎన్నో హింసలకి లోనయ్యాడు. కాని కింగ్ తన అహింసామార్గాన్ని వదులుకోలేదు. నీగ్రోల పరిస్థితిలో ఎన్ని మార్పులు వస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారి తరఫున ఎన్ని శాసన సంస్కరణలు అమలులోకి తీసుకు రావటానికి ప్రయత్నిస్తున్నప్పటికీ నల్ల అమెరికన్లకి ఏ మాత్రం న్యాయం చేకూరటం లేదన్న విషయం అందరికీ తెలుసు. శతాబ్దాలుగా బానిసలుగానే ఉండిపోయిన నీగ్రోలలో ఆగ్రహం ప్రోత్సహిస్తూ నానాటికీ పెరుగుతోంది. 'బ్లాక్‌ముస్లిం' వంటి తీవ్రవాదోద్యమాలు బలపడే అవకాశాలు అధికం అవుతున్నాయి.

తెల్లజాతి నాయకులు, మార్టిన్ లూథర్‌కింగ్ పాత్ర ముఖ్యతని గుర్తించి సాంఘిక విప్లవానికి తోడ్పడక పోతే ఏమి జరుగ మున్నదో చెప్పటం కష్టం.

ఎక్స్



"విజయసింహ"లో ఎల్ విజయలక్ష్మి

విన్న వెంటనే హృదయానికి హత్తుకుపోయినవి.

ఏక్‌దిన్ మాతమే మిల్ జావా
మాతారోవే యా మానీ
ఐహాన్ రోయే బారో మానీ
ఫుర్‌కా బోరా లిన్‌దిన్ రోతే
ఢూండే దూసరే యారీ

నిజమే మరి గర్వశోకముకన్నా శోకములేదు అహంకారము కన్నా అంధకారములేదు అనంతృప్తి, అత్యాసకన్నా దారిద్ర్యములేదు

అనంతపురంలోనే ఒక 'మ్యూజికల్ అప్పర్ మూన్' యింజినీరింగ్ స్టూడెంట్స్ పుణ్యమా అంటూ గడిపాను వారికొక విద్యార్థి వాద్య బృందం ఉన్నది అందరు యింజినీరింగ్ విద్యార్థులే ఒక

సరాగమాల

యూకలిలి వాయించిన నరసింహారావు తప్ప ఈ బృందానికి నాయకుడూ హార్మోనియం వాద్యకుడూ ప్రిన్సిపాల్ మొదట హవాయన్ గిటార్‌పై ఆర్సి ఆర్ నాయక్ 'ప్రేమ పత్ర' మెక్సికన్ రోజ్, నతువ్‌హమ్ బాబో వాయించారు తరువాత విల్సన్ కొన్ని పాటలు పాడారు జగదీష్ 'సావన్‌కీ మహినేమే' కొంచెం మూర్తి అర్గన్‌పై వాయించారు

కార్యక్రమం అంతటికీ నాకు నచ్చినవి నాలుగు నరసింహారావు యూకలిలీపై మృదు మధురంగా వాయించిన నీవు లేక వీణ' ఆ వస్తువులోనే ఉంది ఆ మాధుర్యం అంటారేమో నిజమే కాని దానికి సరిపడే మధురిమను వాదనంలో కూడా చూపించారు ప్రిన్సిపాల్ హార్మోనియంపై వినిపించిన 'హమ్మత్ వాలే హో జవా' కూడ భలేగా చలాకీగా అచ్చంగా కిషోర్‌కుమార్ పాటలాగా ఉంది వాద్యానుసరణలో కూడ ఇవి మెళకువలు ఒక్క హార్మోనియంపై చూపించటం విశేషమే విల్సన్ పాడిన ఐ లవ్ యూ' మరొక మెరపు నాయక్ గిటార్‌తో చవి చూపిన 'అంబ్ దాహో హైయే' కూడ ఆ కోవకే చెందుతుంది విద్యార్థులలో ఈ స్థాయి వాద్యబృందం ఉండటం నిజంగా మెచ్చుకోదగ్గ విషయం నాకు నచ్చిన విషయం మరొకటి ఇందులో ఇద్దరు ముగ్గురు రెండు వాద్యాలను అవలీలగా ధరిస్తున్నారు ఈ పాట లన్నిటికి లయకారకుడు శ్రీహరి

కడపలో మిత్రులతో కలిసి బొబ్బిలియుద్ధం చూడటానికి వెళ్ళాను అంతటి పూర్ణ, చక్కని గ్రాండ్ లైటింగ్ ఉన్న ఆధునిక చిత్రగృహంలో సిగరెట్లపై నిషేధమని స్లైడ్ వేస్తూ కూడ హాలంతా ధూమ ధూసరితమై యుండటం నాకు చాలా చికాకు కలిగించింది ప్రేక్షకులూ, పోలీసు దళం వారు, ఒక వేళ ఉంటే ప్రేక్షక సంఘాలూ ఈ నియమోల్లంఘనను యెందుకు ఉపేక్షిస్తున్నారో తెలియకుండా ఉంది కర్నూలులో కిలుగుర్రం చూడటానికి వెళ్లితే ఇదే పరిస్థితి యెదురయింది కాని అక్కడ ఎందుకో బాధగా తోచలేదు ఏది యేమయినా ఇటువంటి అరాచకము జరుగుతున్నపుడూ ప్రేక్షకులూ, అధికారులూ తగిన చర్య తీసుకుంటారనే ఆశిస్తాను

*　　*　　*

సత్యభామ అలకలోగిలిలో చేరటం, శ్రీకృష్ణుని యేడిపించటం, చివరికి నాను పాదమున తల తాంగ ద్రోయటం అందరికీ తెలిసిన విషయమే అదీ పారిజాతం కొరకు కడపలో విందారగించవచ్చని రమ్మని ప్రార్థిస్తే కృష్ణవర్[illegible]ని ఒక కృష్ణనామధేయ కళ్ళెర్రజేసి [illegible] మాటా వినవలసిన అవసరం లేదని [illegible]న్న ను భావ చెప్పి మూరు మాటాడక అదృశ్య[illegible]ం వలన 'బాల పల్లవగ్రాస కషాయ కంఠ కలకంఠ వధూకల కాకలీధ్వనిన్' సత్యను సేరాన్ని సంహారం చేస్తుందేమో అనుకున్నాను అంతవరకు రాలేదు కాని ఆ తరువాత యెంత ప్రతిమాలుకొన్నా ఒక్క పాటకు ఒప్పుకొనలేదే!

పాట పాడమంటు పలునారు వినుకోర
ఇంతసేపు నమ్మ నంతబెట్టి
బెట్టు చూపనీకు హెట్టుగా తోచెనో
కృష్ణ నామ నీది కరకు గుండె

ఈ కరకుతనము కడపను బట్టి మద్రాసు నందు చార్జర్లు ఆకపుంబెప్పి అభ్యసించటం వల్ల వచ్చినదని అభిజ్ఞుల అభిప్రాయము

*　　*　　*

'త్యాగయ్య' తరువాత అంతటి సంగీత చిత్రము భక్త రామదాసు మంచి పాటలంటే చెవి కోసుకునే వారికి నిజంగ విందు సుస్వర భక్తులకు ముక్తి మార్గము ఇక మా టంటే వారికి కేవలం స్వర్గమే 



"కిలుబొమ్మలు" చిత్రంలో జమున, వాసంతి

వనితాలోకం దృక్పథం

రెండు సమస్యలు

పవని నిర్మలప్రభావతి

ఈమధ్య ఎవరి నోటంట విన్నా, ఏ పత్రికల్లో చూచినా, ప్రధాన చర్చనీయాంశాలూ, సమస్యలూ రెండు ఉన్నాయి. ఒకటి ఆహార ధాన్యాల అధికధరలు, రెండోది అవినీతి. ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పై రెండు సమస్యలను గురించి తీవ్ర వాదోప వాదాలు చేస్తున్నారు... కానీ ఫలితం శూన్యంగానే ఉంటోంది !

మొదట ఆహార ధాన్యాల సమస్యను పరిశీలిద్దాం.

బియ్యం దగ్గర్నుంచి అన్నిరకాల అపరాలూ ధరలు పెరిగి పోయాయి. బస్తీల్లో మూరు, నూట యాభయి రూపాయలు సంపాదించుకునే చిన్నకారు కుటుంబాల వారి యాతన అసలే అంతంతమాత్రం, దానికి తోడి అధికధరలు ! రూపాయి చేత బట్టుక బజారుకు పోతే, రెండు పూటలా సరిపడా భోజనానికి కనీసం బియ్యమైనా రాకపోతే, ఇక వారు బ్రతికే దెలా ? ఈ మాటంటే కొందరు పెద్దలు "ఏవస్తువు ధర ఎక్కువగా ఉందో, అది ప్రజలు వాడటం మానేస్తే ధరలు వాటంతటవే తగ్గుతాయి !" అంటున్నారు. బాగానే ఉంది.

కానీ ఏ వస్తువు మానుకోవాలి ప్రజలు ? బియ్యం, పప్పులు, నూనెలు, కిర్సనాయిలు..... ఒకటేమిటి ? నిత్య జీవితావసరాలలోని పై వస్తువులలో ఏవి మానుకోవాలో ఎవరేనా నిర్వచించ గలరా ? కాకుంటే సామాన్య గృహస్థులు భోజనాలు మానుకోవాలి !

ఈ సమస్య పరిష్కారం కావటానికి ప్రభుత్వం ఇప్పటికి కొంత చర్య తీసుకుంది. అయినా అది అంత సంతృప్తికరంగా లేదు. ఏదో నాలుగు అంగళ్లు టనికీ చేసి, నలుగుర్ని అరెస్టుచేసి చేతులు దులుపుకున్నంత మాత్రాన తీరిపోదు. ప్రతి వస్తువుకూ (ముఖ్యంగా ఆహార ధాన్యాలకు?) అందరికీ అందుబాటులో ఉండేందుకు వీలుగా "ఇంత" అని ధర నిర్ణయించాలి. (అది చేసారీ మధ్య..) దాంతో ఇంకా ఎక్కువ ధరకు అమ్ముకోవాలనే అత్యాశతో అండర్ గ్రౌండ్స్‌లో దాచబడిన లక్షలాది ధాన్యపు బస్తాలు బయటికి వస్తాయి. ఇక రెండో పద్ధతి. మామూలుగా ధాన్యర నూర్పిళ్ళ (కళ్లాలు) సమయంలో రైతులుపుట్లకుపుట్ల ధాన్యం చేలల్లోనేఅమ్మేస్తారు చౌకగా మొత్తం మీద. అలాటప్పుడు ప్రభుత్వం ప్రతి ధాన్యానికి "ఇంత" ధర అని నిర్ణయించి, మొత్తంగా కొనుగోలు చేయాలి. తరాత ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే వ్యాపారస్తులు అమ్మకం సాగించేలా కట్టుడి చేయాలి. ఈ పద్ధతి వలని నూర్పిళ్ల సమయంలో వ్యాపారస్థులు చౌకగా ధాన్యం కొని, తీరా మామూలు రోజులు (సంవత్సరం పొడుగునా) వారి ఇష్టం వచ్చిన ధరలకు అమ్మటానికి వీలులేకుండా ఉంటుంది. ఇటు రైతుకూ, అటు ప్రజలకూ, ప్రభుత్వానికీ కూడా నష్టం కలుగదు కూడా.

కేవలం ఇది ప్రభుత్వ బాధ్యతేనని ప్రజలు ఊరుకోవటం తగని పని ! ప్రజల బాధ్యత కూడా ఎంతో ఉంది విషయంలో. ఏదో సమయానికి అక్కర గడుపుకుని పోదామనే దృక్పథంతో గాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఒక్క పయిసా పైన ఎక్కువగా నేనా, ఏ వ్యాపారి అమ్మినా, నిస్సంకోచంగా రిపోర్టు ఇవ్వాలి.

ఇక స్త్రీల బాధ్యతా లేక పోలేదు.

పోయినతరం వరకూ, అతిథులింటి కొచ్చేసరికి గృహస్థు ఇంట్లో ఒకరిద్దరికి అన్నమూ, కూరలూ వగైరాలు రెడీగా (అంటే ఆ కుటుంబానికంతా సరిపోగా మిగిలి) ఉంటే ఆ గృహిణి చాలా తెలివిగలదని సర్టిఫికేటు ఇచ్చేవారు. కానీ కాలం మారింది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రతి విషయంలో ఎంత పొదుపుగా సంసారాన్ని సాగిస్తే, అంత వివేకవంతు రాలీనాటి గృహిణి ! ఒక్క భోజన వస్తువుల విషయంలోనే కాకుండా, ప్రతి వస్తువులలో గూడా పొదుపు చెయ్యటంలోనే స్త్రీ తన తెలివి తేటల్ని ప్రదర్శించాల్సిన రోజులివి. అలా చెయ్యగలిగేతే తను, తన బిడ్డల భవిష్యత్తు కొంత మెరుగు కాగల రోజులు కూడా !

ఇలా, స్త్రీలు, పురుషులనే తేడాలేకుండానే ఎవరి బాధ్యత వారు గుర్తిస్తే, ప్రభుత్వంతో సహకరిస్తే, త్వరలోనే ఈ అధిక ధరల సమస్య ఒక హద్దులోకి రాగల అవకాశం ఉంది.

ఇక రెండో సమస్యకు వద్దాం. అది అవినీతి !


ఈ అవినీతిని గురించీ, దానిని నిర్మూలించడాని గురించి, చెప్పటమూ, వ్రాయటమూ, ఎంత సులభమో, ఆచరణ అంత కష్టసాధ్యం. అయితే ఈ అవినీతిని గురించి కూలంకషంగా తెలుసుకో గలిగితే, అది ఎక్కణ్ణుంచి నిర్మూలించ వలసింది తేలిపోతుంది.

మన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలతో బాటు దిన దినాభివృద్ధి పొందిన వాటిలో ఈ అవినీతి కూడా ఒకటి.

కారణాలు చెప్పాలంటే అనేకం.... కానీ అన్నిటికీ మించిన ముఖ్యమైన కారణం ఒక్కటే— ! అది— ఈ నాటి సమాజంలో నైతిక విలువలు నేల మట్టానికి దిగజారి పోవటం

ఈ 'అవినీతిని గురించి చర్చించేముందు, నా స్నేహితురాలొకావిడ (చిన్న ఆఫీసరు భార్య) వ్రాసిన జాబులోని కొని వాక్యాలు వ్రాస్తాను....

"..... అవినీతి.... అవినీతి అంటారు. నిజమే.. ఈ నీతిబాహ్యమయిన మార్గంలో జీవితాన్ని గడప వలసినందుకు మాకూ ఎంతో బాధగా ఉంది. కాని గత్యంతరం ? వారికొచ్చే జీతం అలవెన్సులు అన్నీ కలిపి నూటడెబ్బయి ! ఇద్దరు మగపిల్లలూ హైస్కూల్లో పయ్యర్ ఫారమ్స్ చదువుతున్నారా? అమ్మాయి గరల్స్ స్కూల్లో చదువుతోంది ?



వనితాలోకం

గరల్స్ హైస్కూళ్లను గురించి నేను నీకు వేరుగా రాయక్కర్లేదు గదా ? ఆ మాటుకు పిల్లలిక కలుగకుండా కుటుంబ నియంత్రణాన్ని అమలు జరిపాం ! కానీ ఏం లాభం ? ఈ అధిక ధరల్లో రెండు పూటలా భోజనమూ, కాఫీ, వారానికోసారైనా టిఫినూ, తలకో నాలుగు జతల బట్టలూ— ఇంతే ఈ నిత్య జీవితావసరాలు జరిగేసరికే జీతం ఖాళీ ! అప్పటికీ పని మనిషిగా, తోట (పెరటి తోట) మనిషిగా, చాకలిగా, గృహిణిగా, రోజూ దశావతారాలూ వేసే దాలుస్తున్నాను ! దుబారా అనేది మా ఇంటి దరిదాపుల్లో కూడా లేదు ఇవన్నీ అలా ఉంచు

పదిహేను రోజులకోసారి మా వారి పై ఆఫీసర్లు ఎవరో ఒకరు తనిఖీ కొస్తారు ఈ మధ్య మరో పద్ధతి అందులో కూడా ! ఏకంగా వాళ్ళ వాళ్ళ కుటుంబాలతో వచ్చేస్తున్నారు ఇక మావారూ, వారి కో ఆఫీసర్లూ, వారందరి సినిమాలకూ, షికార్లకూ ఏర్పాటు (అంటే తలో "ఇంత" అని నిర్ణయించుకుని చందా వేసుకుని) చేయాలి ! భోజనాలకూ, టిఫిన్లూ, కాఫీలూ, సిగరెట్లు అనుకునేదేముంది ? అది చాలదన్నట్లు, "మీ వేపు మంచి నెయ్యి దొరుకుతుందిటకదూ ?" అనో "మీ వేపు జీడిపప్పు వూరికే ఇస్తారుటకదా ?" అనో మరే పదార్థమో బాగుంటుందనో చల్లగా అడిగి అది తమకు ఎక్కువ మోతాదులో కావాలనే విషయాన్ని చెప్పకనే చెబుతారు

"మీవేపు మనుష్యుల ప్రాణాలు బాగుంటాయిట కదూ, మీ ఇంట్లో నలుగురినీ తెచ్చియ్యండి" అన్నా తీరిపోను

ఇక ఆ ఆఫీసరుగారికా వస్తువులు సప్లై చెయ్యకపోతే రిమార్కులు వ్రాస్తారు లేదా ప్రమోషన్ ఆశ కూడా ఉండదని భయం పోనీ సంపాదించాలంటే అసలే ఆర్థిక ఇబ్బందులతో ఏడ్చేమేం ఏం చెయ్యగలం ? ఇక ఉదర పోషణార్థం మా కుటుంబ పోషణార్థం దారి ఏమిటి ? అదే ఈ "అవినీతి" ఆ వస్తువుల కోసం మాకిందున్న ఆఫీసర్లూ, గ్రామకరణాలూ, మునసబులూ మీద అధికారం చలాయిస్తాం వాళ్ళు రైతులను పీడిస్తారు

మాపై అధికారి మరో పై అధికారికీ ఇలాగే సప్లై చేయాలి !

ఇలా ఈ విషయం సాగుతూంది చక్ర భ్రమణంలా ! ఒకటి రెండు సార్లు అలవాటు పడ్డాక, అది జీవితంలో చొచ్చుకుని స్థిరపడి పోతుంది క్రమంగా "తప్పు" అనే భావన కూడా కలుగదు"

పై జాబులో ఆవిడ ఆవేదనను గురించిన ప్రసక్తి లేదు కానీ ఎంత నగ్న సత్యాన్ని ఎంత విపులంగా వ్రాసిందో గమనించండి ! ఇలా పైపైకి ప్రభుత్వంలోని ప్రముఖ వ్యక్తుల వరకూ లోపాయి కారీగా సాగిపోతోందీతంతు ఇప్పుడిప్పుడే పల్లెలలో కూడా బాగా పాకి పోయింది ! అంటే నైతిక విలువలలా ఉన్నా ఈ రోజు ! నైతిక విలువంటూ ఉన్న వారికి మంచి మార్కులూ ప్రమోషన్లూ లేవు ! కారణం ఆ దేవుడి కెరుక ! మా మామయ్య ఇప్పటికి ఇరవై ఏళ్ల నుంచీ ఆ ఉద్యోగంలో (వివరాలెందుకు లెండి) ఉంటున్నారు ! కనీసం అరువుగానైనా తన వస్తువులు ఇతరులకివ్వడు తనకు పుచ్చుకోడు అతి కరెక్టు మనిషి ! కానీ ఏం లాభం ? ఆయనతోటి వారంతా పై అధికారులకు ముట్టజెప్పి, పెద్ద ఉద్యోగాలకూ, ప్రమోషన్లను వెళ్లిపోయారు రెండు మూడేళ్లలోనే ! మామయ్య మాత్రం అదే ఉద్యోగంలో ఉన్నాడు— రిటైరు కూడా అలాగే అవుతాడని కూడా గ్యారంటీగా చెప్పొచ్చు పైగా "బాడ్" రిమార్కులతో ! కారణం ? మామయ్యకలాటి "అవినీతి" గిట్టదు ! ఇక ఏమంటారు ?

ఇలా అస్తవ్యంగా అన్ని రంగాలలో 'లంచం,' "గౌరవం" 'బహుమానం" "యధో జీవితం' వగైరా నానా నామాంతరాలతో, నానా రూపాలతో, విశ్వరూపం ధరించి ఉన్న ఈ అవినీతి నిర్మూలన ఎలా, ఎక్కణ్ణుంచి జరగాలి ? ఇది ఇంచుమించు కాలమే సరి చేయాల్సిన సమస్యలా తయారయ్యింది! ఎవరు మారాలి ?

సకుటుంబ సపరివార సమేతంగా రైళ్లలో కంపార్టుమెంట్సు కేటాయించుకుని, తీర్థయాత్రలు వేసవి యాత్రలూ చేస్తూ, పూరురా విందులూ వినోదాలూ, మూరేగింపులూ చేయించుకుని, గౌరవార్థం పుచ్చుకునే రకరకాల వస్తు సామగ్రి వేలకు వేలు ప్రత్యక్షంగా, పరోక్షంగా డబ్బు వ్యయం చేస్తూ, ఆ లోటు పూడ్చడానికి అమాయక ప్రజల మీద లేనిపోని పన్నులు వేస్తున్న కొందరు ప్రభుత్వంలోని ప్రముఖ నాయకులా ?

తమ పనుల కోసం వారిదగ్గరకు వచ్చిన వారి దగ్గర, లోపాయికారిగా డబ్బు గుంజుకునే వారి పి ఏ లా ?

మంత్రులూ, వారి విలాసార్థమూ, తమ, తమ పరివార బంధుజన ఆశ్రితుల, క్షేమమూ కొరకు, క్రింది ఆఫీసర్లపై దాడి చేసి ఆ ఖర్చు వాళ్ల దగ్గర్నుంచి వసూలు చేసే పెద్ద ఆఫీసర్లా ?

ఆఫీసరుగారి దయార్ద్ర దృష్టికోసం, తన క్రింది ఆఫీసరును నొక్కే మధ్య ఆఫీసరుగారా ?

పీకల మీదికి వచ్చిన ఇబ్బందిని ఏ దేవుడూ ఆదుకోడని తెలిసి, గ్రామమునసబుల మీదా, కరణాల మీదా అధికారం చెలాయించే చిన్న ఉద్యోగస్థులా ?

ఆ అక్కర తీరాలనే భయంతో రైతులను నొక్కే గ్రామాధికారులా ? రకరకాలుగా తలకు మించిన పన్ను లొకవేపు, అతివృష్టి అనావృష్టి దోషాలొకవేపు, అధికారుల వత్తిడి మరొకవేపూ వెత్తిన పడిన రైతులు బ్లాక్ మార్కెటు చేసే ఘరానావ్యక్తులకు ఎక్కువ ధరలకు దొంగచాటుగా తమ ధాన్యాన్ని అమ్ముకోవటంలో ఆశ్చర్యమేముందీ? మళ్లీ తమ మీద తనిఖీ కొచ్చే ఆఫీసర్ల కోసం గ్రామాధికార్లు ఇలా ఇలా ప్రశ్నిస్తే వేదాంతంలా అగమ్య గోచరంగా అవుతుందీ సమస్య !

కాబట్టి ఎవరికి వారు మారాలి ! ఎవరి మట్టుకు వారు మారాలి కాని ముందస్తుగా, ఈ అవినీతి నిర్మూలన కోసం కమిటీలంటూ ఏర్పాటు చేస్తూ కొత్తకొత్త సూచనలూ, చట్టాలూ, చేస్తున్న ప్రభుత్వంలోని కొందరు ఘరానా వ్యక్తులూ, నాయకులే మారాలి ! ఈ మార్పు ముందుగా ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉండేవారిలో (అలా అవినీతికరంగా ప్రవర్తిస్తున్న వారని నా ఉద్దేశ్యం) రావాలి

యధారాజా తధాప్రజా అనే సామెత ఉండనే ఉంది కదా ! ★

వనితావాణి

ఎదిగేపిల్లల సమస్య

"ఎదిగే పిల్లల సమస్య" వ్యాసము నన్నమిలివి బాగా ఆకర్షించినది విశాఖగారు ఈ వ్యాసములో ఈ కాలములోని వాస్తవికతను ఎంతో నేర్పుతో మా కనులకు కట్టినట్లుగా రాసినారు

ఎమ్. ప్రభావతి (తాతానగర్)

* * *

పిల్లలు పెద్దవారవుతున్న కొద్దీ తల్లిదండ్రులకి ఎదురయ్యే సమస్యలు

"ఎంత సేపూ నవలలు" కాక సమస్యల్ని 'విశాఖ' రాసిన "ఎదిగే పిల్లల సమస్య" ప్రతి తల్లిదండ్రులకూ ఎదురయ్యే సమస్య

సరోజ రాంరాథ (గుంతకల్లు)

* * *

వ్యాసం ఎంతో వాస్తవికముగా ఉంది గారు వ్రాసిన దాంట్లో ఏ మాత్రం అసమంజసము నాకు కనబడటము లేదు మరియు ఎదిగే పిల్లల విషయములో తల్లిదండ్రులు తీసుకొనవలసిన బాధ్యతలు క్షుణ్ణంగా స్పష్టీకరించారు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులు వారు చెప్పిన సలహాను అనుకరించి, పిల్లలను అదుపులో ఉంచుకుంటారని భావించుచున్నాను.

బి విద్యాసాగరు (మధిర) ★

వంటలు

పొట్లకాయతో రకరకాలు

ఈ కాలంలో విరివిగా దొరికేవాటిల్లో పొట్లకాయలు ఒకటి. ఈ పొట్లకాయతో కొన్ని రకాలు.

పొట్లకాయకూర:—కావలసిన పొట్లకాయ తీసికొని వాటిపైనున్న తొక్కని బూడిదను కత్తితో గీసి నీళ్లతో శుభ్రంగా కడగాలి. దాన్ని చిన్న చిన్న ముక్కలుగా తరుక్కొని ఉంచుకోవాలి. పొయ్యిమీద కళాయిపెట్టి నూనెపోసి మరిగిన తరువాత కొంచెం మినపప్పువేసి దోరగా వేగనిచ్చి అందులో జీలకర్ర, ఆవాలు, కరివేపాకువేసి చిటపట లాడిన తరువాత తరిగి ఉంచుకున్న పొట్లకాయ ముక్కలు సరిపడినంత ఉప్పుకారంవేసి కలియబెట్టాలి. పది నిముషాలు అలా ఉడికిన తరువాత ఒక గ్లాసుడు నీరుపోసి నీళ్లన్నీ ఇంకిపోయే వరకూ ఉంచి దింపుకోవాలి.

పొట్లకాయ-నువ్వుపప్పు:— రెండు పొట్లకాయలు తీసికొని పైన చెప్పిన విధముగా శుభ్రపరచుకొని సన్నటి ముక్కలుగా తరుక్కోవాలి. అందులో రెండు గ్లాసుల నీళ్లుపోసి అరగంట ఉడకపెట్టాలి. ఉడికిన తరువాత దింపి అందులో మిగిలిన నీరు పూర్తిగా వార్చేయాలి. పొట్టుతీరు పెట్టు తీసిన నువ్వు పప్పును తీసికొని రాళ్లు అవీ లేకుండా బాగుచేసికొని పొయ్యిమీద కళాయి పెట్టి ఈ నువ్వుపప్పును గోధుమరంగు వచ్చేవరకూ వేయించాలి. ఇందులో నూనె వేయకూడదు. అలా వేసిన నువ్వు పప్పును తడి తగలకుండా మెత్తగా పిడుం కొట్టుకొని ఉంచుకోవాలి. పోపుకు సరిపోవునంత నూనె పోసి, అది కాగిన తరువాత తగినన్ని ఎండు మిరపకాయలు, మినపప్పువేసి అవి దోరగా వేగనీయాలి. తరువాత జీలకర్ర, ఆవాలు, కరివేపాకు, రెండు వెల్లుల్లి రేకులు (ఇష్టం లేకుంటే మానివేయవచ్చును) వేసి అవి చిటపట లాడిన తరువాత వార్చి ఉంచుకున్న పొట్లకాయ ముక్కలు, మెత్తగా నూరిన ఉప్పువేసి కలియబెట్టాలి. పది నిముషాలు సన్నని సెగమీద మగ్గనిచ్చి పైన నువ్వుపిండివేసి కలియబెట్టి దింపుకోవాలి.

పొట్లకాయ వేపుడు:—దీనికి లేత పొట్లకాయ లైతేనే బాగుంటుంది. కావలసిన పొట్లకాయలు శుభ్రపరచుకొని సన్నటి ముక్కలుగా తరుక్కోవాలి. ఈ ముక్కలు ఎంత సన్నంగా ఉంటే అంత బావుంటుంది. పొయ్యిమీద కళాయిపెట్టి పోపుకు సరిపోయే నూనెపోసి నూనె మరిగిన తరువాత ఎండుమిరపకాయలు, మినపప్పువేసి అవి కొంచెం వేగిన తరువాత జీలకర్ర, ఆవాలు, కరివేపాకు, తరిగి ఉంచుకున్న పొట్లకాయ ముక్కలు, మెత్తని ఉప్పు, కారంవేసి కలియపెట్టి సన్నని సెగలో వేపాలి. పావుగంట తరువాత ముక్కలు పచ్చిది లేనిదీ చూసుకొని దింపుకోవాలి.

పొట్లకాయపప్పు:— పెసరపప్పు కందిపప్పు తీసికొని శుభ్రంగా బాగుచేసి రెండు గ్లాసుల నీరు పోసి మెత్తగా ఉడకవేయాలి. పైన చెప్పిన విధంగా పొట్లకాయ తరుక్కొని అందులో చిటికెడు ఉప్పు వేసి బాగా నలపాలి. ఇలా నలిపితే పొట్లకాయ లోని నీరంతా వచ్చేస్తుంది. అలా వచ్చిన నీటి లోని ముక్కలను బాగా పిండి, పప్పులో వేయాలి. ఉప్పుకారంవేసి పొట్లకాయ ముక్కల్ని మెత్తగా ఉడకనిచ్చి దింపుకోవాలి. ఎండు మిరపకాయలు, మినపప్పు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు కొంచెం ఇంగువ వగైరావేసి పోపు పెట్టుకోవాలి.

పొట్లకాయ—పెరుగుపచ్చడి:—లేతపి పొట్లకాయలు తీసికొని సన్నగా తరుక్కోవాలి. అందులో చిటికెడు మెత్తని ఉప్పువేసి ముక్కల్ని చేతో బాగా పిసికి పొయ్యిమీద పెట్టాలి. ఆ వేడికి పొట్లకాయలోని నీరంతా వచ్చేస్తుంది. ఆ నీరంతా ఇంకిపోయిన తరువాత ఒక పళ్లెంలో ఆరబోయాలి. వాటిని బాగా చల్లారనీయాలి. చిక్కని పెరుగు తీసికొని అందులో మెత్తని ఉప్పు పసుపువేసి ఉంచాలి. పొయ్యిమీద కళాయిపెట్టి పోపుకు సరిపోయే నెయ్యిపోసి ఎండు మిరపకాయలు, శనగ పప్పు, మినపప్పు, రెండు మెంతిగింజలు, జీలకర్ర, ఆవాలు, ఇంగువవేసి చిటపటలాడిన తర్వాత పచ్చి మిరపకాయ ముక్కలు, కరివేపాకువేసి కొంచెం వేగనివ్వాలి. ఆరబెట్టుకున్న పొట్లకాయ ముక్కలు పెరుగుతో కలిపి తాలింపులో వేయాలి. అందులో కొంచెం కొత్తిమీర ముక్కలుగా తుంపివేసి దించుకొని మూతపెట్టాలి. అలా ఒక గంట ఉంచుకున్న తరువాత తింటే బావుంటుంది.

పొట్లకాయ-బజ్జీలు:—తగినంత శనగపిండిలో ఉప్పు, చిటికెడు సోడా పొడుంవేసి బజ్జీల పిండి మాదిరిగా జారుగా కలుపుకోవాలి. పొట్లకాయ శుభ్రంగా గీసి, కడిగి తడి లేకుండా తుడవాలి తరువాత గుండ్రటి చక్రాల మాదిరిగా తరిగి ఒక్కొక్క చక్రాన్ని పిండిలోనుంచి మరుగు చున్న నూనెలోగాని నెతిలోగాని వేసి ఎర్రగా వేగనీయాలి. వీటిని వేడిగా నున్నప్పుడు తింటేనే బాగుంటాయి.

—ఎం. విజయలక్ష్మి.

ఆనపకాయతో (సొరకాయతో) పిండి వంటలు

పకోడీలు

కావలసిన వస్తువులు :

ఆనపకాయ కోరు—అర్ధ సోల
శెనగపిండి—1 సోల.
బియ్యం పిండి—పిడికెడు.
ఉల్లిగడ్డ—1 పెద్దది.
పచ్చిమిరపకాయలు—2 లేక 3.
కొత్తిమీర-- కొంచెం.
జీలకర్ర—1 టీ స్పూను.
కారంపొడి } తగినంత
ఉప్పు (నూరినది) } తగినంత
పసుపు—1 చిటికెడు.
నూనె గాని నెయ్యి—వేయించుటకు.

చేయుపద్ధతి :

శెనగపిండిని జల్లించి ఉంచుకొనవలెను. ఆనప కాయను శుభ్రముగ కడిగి చెక్కు తీయవలెను. ఆనపకాయ లోపల మెత్తగ నుండు భాగమును తీసివేసి, మిగిలిన దానిని కొబ్బరి తురిమే కోరా ముతో తురుమవలెను. ఉల్లిగడ్డ పొట్టు తీసి శుభ్రముగ కడిగి, పచ్చి మిర్చిని కూడా కడిగి, ఈ రెండిటిని ముక్కలుగ తరుగవలెను. కొత్తి మీరను కూడా కడిగి ఉంచవలెను. బాణలిలో నూనె గాని, నెయ్యి గాని పోసి, పొయ్యి, (లేక కుంపటి, లేక స్టౌ) మీద పెట్టవలెను.

శెనగపిండిలో బియ్యంపిండి, కారంపొడి, పసుపు నూరిన ఉప్పు వేసి బాగుగ కలుపవలెను. తరువాత దానిలో ఆనపకాయ కోరు, ఉల్లిగడ్డ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర, జీలకర్ర వేసి అంతయు బాగుగ కలియునట్లు కలిపి, మరుగుచున్న నూనె 1 టేబిల్ స్పూను కూడ వేసి బాగుగ కలిపి, తగినన్ని నీళ్లు పోసి పకోడీల పిండి మాదిరి కలిపి పకోడీలను చేయవలెను.

స్వీటు

కావలసిన వస్తువులు :

ఆనపకాయ కోరు—1 సోల (నీరు పిండి వేసిన తర్వాత)
చక్కెర—1 సోల.
నెయ్యి—అర్ధసోల.
పాలు—1 సోల.
బాదం—1 తులం.
సారపప్పు—1 తులం.
కిస్మిస్—1 తులం.
కుంకుమపువ్వు—1 చిటికెడు.

చేయువిధము :

ఈ స్వీటు చేయుటకు 1 గంట ముందుగ బాదం, సారపప్పులను కొంచెము నీటిలో నాన పెట్టవలెను. పాలను కాగబెట్టవలెను. ఆనప కాయను శుభ్రముగ కడిగి, చెక్కు తీసి, లోపలి మెత్తని భాగమును తీసివేసి, తురిమి ఉంచు కొనవలెను చెంచాడు పాలల్లో కుంకుమ పువ్వును కలిపి ఉంచవలెను. ఆనపకాయ కోరులోని నీటిని పిండివేసి 1 సోల కోరును తయారుగా పెట్టు కొనవలెను.

నెయ్యి బాగుగ కాగిన తరువాత దానిలో ఆనప కోరును వేసి కమ్మగ వాసన వచ్చువరకు లేతగా గోధుమరంగు వచ్చు వరకు వేయించవలెను. తరువాత పాలను పోసి సన్నని సెగమీద ఉడుకు నీయవలెను. అది మెత్తగ ఉడికిన తరువాత చక్కెరవేసి బాగుగా కలుపుచుండవలెను.—చక్కెర వేసిన తరువాత అది పాకముగా అయి, మరల దగ్గరగ ఉడుకును. అది కొబ్బరి స్వీటు మాదిరి అయిన వెంటనే దించి, పళ్లెమునకు నెయ్యి రాసి, పళ్లెములో వేయవలెను. బాదం, సారపప్పులను శుభ్రముచేసి, బాదంను పొడుగుగ, సన్నని చీలికలుగ తరిగి, కొంచెం నేతిలో బాదం, సారపప్పును దోరగా వేయించవలెను. ఆ స్వీటుమీద కిస్మిస్ పండ్లను, వేయించి ఉంచిన బాదం, సారపప్పులను వేసిన తరువాత డైమండ్సుగ గాని మన యిష్టం వచ్చిన ఆకారములో స్వీటును కోసి యుంచవలెను. ఈ స్వీటు వారము రోజుల వరకు నిలువ యుండును.

ఎం. సత్యవతిసుందరం.

పిల్లిగా మారిన పిల్లి



ఒక గొప్పాయన ఓ పిల్లిని పెంచుతూండేవాడు. తన పిల్లి చాలా అందమైనదని, లోకంలో అంత మంచి పిల్లి వుండదనీ మురిసిపోయేవాడు. తన పిల్లిని ముద్దుగా "కొండ" అని పిలిచి, వెండి కొండగా భావించేవాడు.

ఒకనాడు ఆయన యింటికి ఒక స్నేహితుడు వచ్చి, పిల్లి బావుంది కాని, పేరు బాగులేదని, కొండ ఎంత గొప్పదైనా మేఘం కన్నా గొప్పది కాదని, కనుక మేఘం అని పిలవడం బాగుంటుందని సూచించాడు. ఆనాటి నుంచీ ఆయన పిల్లిని 'మేఘం' అని పిలవ నారంభించాడు,

కొన్నాళ్ళు పోయాక, ఒక గొప్పాయన వాళ్లింటికి విందుకు వచ్చాడు. టీ తాగుతూ పిల్లిని చూసి సంబరపడ్డాడు. పేరు విని చప్పబడ్డాడు.

"మేఘం ఎంత గొప్పదయినా, గాలి ముందు అది ఎందుకూ పనికి రాదు. గాలి చెప్పినట్టూ మేఘం వినాల్సిందే, కనుక నీ పిల్లికి మారుతం అని పేరు పెట్టు. దివ్యంగా వుంటుంది" అని సలహా యిచ్చి మరీ వెళ్ళాడు.

పిల్లిని పెంచుతున్నాయన తన పిల్లిని 'మారుతం' అని పిలవ నారంభించాడు. మరికొన్నాళ్ళు సాగాక ఆ గ్రామాధికారి ఆయన యింటికి వచ్చి, పిల్లినిచూసి సంబరపడి, పిల్లి పేరు విని మధనపడ్డాడు. "ఛీ-యిదేం పేరు" అన్నాడు ఛీత్కారంగా. పిల్లికి ఆ పేరు బాగుండలేదని, గాలి ఎంత గొప్పదయినా గోడను ఏమీ చైలేదని, గోడ గాలిని హేళన చేస్తూ నిలబడగలదనీ చెప్పాడు. చెప్పి "కనుక మీ పిల్లికి గోడ అని పేరు పెట్టండి." అన్నాడు. సరేనని ఆ గొప్పాయన తన పిల్లిని 'గోడ' అని పిలవ నారంభించాడు.

మరికొన్నాళ్ళు జరిగాయి. ఒకనాడు ఒక విద్యార్థికుడు ఆ ఊరు వచ్చి, గొప్పాయనయింట్లో బసచేశాడు. పిల్లిని చూసి ముచ్చటపడి, పేరును విని, జాలిపడ్డాడు. గోడ అని పెట్టడానికి కారణం అడిగి తెలుసుకుని నవ్వేశాడు.

"ఎంతబలమైన గోడైనా ఎలుక తల్చుకుందంటే గుల్ల చేసిపారేస్తుంది. కనుక ఎలుకే గొప్ప. మీ పిల్లిని ముద్దుగా ఎలుక అని పిలవం"డని సలహా యిచ్చి వెళ్లిపోయాడు.

"మీరు చెప్పిందీ నిజమే. అలాగే పిలుస్తాను" అన్నాడాయన.

అప్పుడే తోటమాలి ఆఖరు కొడుకు ఏదో పనిమీద యింట్లోకి వచ్చాడు. వస్తూనే ఆ పేరు విన్నాడు.

"ఏమిటీ? ఎలకా" అన్నాడు ఆశ్చర్యంగా, ఆనక నవ్వేసాడు.

"బాబుగారూ, ఎలుక ఎంత గొప్పదైనా పిల్లిముందు బలాదూరే! పిల్లి దానిని దెబ్బకి చంపి మరీ తింటుంది" అని సలహా యిచ్చాడు.


గొప్పాయనకి తన బుద్ధి తక్కువతనం బోధపడింది. అంతమంచి పేరుండగా, గోడా, ఎలుకా, మేఘం, గాలి, నీరు అని చెత్త పేర్లెందుకని పశ్చాత్తాప పడి, తన పిల్లిని ముచ్చటగా "పిల్లి" అని పిలవ నారంభించాడు.

వియత్నాం లావోస్ కంబోడియాల జానపధ కథ

భూపతి★

అతడు
తన
జుట్టు
అంటే
గర్విస్తాడు...





టాటావారి హేర్ ఆయిల్ వాడుటచే అతని జుట్టు
ఆరోగ్యవంతముగా నిగనిగ లాడుతూ వున్నది !

టాటావారి హేర్ ఆయిల్‌లు • తలను చల్లపరుస్తాయి • జుట్టును ఆరోగ్యవంతముగా నుండ కముగా నుంచును • దువ్వుకొన్నాక జుట్టును చెరగ నీయవు • పుష్కలంగా జుట్టును పెంచు తాయి • సువాసనతో మనోహరముగా నుండును • టాటావారి కోకోనట్ హేర్ ఆయిల్ — 4 సువాసనలలోను టాటావారి కేస్టర్ హేర్ ఆయిల్ — గులాబి సువాసనలోను • 3 సైజులలో లభిస్తాయి

టాటావారి హేర్ ఆయిల్స్

THOY-48-TEL

సంగీత సహృదయాలు

అడుసుమిల్లి కమలాదేవి



ఆదివారం కావటంవల్ల తీరిగ్గా కాఫీ ముగించుకొని వరండాలో పడక్కుర్చీలో పడుకొని దిన పత్రిక చదువుకుంటున్నారు వేణుగోపాలరావుగారు. దొడ్లో పని మనిషికి ఏదో పనులు పురమాయిస్తూ మధ్య మధ్య కేక లేస్తున్న ఇల్లాలి గొంతు కంచు గంటలా వినిపిస్తున్నది. కొడుకు రామం నీటుగా గుడ్డలు వేసుకొని ఆదివారమంతా ఇంకొక క్షణంలోనే గడిచిపోయిందేమోనన్నంత ఆదుర్దాగా వెళ్ళిపోయాడు తన స్నేహితులను కలుసుకోటానికి. చిన్న కూతురు సరళ పెరట్లో విన్నజాజి పందిరి పక్కనేవున్న కనకాంబరం చెట్ల నుంచి పూలు కోస్తూంది. వంటింట్లోనుంచి వాళ్ళమ్మ కేక వేయడంతో పరికిణీ కుచ్చిళ్ళు పైకి పట్టుకొని వంటింట్లోకి ఒక్క పరుగు తీసింది. పేపరు చదువుకుంటున్న వేణుగోపాలరావుగారు ఇవన్నీ ఒక వైపు గమనిస్తూనే ఉన్నారు. పక్క గదిలో సంగీతపు మాష్టారు పెద్ద కూతురు రాధకు వయొలిన్ నేర్పుతున్నారు. ఆ వాయిద్యం శ్రావ్యంగా వినిపిస్తున్నది.

రెండు సంవత్సరాల క్రితం పెట్టె బేడ పట్టుకొని ఆ వూరు వచ్చారు రాఘవయ్యగారు. వారికి శాస్త్ర సంగీతంలోను వయొలిన్ వాయిద్యంలోను మంచి ప్రావీణ్యం ఉంది. తన కూతురు రాధకు వయొలిన్ నేర్పించాలని వేణుగోపాలరావుగారి కోరిక. కాని ఎవ్వరు నేర్పేవాళ్ళులేక ఆ కోరిక తీరని కోరికగానే ఉండిపోయింది ఇంత కాలం. రాఘవయ్యగారి రాక ఆయనకు ఆనందం కలిగించింది. తన ఆశయం ఈవిధంగా రాఘవయ్యగారి రాకవల్ల నెరవేరుటచే గోపాలరావుగారికి ఆయనపైన ప్రత్యేకమయిన అభిమానం ఏర్పడింది. తన పలుకుబడితో మరికొన్ని పాఠాలు కుదిర్చారు గోపాలరావుగారు. అందువల్ల రాఘవరావుగారికి గోపాలరావుగారంటే ప్రత్యేకమయిన గౌరవం. ఒక్కరోజు కూడా నాగా లేకుండా ఎలాగయినా రాధమ్మను వయొలిన్ వాయిద్యంలో ప్రవీణురాలిని చెయ్యాలి అనే ఉద్దేశంతో ఎంతో శ్రద్ధగా సంగీతం చెపుతున్నారు. ఈవిధంగానైనా గోపాలరావుగారికి తన కృతజ్ఞత తెలుపు

గోపాలని వారి ఆశయం. రాధమ్మ మురిసిపోయేది, దానికితోడు రాఘవయ్యగారి శ్రద్ధ ఆ దంపతుల కెంతో సంతృప్తి పరచాయి.

భోజనం ముగించి వరండాలో కొచ్చారు రాఘవయ్యగారు. "మీరు ఇంటికే వెళుతున్నారా మాస్టారు గారూ" రాఘవయ్యగారివైపు తిరిగి అడిగారు వేణుగోపాలరావుగారు. అవును అన్నట్లు వినయంగా తలవూపారు రాఘవయ్యగారు.

"నేనూ అటువైపే వస్తాను. ఆఫీసులో కొద్దిగా పనుంది కూర్చోండి" అని చెప్పి లేచి ఇంట్లోకి వెళ్ళారు వేణుగోపాలరావుగారు. చొక్కా తొడుక్కుని ఇంట్లో చెప్పి రాఘవయ్యగారితో బయలుదేరారు.

రాఘవయ్యగారి ఇల్లు హైస్కూలువున్న వీధిలోనే చివరగా ఉన్నది. తను హైస్కూలును ఏవిధంగా వృద్ధిలోకి తీసుక వచ్చిందీ ఆ విషయంలో తాను వహిస్తున్న శ్రద్ధ దానికి వూరి వారి సహకారము ఏవిధంగా సంపాదించినదీ చెపుతూ నడుస్తున్నారు వేణుగోపాలరావుగారు. తరువాత ఆ వూరు పంచాయితీ విషయాలు వూళ్ళోవాళ్ళ పోకడలు, వారి అంతస్థులు వారి ప్రస్తావనలో కొచ్చాయి. ఆ సందర్భంలో తన కుటుంబ విషయాలు చెబుతున్నారు గోపాలరావుగారు.

"ఆ పాత వయొలిన్ బాగాలేదట. క్రొత్త వయొలిన్ కొనిపెట్టమని మీతో చెప్పమని రాధ రోజూ అడుగుతూంటుంది" మాటల సందర్భంలో చెప్తూ అన్నారు రాఘవయ్యగారు. అంతవరకు మామూలు ధోరణిలోవున్న గోపాలంగారిలో మార్పు రాఘవయ్యను ఆశ్చర్య పరచింది. తను అనరాని మాట అన్నానేమో అని ఆలోచిస్తున్నారు రాఘవయ్యగారు.

ఆవేశంతో కూడిన నిట్టూర్పును విడిచి అన్నారు గోపాలంగారు. "ఆ వయొలిన్ వెనుక దాగియున్న గాధ తెలిస్తే మీరు ఇంత తేలికగా ఈ మాట అనివుండరు. దానికి మా కుటుంబమునకు ఉన్న అనుబంధము మీకు తెలిసుండుట ఎంతయినా మంచిది. పనులౌను రండి ఆఫీసు రూములో కూర్చుందాం" అంటూ హైస్కూలు ఆవరణలోకి నడిచారు.

హెడ్మాస్టరుగారిని చూచి వారి ఆఫీసు గది తెరచి ఫేనువేసి వెళ్ళాడు ప్యూను. గోపాలం గారు తన సీటులో కూర్చున్నారు వారి ఎదురు కుర్చీలో కూర్చున్నారు రాఘవయ్యగారు. మాస్టారి గారి వంక చూచి చెప్పటం ప్రారంభించారు గోపాలం గారు.

"మాధవ్ నా స్నేహితుడు. మా వీధి పక్క వీధిలో ఉండేది వాళ్ళ ఇల్లు. మధ్యతరగతి కుటుంబం. వాడి చిన్నతనంలోనే వాళ్ళమ్మ చనిపోయిందట. మాధవ్, వాళ్ళ నాన్న, ఆయన చెల్లెలు ఉండేవారు. భర్త చనిపోవటంతో అన్నగారి పంచ చేరిందట ఆవిడ. ఇంట్లో ఆడదిక్కు అవసరం అవటంవల్ల తన చెల్లెల్ని ఆదుకోవలసిన బాధ్యత ఉండటంవల్ల ఆవిడను తన ఇంట్లోనే ఉంచుకున్నారట. మాధవ్‌ని చిన్నప్పటినుంచి ఆవిడే పెంచిందట. మా రెండు కుటుంబాలమధ్య బంధుత్వము కూడ ఉంది. ఊహ తెలిసినప్పటినుండి ఇద్దరం ఎంతో స్నేహంగా ఉండేవాళ్ళం. మా స్నేహానికి ఏ విధమైన అడ్డంకిలేదు.

మాధవ్ తాతగారు వయొలిన్ బాగా వాయించేవారట. మా ఐదవఏట ఆయన చనిపోయారు ఆయన ఎప్పుడయినా వయొలిన్ శృతి చేస్తే మేమిద్దరం ఆయన పక్కనే కూచుని వింతగా చూస్తూ వింటుండేవాళ్ళం. ఆయన ఇంట్లో లేనప్పుడు నేను, మాధవ్ దానిని వాయించాలని తాపత్రయ పడేవాళ్ళం. మాధవ్ అచ్చంగా వాళ్ళ తాతయ్యలాగానే దానిని పట్టుకొని కమాన్ నటూ ఇటూ త్రిప్పుతుండేవాడు. నాకు ఆమాత్రం కూడ చాతనయ్యేదికాదు. వాడు వాయిస్తే శబ్దం బాగా వచ్చేది. దానికే మేమిద్దరం ఎంతో మురిసి పోయేవాళ్ళం. వాడు ఎప్పటికయినా వాళ్ళ తాతగారి లాగా వాయించగలడని నా కనిపించేది. ఆ మాట వాడితో అంటే వాడు నవ్వేవాడు ఎగతాళిగా. వాడు వయొలిన్‌లో గొప్ప విద్వాంసు డవుతాడని వాళ్ళ తాతగారు కూడ అంటూండేవారు అప్పుడప్పుడు.

నేనూ, మాధవ్ ఐదవ తరగతి పాసవం గానే మా వూరికి రెండు మైళ్ళదూరంలోవున్న పట్నంలో హైస్కూల్లో ఫస్టుఫారంలో చేరాం. రోజూ ఇద్దరం కలిసి కాలువ గట్టుంబడి వస్తూం డేవారం. ఇంటికి రావడంతోనే స్నానంచేసి బట్టలు వేసుకొని మాధవ్ వాళ్ళింటికి పరుగెత్తేవాణ్ణి. మేమిక ఏ ఆటం బోలికిపోయేవాళ్ళంకాదు. రోజూ ఒక గంటసేపు వయొలిన్ సాధనలో గడిపేవాళ్ళం. వాడు వాయిస్తూంటే నేను వింటూ ఉండే వాణ్ణి. మేము దానిని ఎంతో జాగ్రత్తగా వాడే వాళ్ళం కాబట్టి వాళ్ళింట్లోవాళ్ళు కూడ ఎట్టి అడ్డు పెట్టేవాళ్ళుకాదు. ఇంకా మా శ్రద్ధను వాళ్ళు ఆశ్చర్య పడేవాళ్ళు. తరువాత నేను భోజనానికి ఇంటికి వచ్చేవాడిని. వాడు భోంచేసి పుస్తకాలు తీసుకొని మా ఇంటికి వచ్చేవాడు. నేను, వాడు కలిసి చదువుతుండేవాళ్ళం.

ఈవిధంగా మూడు సంవత్సరములు గడిచాయి. ఇద్దరం నాలుగవ ఫారంలో చేరాం. అప్పటి నుంచి సాయంత్రంవేళ వయొలిన్ తీసుకొని కాలువ గట్టుకు పోయేవాళ్ళం. అప్పటికి ఒక మోస్తరుగ వాయించుట నేర్చుకున్నాడు. వాడి శ్రద్ధే వాడికి తోడ్పడిందని చెప్పాలి. మాధవ్ ఆవిధంగా వాయిస్తుంటే నిజంగా నేనే వాయిస్తున్నంత పొంగిపోయేవాణ్ణి. నా కంత ఆనందంగా ఉండేది వాణ్ణి నేను పొగిడితే వాడికి కోపం వస్తూండేది. అలా మనిషి ఎదురుగా పొగిడితే గర్వం పెరుగుతుందనేవాడు. అలా ఆనందంగా రోజులు గడిచాయి.

స్కూలు ఫైనలు పరీక్షలు వ్రాశాం. మంచి మార్కులతో పాసవుతామనే ధైర్యం ఉంది. సెలవు లన్నీ ఎంతో హాయిగా గడిపాం. పొద్దుటినుండి సాయంత్రంవరకు కాలువ గట్టునవున్న మామిడి తోటలోనే ఉండిపోయేవాళ్ళం ఒక్కోసారి. అత్తయ్య ఫ్లాస్కు మా పాలేరుచేత కాఫీయిచ్చి పంపేవారు. అందులో వేసంకాలం అవటంవల్ల తోటనుండి కదల బుద్ధయ్యేదికాదు. మాకు తోడుగ వయొలిన్ ఉండనేవుండేది. మా భవిష్యత్తును గురించీ, ఇకముందు చదువును గురించి, ఆ కాలేజీలో వాతావరణం గురించి. ఏవిధంగా మా జీవితాల్ని రూపొందించుకోవాలో చర్చించుకునేవాళ్ళం. ఈవిధంగా ఎంతో హాయిగా సెలవులన్నీ గడిపేశాం. రిజల్ట్సు వచ్చాయి. అన్ని కాలేజీలకు ఇద్దరం అప్లై చేశాం. మా మేనమామ ఒకాయన వైజాగులో యూనివర్సిటీ కాలేజీలో లెక్చరర్‌గా ఉండేవారు. అక్కడ అయితే అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని మా నాన్న నన్ను వైజాగు పంపించారు. ఆర్థిక స్తోమతు లేకపోవటంతో అంతదూరం పంపి చదివించటానికి వెనుకాడారు మాధవ్ నాన్నగారు. అప్పుడే మా ఇద్దరి జీవితాలు వేరయ్యాయి. మేమనుకున్నదొకటి. ఇద్దరం ఒక కాలేజీలోనే చేరి ఒకరి కొకరం అండగా కృషిచేసి వృద్ధిలోకి రావాలని అనుకున్నాం. మాకు ఊహ తెలిసినప్పటినుంచి ఇంతవరకు ఒకరిని విడచి ఒకరం ఉండలేదు. అటువంటిది అప్పుడు విడిపోవటంతో ఎంతో బాధ కలిగించింది. నేను వైజాగు వెళ్ళే రోజు దగ్గర పడుతున్నకొద్దీ మా ఇద్దరికీ ఏదోగా ఉండేది. హాయిగా మాట్లాడుకోలేక పోయేవాళ్ళం. ఆరోజు నాకు బాగా జ్ఞాపకం నన్ను సాగనంపటానికి స్టేషనుకు వచ్చాడు. ఇద్దరికీ నోటివెంట మాట రాలేదు. కళ్ళలో నీళ్ళుతిరిగాయి. అలాగే మౌనంగానే ఒకరికి ఒకరం వీడ్కోలు చెప్పుకున్నాం. తరువాత మాధవ్ బందరు కాలేజీలో చేరాడు. మా ఇద్దరి మధ్య ఉత్తరాలు నడుస్తుండేవి. వాడు వ్రాసిన ఉత్తరం చదువుతుంటే మా లోనే ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకొంటున్నట్టే అనుభూతి కలిగేది." చెప్పటం ఆపి రాఘవయ్యగారివంక చూచి "ఏమండీ మాస్టారుగారూ వింటున్నారా" అని అడిగారు గోపాలంగారు.

ఒకరు ఊంకొడుతుంటే ఒకరు చేతులలో పట్టుకొని రోడు మీదున్న చిన్న చిన్న రాళ్ళను కాళ్ళతో తన్నుతూ మౌనంగా కథను చెప్పుకుంటూ పోతున్న వారిద్దరినీ చూచి సాగిన గోపాలంగారి అన్యోన్య స్నేహాన్ని మనసులో ఊహించుకుంటున్నారు రాఘవయ్యగారు. గోపాలంగారి ప్రశ్నతో తన ఆలోచననుండి బయటపడి చెప్పమన్నట్లు తలూపారు రాఘవయ్యగారు.

గోపాలంగారు తిరిగి చెప్పటం ప్రారంభించారు. "సెలవులకు ఇంటికి వెళ్ళినప్పుడు ఇద్దరం కలుసుకుంటుండేవాళ్ళం. అక్కడ ఉన్నన్నాళ్ళు కాలేజీ విషయాలు, చదువుల విషయాలు గురించి మాట్లాడుకుంటుండేవాళ్ళం. బందరులో ఒకరి దగ్గర సాయంత్రవేళల్లో వయొలిన్ నేర్చుకునేవాడట. వాడు పట్టుదల సడలకుండ అభ్యసిస్తున్నందుకు ఆనందించాను. ఏదోవిధంగా కష్టపడి తన తాతగారిలా మంచి పేరు గడించాలని వాడి ఆశయం. అందుకు నేనెప్పుడూ వాణ్ణి ప్రోత్సహించేవాణ్ణి. అలాగే రోజులు, సంవత్సరాలు గడిచాయి. నేను ఆనర్సు చదువుతున్నాను. మాధవ్ బందరులోనే బి. ఏ. ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. దసరా సెలవులకు నేను ఇంటికి వెళ్ళాను. అప్పటికి రెండు రోజులముందే మాధవ్ ఇంటికి చేరాడట. ఆ సాయంత్రము వాళ్ళింటికి వెళ్ళాను. అక్కడ మనుషుల నాకు దర్శనమిచ్చింది

వాడు ప్రాణంగా చూసుకుంటున్న వయొలిన్. ఆ రోజు వాడి ప్రవర్తన నాకు వింతగా తోచింది. ఎప్పుడూ నవ్వుతూ కబుర్లుచెప్పే మాధవ్ ఎందు వల్లో ముభావంగా ఉన్నాడు. అప్పటికి నాకు తెలియనీకుండ కప్పిపుచ్చుతూ, "ఏరా వేణూ! పొద్దున వచ్చావుటగా! కులాసా! అలా తోటవైపు వెళదాం పద" అని తన వయొలిన్ తీసుకొని బయలుదేరాడు. మళ్ళీ ఇన్నాళ్ళకు వాడి వయొలిన్ వినే

వ్యధిత హృదయాలు

అవకాశం లభించినందుకు సంతోషం కలిగింది. ఇప్పుడు శాస్త్రీయ సంగీతం అభ్యసిస్తున్నందు వల్ల ఇంకా బాగా వాయించగలడని ఊహించుకుంటూ వాడి వెంట బయలుదేరాను. ఇద్దరం కాలువ గట్టుకువచ్చి ఎప్పుడూ కూచుండే చోటనే కూచున్నాం. మాధవ్‌ను మామూలు పరిస్థితికి తీసుకురావాలని నేను నా యూనివర్సిటీ విషయాలు అక్కడ యూనివర్సిటీలో నేనేవిధంగా ముఖ్యపాత్ర వహించింది, అందులోనే ఎదుర్కొన్న పరిస్థితులు, వాటిని దాంటేందుకు మా ప్రొఫెసర్లు ఏవిధంగా తోడ్పడిందీ అన్ని విషయాలు వాడితో చెపుతూంటే వాడు ఊ కొడుతున్నాడు. అదే వేరొకప్పుడయితే నాకు ఎన్నో సలహాలిచ్చి మధ్య మధ్య ఎదురు ప్రశ్నలువేస్తూ నన్ను ఉక్కిరి



తిరస్కృతి చేసేవాడు. ఇక లాభంలేదని తను అభ్యసిస్తున్న వయొలిన్ వినిపించమని కోరాను.

అప్పుడు మాధవ్ పక్కనున్న వయొలిన్ తీసుకొని దానిని చూస్తూ అన్నాడు. "వయొలిన్ వినిపించలేను. కాని దాని వెనుకవున్న గాథ వినిపిస్తాను. నేను చెప్పేది విని నా కోరిక నెరవేరుస్తానని మాట ఇయ్యి" అని చెయ్యి చాపాడు. వాడి ప్రవర్తన నాకు వింతగా తోచింది. ఏదో పెద్ద వేదాంతిలా గంభీరంగా మాట్లాడుతున్నాడు. తన కోరిక నేను కాదననే దృఢ విశ్వాసం వాడి కళ్ళలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

"ఆ విషయంలో నీ కనుమానం వెందుకొచ్చింది మాధవ్? నామీద నీకామాత్రం నమ్మకంలేదా. నాకు తెలిసినంతవరకు ఇదివరకెప్పుడూ నీ మాట కాదనలేదనేను. ఇకముందు కాదనటం కూడ కాని పని. నా స్నేహాన్ని నీవు శంకిస్తున్నావంటే నాకు బాధగా ఉంది" అని వాడి చేతిని నా చేతిలో నొక్కుతూ అన్నాను నేను.

అప్పుడు మాధవ్ నా కళ్ళలోకి నిశితంగా చూస్తూ అన్నాడు.

"నీవు వినబోయే విషయం, నేను కోరే కోరిక అంత తేలికవికావు రాజూ. కాని ఇంతకాలం ఈ ఒక్క విషయం నీకు చెప్పకుండ దాచినందుకు నన్ను క్షమించు. ఏమైనా ఈనాడు నీకు వివరించి నీ సహాయం అర్థిస్తున్నాను. నేను చెప్పేది విశ్వసించి నా కోరిక నెరవేరుస్తావనే ఈ నిశ్చయానికి వచ్చాను."

అప్పుడు నేనన్నాను. "నీ నిశ్చయానికి ఆనందిస్తున్నాను. అయినా నామీద నీకు నమ్మకం ఎందుకు సన్నగిల్లిందో అర్థం కావటంలేదు! నీవు చెప్పే విషయం, నీ కోరిక ఎటువంటి పరిస్థితులలోను కాదనని నీమీద, మన స్నేహం మీద ఒట్టువేసి చెపుతున్నాను." అన్నాను. అప్పుడన్నా వాడికి నామీద పూర్తి నమ్మకం కలుగుతుందేమోనన్న ఆశతో.

ఆ మాటలు వాడి కెంతో తృప్తి నిచ్చాయి. హాయిగా, తృప్తిగా గాలి పీల్చుకొని చెప్పటం ప్రారంభించాడు.

"నేను బందరు వెళుతూ నా వయొలిన్ కూడ నా వెంట తీసుక వెళ్ళాను. ఎలాగయినా సాధనచేసి మా తాతగారిలా పేరు సాధించాలని అనుకునేవాణ్ణిగదా! నా రూముకు రెండు ఫర్లాంగుల దూరంలో కాలేజీకి వెళ్ళేదారిలో ఒక సంగీతం మాస్టారుగారు ఉంటున్నారు. వారికి వయొలిన్‌లో మంచి ప్రావీణ్యం ఉందని తెలియడంవల్ల ఒక రోజు వారిని కలుసుకొని నా కోరిక తెలియచేశాను. వారు సంతోషంతో అంగీకరించారు. ఆ రోజునుంచే వారి దగ్గర సాధన మొదలెట్టాను. రోజూ సాయంత్రం ఒక గంటకు వెళ్ళేవాడిని. నాకు వచ్చిన ఆ కొద్ది సంగీతం వారికి వినిపించాను. స్వయంకృషితో ఆ మాత్రం సాధించగలిగినందుకు ఆయన ఎంతో [illegible]. నేను అప్పుడే త్వరలో అభివృద్ధికి [illegible] అనేవారు. ఇలాగె ఒక నెల గడిచింది. ఒకరోజు మామూలుగా వారింటికి వెళ్ళేసరికి [illegible] అమ్మాయి వారి దగ్గర [illegible] నేర్చుకుంటున్నది. నేను వెళ్ళేసరికి గడపలోనే ఆగిపోయాను. నన్ను చూసి వరండాలో లోపలికి రమ్మని పిలిచారు మాస్టారుగారు. నేను వెళ్ళి వారి పక్కనే కూర్చున్నాను.

"ఇతను మాధవ్! నా దగ్గర వయొలిన్ నేర్చుకుంటున్నాడు. ఇక్కడే కాలేజీలో చదువుకుంటున్నాడు" అని మాస్టారుగారు నన్ను ఆ అమ్మాయికి పరిచయం చేశారు. నావైపు చూసి నాకు నమస్కరించింది. నేను అప్రయత్నంగానే నమస్కారం చేశాను. అదే మొదటి అనుభవం కావటంవల్లనే నేమో ఆమె కళ్ళలోకి సూటిగా చూసేసరికి ఏదో షాక్ తగిలినట్లయింది. పదహారు సంవత్సరాల వయసుంటుంది. చక్కని [illegible]. అన్నింటిని మించి అందమయిన ముఖం ఒకసారి చూస్తే చాలు మరచిపోలేనంత అందంగా ఉంటుంది. ఆ అనుభూతినుంచి తేరుకోకముందే తిరిగి షాక్ తగిలినట్లయింది నాకు ఆమె మాటలతో "మరి వారిని నాకు పరిచయం చేశారుకాని నన్ను వారికి పరిచయం చేయలేదేం మాస్టారూ" అంది చిలిపిగా నవ్వుతూ నా వైపు ఒకసారి చూసి. "అయ్యో! రామనాథంగారి ముద్దుల కూతురు నాయనా! పేరు సుశీల. చలాకీపిల్లని వేరే చెప్పనక్కరలేదనుకుంటా. చాల చక్కగా పాడుతుంది. ఇక్కడే హైస్కూలులో చదువుకుంటూంది. చాలా అమ్మా! ఇంకా ఏమైనా చెప్పమంటావా" అని నవ్వుతూ అన్నారు మాస్టారుగారు. "ఆ వివరాలు చాలు మాస్టారుగారు! ఇప్పటికే చాల వివరాలు చెప్పారేమో" అని [illegible]తో ఆ అమ్మాయి సిగ్గుతో తలదించేసుకుంది.

మాధవ్ చెప్పటం ఆపి నా వంక చూశాడు. నాకు వాడు చెప్పే విషయాలు చాల కుతూహలం కలిగిస్తున్నాయి. వాడి జీవితంలో ప్రవేశించిన ఆ అమ్మాయి [illegible] ఇంకా తెలుసుకోవాలనే ఉత్సాహంతో చెప్పమని అడిగాను. వాడు తిరిగి చెప్పటం ప్రారంభించాడు.

"ఆవిధంగా నాకు బందరులో మొదట పరిచయమయిన వ్యక్తి సుశీల. రోజూ నేను వెళ్ళేటప్పటికి సుశీల పాఠం చెప్పించుకుంటూండేది. చాల చక్కగా పాడుతుంది. ఆమె పాట ఎంత విన్నా ఇంకా వినాలనిపిస్తుంది. ఆమె పాఠం కాగానే సుశీల వెళ్ళిపోయేది. ఆయన నాకు పాఠం చెప్పేవారు. అందువల్ల రోజూ సుశీల పాట వినే అవకాశం లభించేది. ఒకరోజు సుశీల ఒక కృతి సాధన చేస్తూంటే ఆమె పాట కనుగుణంగా వయొలిన్ వాయించమని నన్నడిగారు. నేను బిత్తరపోయాను. ఆ క్షణంవరకు నేనెప్పుడూ పరాయివాళ్ళ దగ్గర వయొలిన్ పట్టుకొని ఎరుగనుకదా! అందులో ఒక ఆడపిల్ల ఎదురుగా ఆమె పాట కనుగుణంగా వాయించమనేసరికి నా గుండె దడదడ లాడింది. అప్పుడు నా పరిస్థితి గమనించి మాస్టారుగారు "బాబూ ఇక్కడ పరాయివాళ్ళెవరూ లేరు. ఇవాళ సుశీల [illegible] వాయించకపోతే రేపు [illegible] ఎలా వాయిస్తాం" అని అన్నారు. ఆమె కూడ ఆశక్తి చూపటంతో ఇక నాకు తప్పలేదు. ఏదో మొదట కొద్దిగా తడబడ్డా తరువాత మాస్టారి మెప్పు పొందాను. అంతేకాదు సుశీల మెచ్చుకోలు చూపుతో నేనెంతో పొంగిపోయాను. అప్పటినుండి రోజూ నేను వయొలిన్ వాయిస్తూ సుశీల పాడటం, మాస్టారి మెప్పు పొందటం అలవాటయింది. ఎప్పుడయినా సుశీల ఒక్కరోజు రాకపోతే నాకు తోచేదికాదు. [illegible] వయొలిన్ [illegible]

30 వ పేజీ చూడండి

ఓ తప్పకుండా నన్ను పార్కుదగ్గర కలవండి.
నన్ను ఆనమాలు కట్టాలంటే
నాకు మెడమీద చిన్న
పుట్టుమచ్చ ఉంది.
అది గుర్తుగా
పెట్టుకోండి

సత్యమూర్తి

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

8-1-1965 శుక్రవారం మొదలు
14-1-1965 గురువారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం గతవారం కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించవచ్చును వృత్తిలో ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. ఉద్యోగంలో యిదివరకు ఏర్పడిన చికాకులు చాలవరకు తొలగిపోతాయి ఆర్థికంగా అప్పుడప్పుడు కొంత యిబ్బంది కలిగినా ఏదో ఒక విధంగా సరిపుచ్చుకొంటూ మీ వ్యవహారాలు అన్నింటినీ నెరవేర్చగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్యరంగంలో మీ కృషి ఫలిస్తుంది. భరణీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కొంచెం కార్యభారం పెరగవచ్చును అలంకార వస్తువులు కొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో విశేషమైన అనుకూలతలు ఆశించడానికి అవకాశంలేదు. భాగస్వాములతో ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమకు గురికాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీ కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా జరిగిపోతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి యధాతథంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. మిత్రులతో మాటపట్టింపులు రావచ్చును ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. మృగశిరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండకపోవచ్చు

స్త్రీలకు—ఆరోగ్యం వారాంతంలో మంచి బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2 3 పా.)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఇదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభించకపోయినా, ప్రస్తుతపు వ్యాపారంలోనే ప్రోత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. అధికారులవల్ల జరుగవలసిన పనులను మాత్రం పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. వృత్తిలో మీ శ్రమకు తగిన ప్రయోజనం లభిస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన వార్తలను వింటారు రాజకీయ వ్యవహారాల్లో కొంచెం శ్రమమీద విజయాన్ని సాధిస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది.

మీ	మే	వృ	మి
	గు	రా	
చం శ	వారఫలం		
	మహేష్		
ర బు శు	కే		కు

పునర్వసూ నక్షత్ర జాతకులకు యీవారం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయుతగదు. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు తగిన సంఘటనలు జరుగుతాయి

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

అప్పుడప్పుడు మీకు అంతగా యిష్టంలేని పరిస్థితులు ఏర్పడినా, వృత్తి వ్యాపారాల్లో మీకు అనుకూలమైన మార్పులు జరగడంవలన ఈవారం సంతృప్తికరంగానే ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో మీ కృషి వెంటనే ఫలించకపోయినా ముందుముందు వాటి ప్రయోజనాన్ని పొందగలరు. వృత్తిలో సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిదికాదు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. పుష్యమీ నక్షత్ర జాతకులకు యీవారం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. యితరుల విషయాలను తెలుసుకొంటారు

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు ఎంత ప్రయత్నించేసినా నెరవేరని వ్యవహారాలు కూడా యిప్పుడు నెరవేరడంవలన యీవారం సంతృప్తికరంగా ఉంటుంది. భారియెత్తున చేసే వ్యాపారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చును వృత్తిలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా తోడ్పడతాయి ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది. కాని యితరుల కోసం శ్రమ పొందవలసి వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందక కొంత యిబ్బంది కలగవచ్చును. ఆరోగ్యం బాగా ఉంటుంది మఖా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది

స్త్రీలకు—వారాంతంలో ఆరోగ్యం అంత బాగా ఉండదు. శుభమూలంగా వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

ఈవారం ధరలు

అపరాల ధరలు నిలకడగా ఉంటాయి. బెల్లం ధర తగ్గడానికి అవకాశం ఉంది. నూనె, నువ్వుల ధరల్లో ఒడుదుడుకులు వచ్చి వారాంతానికి కొంచెం పెరుగుతాయి. పసుపు ధర పెరుగుతుంది బట్టల ధరలు పెరుగుతాయి.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ వారం మీ పరిస్థితి ఇంట్లోకి ఇత్తడిపూలు బయటకు సింగారపుపూలు వలె ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ ప్రస్తుత ప్రయోగమంతా కొనసాగుతుంది కాని మీకు ఆర్థికంగా ప్రయోజనం ఉండకపోవచ్చును. మిత్రుల వ్యవహారాలు కొన్ని మీరు చూడవలసిన పరిస్థితి ఏర్పడడం వలన మీ స్వంత వ్యవహారాలను చూసుకోలేకపోవచ్చును. వృత్తిలో [illegible] సంఘటనలను ఎదుర్కొంటారు. ఉద్యోగంలో [illegible], అనుభవం [illegible] రిది కాల [illegible] పరిస్థితి ఏర్పడవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో ప్రయోజనాలు లభిస్తుంది. ఉత్తరా నక్షత్ర జాతకులకు ఆరోగ్యం అంత బాగా ఉండదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. [illegible] వస్తువులు కొంటారు

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో కొన్ని వ్యవహారాల విషయంలో మీ అంచనాలు తప్పినందువలన అనవసరమైన వ్యయప్రయాసలకు గురి అయినా, ఇదివరకు విజయాన్ని సాధించడంవలన ఈవారం బాగానే ఉంటుంది. [illegible] జరగవలసిన వ్యవహారాలకు ఆటంకాలు రావచ్చును గాని, కొంతకాలం మిత్రుల సహకారంవలన వారాంతానికి నెరవేరగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో అకస్మాత్తుగా [illegible] ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో పెద్ద మార్పులు ఏమీ రావు ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి ఆరోగ్యం బాగానే ఉంటాయి స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు

స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు [illegible], [illegible].

వృశ్చికం :

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రానురాను అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందడం వలన వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. సాహస

...తో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో సాటివారితో పోటీని యెదుర్కొని విజయాన్ని సాధించగలరు. ఉద్యోగంలో అధికారులతో ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి. సాంఘిక వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. అనూరాధా నక్షత్ర జాతకులకు ఈవారం చాలా అనుకూలంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువర్గాల్లో గౌరవం లభిస్తుంది. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉన్నా సామాన్య వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నము చేయవలసిన పరిస్థితి ఏర్పడడంవలన ఈవారం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం వారం మధ్యనుంచి బాగా ఉంటుంది మూలా నక్షత్ర జాతకులకు ఈ వారం చాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

స్త్రీలకు—సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది బంధువులతో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం మీ ఓర్పుకు, నేర్పుకు పరీక్షా సమయం. వృత్తి వ్యాపారాల్లో మీరు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా నష్టంరాగల సూచనలు ఉన్నాయి. ఇతరుల వాగ్దానాలను నమ్మి భారీ వ్యాపారాలకు పూనుకోవడంవలన అనవసరమైన ఇబ్బందులకు గురికావలసి వస్తుంది. వృత్తిలో శ్రమమీద యధాతథ స్థితిని కాపాడుకొంటారు ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరపాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో గౌరవం బాగా ఉంటుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా జరగకపోవచ్చును. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

ఈ వారం ప్రారంభంలో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగానే ఉన్నా, వారాంతానికి వృత్తి

వారఫలాలు

వ్యాపారాల్లో కొన్ని చికాకులు ఏర్పడగల సూచనలు ఉన్నాయి. వృత్తి వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించడంవలన ఆదాయం పెరుగుతుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి ఉద్యోగంలో ముందుముందు మీకు ఉపయోగించగల మార్పులు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. శతభిషా నక్షత్ర జాతకులకు మాత్రం ఈవారం అంత బాగా ఉండదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది పుణ్యకార్యాలు చేస్తారు. బంధువులకు సహాయం చేయగలరు.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. భా. రేవతి.)

ఆదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో మీ అభిప్రాయాలు సరియైనవని రుజువు కావడంవలన మీకంటే పెద్దలు కూడా మిమ్మల్ని గౌరవిస్తారు. ఈవారం వృత్తిలో మీరు జరిపే వ్యవహారాలవలన వెంటనే ప్రయోజనం లేకపోయినా ముందుముందు చాలా ఉపయోగం ఉంటుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది ప్రేమ వ్యవహారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చును. రేవతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధువులతో మాట పట్టింపులు రావచ్చును. ★

జన్మదినఫలం

జనవరి-8

అప్పుడప్పుడు వృత్తి వ్యాపారాల్లో కొన్ని అవాంఛనీయములైన పరిస్థితులు ఏర్పడినా, మొత్తంమీద యీ సంవత్సరం తగినంత అభివృద్ధిని సాధించగల సూచనలు ఉన్నాయి భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి వ్యాపారంలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది వృత్తిలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించవచ్చును ఉద్యోగంలో ఆర్థికంగా బాగానే ఉన్నా కొన్ని అననుకూలమైన మార్పులు రావచ్చును సాహసంతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి ఆరోగ్యం బాగానే ఉన్నా అప్పుడప్పుడు మానసికాందోళన కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధు వ్యవహారాల్లో చికాకులు రావచ్చును. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

జనవరి-9

గడచిన సంవత్సరంకంటే యీ సంవత్సరం ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీరు ఇదివరకు ఎంత ప్రయత్నంచేసినా నెరవేరని వ్యవహారాలు కూడా యిప్పుడు ఫలించగల సూచనలు ఉన్నాయి వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రముఖ వ్యక్తుల అండదండలు లభించగల సూచనలు ఉన్నాయి వృత్తిలో సాటివారితో పోటీ తగ్గవచ్చును. ఉద్యోగంలో స్థానచలనం కలగవచ్చును కాని వ్యతిరేకత ఏమీ కలగదు. స్థిరాస్థి వ్యవహారాల్లో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో సామాజిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

జనవరి-10

ఈ సంవత్సరం జీవితంలో చాలా ముఖ్యమైనది. ఇంతవరకు కేవలం ఆశయాలుగా మీ మనోపథంలో ఉన్న విషయాలు కార్యరూపాన్ని ధరించే సమయం వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి వ్యాపారంలో సాటివారితో పోటీవలన కొంత ప్రయాసకు గురి అయినా, తగిన ప్రతిఫలాన్ని పొందగలరు వృత్తిలో మీ కార్యక్రమాలు లాభదాయకంగా ఉన్నా, కొంతమంది వ్యక్తుల జోక్యం వలన చికాకులు ఏర్పడగల సూచనలు ఉన్నాయి. సాంఘిక వ్యవహారాల్లో బాధ్యతతో కూడిన పదవిని నిర్వహించగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంతవరకు మీపట్ల విముఖంగా ఉన్న బంధువులు కూడా మిమ్మల్ని గౌరవిస్తారు. ప్రేమ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యార్థులకు కొంచెం శ్రమమీద క్లాసు రాగల సూచనలు ఉన్నాయి

జనవరి-11

ఈ సంవత్సరం మీరు ఘన విజయాల్ని ఏమీ సాధించలేకపోయినా, నిరుత్సాహపడవలసిన పరిస్థితి కూడా ఏర్పడదు. వృత్తి వ్యాపారాల్లో ఇంతవరకు మీకు యిబ్బంది కలిగిస్తున్న వ్యవహారాలు యిప్పుడు పరిష్కారం కావడంవలన వృత్తి వ్యాపారాల్లో తగినంత శ్రద్ధ చూపించడానికి అవకాశం లభిస్తుంది. వ్యాపారంలో ముందుముందు ఉపయోగించగల మార్పులు జరుగుతాయి. అధికారులవలన జరగవలసిన పనులు కొంతమంది

మిత్రుల సహకారంవలన సులువుగా జరగడంవలన ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో ఉన్నత స్థానం కోసం మీరు చేసే ప్రయత్నాలు సంవత్సరాంతంలో ఫలించవచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభి ప్రాయాలు కలగవచ్చును. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు. ఇంజనీర్లకు మంచి సమయం.

జనవరి-12

ఈ సంవత్సరం చాలా అనుకూలంగా ఉంటుంది ఈ సంవత్సరం మీరు జరిపే వ్యవహారాల ప్రభావం రాబోయే సంవత్సరాలమీద కూడా ఉంటుంది. కాబట్టి ప్రతి వ్యవహారం చాలా జాగ్రత్తగా ఆలోచించి నిర్వహించడం మంచిది వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు యిప్పుడు కార్యరూపాన్ని యివ్వగలరు. వ్యాపారస్థులకు సంవత్సరం మధ్యలో ఆకస్మిక ధనలాభం కలగగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మున్ముందు ప్రయోజనంగల పరిచయాలు లభిస్తాయి ఉద్యోగానికి సంబంధించిన విద్యలో ఉత్తీర్ణులు కాగలరు. కోర్టు వ్యవహారాల్లో శ్రమమీద అనుకూలత లభిస్తుంది ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి పుణ్య కార్యాలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

జనవరి-13

ఈ సంవత్సరం అంత అనుకూలంగా ఉంటుం దని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో అడుగడుగునా చికాకులు కలగడంవల్ల మీరు వ్యయప్రయాసలకు గురికావలసి వస్తుంది కాని, మీ చాకచక్యం వల్ల మిత్రుల సహకారంవలన నష్టం రాకుండా తప్పించుకోగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీ పోటీదార్లదే పైచేయి కావడంవలన తాత్కాలికంగా ఒదిగి ఉండవలసి వస్తుంది. ఉద్యోగంలో యితరుల పొరపాటులకు కూడా మీరే బాధ్యత వహించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును. సాధ్యమైనంతవరకు భారీ వ్యవహారాలు వాయిదావేయడం మంచిది సంవత్సరాంతా నికి కొంత మంచి పరిస్థితి ఏర్పడుతుంది ఏమైనా ఆరోగ్యం బాగానే ఉన్నా, సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం మంచిది.

జనవరి-14

ఈ సంవత్సరం చిత్రంగా ఉంటుంది మీరు ఎంత ప్రయత్నించినా కొన్ని వ్యవహారాలు ఎటూ తేలకపోవడం, కొన్ని వ్యవహారాలు మీరు ప్రయత్నం చేయకుండానే నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తి వ్యాపారాల్లో ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రయాసకు తగిన ప్రయోజనం ఉండదు. వృత్తిలో మీరు ఇది వరకు జరిపిన వ్యవహారాలవల్ల ఇప్పుడు కొన్ని చికాకులు ఏర్పడవచ్చును. ఉద్యోగంలో అనవసర మిది, అనుభవం మీకు కలిసి కొంత పరిస్థితి ఏర్పడి బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయకూడదు. బంధువులతో సూచనలు ఉన్నాయి. సాహసముతో కూడిన వ్యవహా భేదాభిప్రాయాలు వస్తాయి. విద్యార్థుల ప్రయ రాల్లో నష్టం రావచ్చును ఆరోగ్యం ప్రస్తుతం మీద సాధారణంగా కృతార్థులు కాగలరు ★

సంపెంగలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు

జరిగిన కథ

మంజుల వివాహ కారణంగా, ఆర్థిక అవసరాల దృష్ట్యా కొడుకుని కట్నం తీసుకొని పెళ్ళి చేసుకో మంటాడు తండ్రి; మొదట నిరాకరించినా చెల్లెలి మీద ప్రేమతో తర్వాత సరే నంటాడు కూతురి పెళ్ళి చూడాలని కుతూహల పడ్డ తండ్రి మరో ఆర్నెల్లకి తీరని కోరికతోనే కన్ను మూస్తాడు. తర్వాత మంజుల వివాహ మవుతుంది. వాళ్ల సంసారం సుఖంగా సాగిపోతుంటుంది.

3

నేను వంట గదిలోకి వెళ్ళబోతుంటే ఆయన గుమ్మంలోనే అడ్డుకున్నారు.

'చూడు మంజూ, నెల్నాళ్లకి సరిపడే సామానులు తెచ్చేశాను. క్యారియరు ఒట్రాత్రే కాదా కుదిర్చాను. ప్రస్తుతానికి నువ్వు చెయ్య వలసిన పనేమిటంటే నేను అడిగినప్పుడల్లా నా కాలక్షేపానికి పోసింట్లు కాఫీలివ్వడమే'

'భలే బాగుందండీ మీతో ఈ కాపురం. మీరు వచ్చేదాకా నాకేం తోచక చచ్చేదాన్ని బాబూ! అక్కడ వదిలిందనుకుంటే ఎట్లా ఈ వేళ నా కిక్కడ ప్రత్యక్షమయిందా? మా అన్నయ్య మీకేం నూరిపోశాడేం?'

నేను పూర్తిగా చెప్పకుండానే ఒక్కసారి లాంబ్రెట్టా సీటుమీదికి ఉరుకుతూ దాన్ని స్టార్టు చేశారు. పది నిమిషాలు దాటకుండా రెండు పెద్ద పెద్ద ప్యాకెట్లు తెచ్చి అక్కడ పడేశారు.

'ముఖ సౌందర్యాన్ని పెంపొందించే సాధనాలు బజారులో అన్నిటికన్న ఖరీదైన స్నోలూ, పౌడర్లూ, సెంట్లూ, సబ్బులూ, క్రీములూ, హెయిరాయిల్సూ ఏమేం అయితే ఉన్నాయో అన్నీ ఉన్నాయి అందులో. ఒక్కొక్కటే జాగర్తగా విప్పు. అందులో లిటరేచరు ఉంది. జాగర్తగా చదువుకో ఇన్ని రకాల కాస్మెటిక్సు ఉండగా, ఇంత చక్కని ముఖం ఉండగా, ఇంట్లో ఇంత పెద్ద డ్రెస్సింగు మిర్రరు ఉండగా, కాలక్షేపానికేం లోటని? రోజా కొకలా తయారవ్వా, నాలుగవకుండగా మనం హాజరవ్వా, నాలుగు వీధులూ షికారూ. ఇద్దరం లాంబ్రెట్టా ఎక్కి ప్రతీ అందమైన ప్రదేశమూ మనదే అనిపించుకుని, మనల్ని చూసిన ప్రతి వ్యక్తీ కన్నూ కుట్టేలా తిరుగుతూ......

వాక్యం పూర్తి చేసే స్థిమితమూ ఆయనకు లేదు. అది పూర్తిగా వినే ఓపికా నాకు లేదు. నా కాళ్ళు తేలిపోతున్నాయి. నా కళ్ళు సోలిపోతున్నాయి. నా నరాలు స్వాధీనం తప్పిపోతున్నాయి. విందు విస్తరంత బరువుగానూ మేఘమాలిక అంత తేలికగానూ ఒకేసారి అయిపోయింది నా మనసు.

మేం వచ్చిన ఇరవై రోజులకి కాకోలు పార్సిల్ లారీలో సామాను వచ్చిపడింది. నిత్య జీవితానికి అవసరమైన అన్ని సామాన్లూ ఉన్నాయి అందులో అప్పడాలూ, వడియాలూ, ఊరగాయలూ, ఓ ఊర్నించి మరొక ఊరు పంపడం ఎక్కడేనా ఉంది. పుట్టుకతో తెచ్చుకున్న బుద్ధితోపాటు సత్సాంప్రదాయాలు ఇచ్చే సత్ఫలితాలతోపాటు కాల ప్రవాహంలో కథను కలిపి మంచి విషయాల్ని ఎక్కడి కక్కడ ఏరుకుని జీవిత గ్రంథాన్ని తేలికగా, సుళువుగా మళ్ళీ ఒదే సమయంలో అన్ని విధాలా సార్థకం చేసుకునేలా నడపడం నేర్చిన కొద్ది మందిలో మా వాళ్ళూ ఒకరనుకుంటాను.

పాలూ వెన్నా ఒలికి పోకుండా ఏ పిల్లికీ, ఎలుకకీ అందకుండా పెట్టుకోడానికి సరిపడే తలుపులు గల చిక్కాల అలమారాలూ, గిన్నెలూ, గ్లాసులూ, కంచాలూ పెట్టుకోడానికి వీలుగా ఉండే షెల్ఫులూ వివిధ సైజుల్లో గట్టి మూతలుగల ఖాళీ డబ్బాలూ, సీసాలూ ఇలాంటివి ఒకేసారి ఎవరైనా సేకరించి పెడితే గృహిణి ఎంత ఆనందిస్తుందో [illegible] శుభ్రమైన కోడాలు, పాచ్చుతిగ్గులు లేకుండా ఎరిగ్గా ఉండే కన్నాలుగల ఒట్టుపూ! ఇలాంటివి ఎంచి తేడం చాలామంది మొగాళ్లకి తెలీదు. తెలిసిన వాళ్ళతో కాపురం చెయ్యడం కష్టం కూడా! చిన్న రబ్బరులు తెప్పించి, అది బాగా పదును ఎక్కేదాకా ఏ ఉయరో పెట్టి ఉడికించి పాత్రానికి గంట్లు కొట్టించి, అది పట్టుకోడానికి వీలుగా గసిక పెట్టించి వదిన పంపించిందంటే ఆమె అభిమానాన్ని నేను మాటల్లో ఎలా చెప్పేది

'ఇవన్నియు ఇంతను చాల ముందుగా [illegible] నమకొంటివి. ఇవి చేయించుటకు పనివారు ఎం [illegible] దొరకలేదు. కొత్త కాపురము నువ్వేమి ఇబ్బంది పడుచుంటివో. ఏది కావలసినను వెంటనే వ్రాయుము. మరేమియు వింతలు విశేషములు లేవుగద ?' అంటూ వదిన రాసింది ఆమె మాటల ధోరణిలో అన్నయ్య రాసింది మరోలా ఉంది.

'ముఖ్యమైన వస్తువుల్ని ప్రస్తుతానికి పంపేం. ఇవన్నీ ఎందుకో తెలుసుగా ? పరిశుభ్రంగా రుచిగా త్వరగా వంట చేసుకోడానికి. ఇందులో నా దృష్టికి త్వరగా అన్న మాట ముఖ్యమైనది. (ఆహారం అనేది జీవితంలో అతి ముఖ్య భాగం కావచ్చుగాని జీవితం పూర్తిగా అందులోకే కాదు.) ఇలా ఎందుకు రాశానంటే మన వాళ్ళలో చాలా మంది ఇప్పటికీ వంట చెయ్యడం ఒక్కటే వనితల కర్తవ్యంగా భావిస్తున్నారు. నేను ఈ వాదాన్ని ఎంత మాత్రం అంగీకరించలేను. అందుకని వీలై నన్ని సుళువులతో వంటచేసుకుని ఇవతలపడు. విజ్ఞానం అనేది తీరంలేని సాగరం. తీరని దాహం. కొంత వరకూ ఆర్థిక స్వాతంత్ర్య సముపార్జనకూ, కొద్ది కాలంలో ఎక్కువ పుస్తకాల సారాన్ని గ్రహించేందుకూ ప్రస్తుతం పరీక్షలదే ప్రథమ తాంబూలం. వెంటనే సిలబస్ తెప్పించి బియ్యేకి కట్టు. నేను చేసిన 'ఎన్నిక' అన్ని విధాలా నీకు తోడ్పడ గలదనే నమ్మకం నాకుంది.'

మాట ముందు మరోమాట తప్ప వాడని అన్నయ్య ఇంత సీరియస్‌గా విషయాలు చెప్పడం ఆశ్చర్య మనిపించింది. ఆ ఉత్తరాన్ని ఏ పది పదిహేను సార్లో చదివి ఉంటాను. ఆ వాక్యాల సారం అన్నయ్య హృదయాన్ని పూర్తిగా అవగతం చేసుకున్న నా కొక్కర్తికే పూర్తిగా తెలుసునేమో! ఆ రెండు ఉత్తరాలూ ఆయనకిచ్చాను.

"'నేను చేసిన ఎన్నిక' అని తప్ప నాకు పూర్తిగా పేరు పడదన్నమాట" అని ఆయన నవ్వు తుంపర పరంపరలా నవ్వ ప్రారంభించారు అంతలో పూరుం వాడ ఏకమైనంత వర్షం కురిసినట్టు నవ్వ ప్రారంభించారు

'ఇందులో అంత నవ్వడాని కేముందండీ ?'

"దీన్ని గురించి కాదు ఇది చదువుతుంటే నాకు మనవాళ్ళు సాధారణంగా రాసుకునే ఉత్తరాలు జ్ఞాపకానికి వస్తాయి 'ఇక్కడంతా క్షేమం. అక్కడ మీ క్షేమం రాయవలెను' లేకపోతే 'అంతాబాగు వింతలు లేవు చిత్తగించవలెను' ఇలా ఉంటాయి ఎనకటికి మాకు తెలిసిన ఒకాయనకి 'అంతా క్షేమం' అని ఒక ఉత్తరం వచ్చిందంటే అది జ్ఞాపకానికి వస్తే నవ్వాగడం లేదు అదో చోట దాసుకున్నాను తెస్తానుండు"

ఆయన నవ్వుతూనే వెళ్లి ఏదో పాత పర్సు తెచ్చి అందులో మడతలు పెట్టేసి, నలిగిపోయిన చిన్న కాగితాన్ని జాగ్రత్తగా విప్పి చదవడం ప్రారంభించారు

చిరంజీవులగు

పంచాగ్నుల మార్తాండరావునకు—

మీ ఉత్తరము అందినది ఇక్కడంతా క్షేమము

మీ పెద్దక్కయ్య ఆయన వారితో [illegible] తీసుకుని ఇంతా [illegible] నెల 17 రోజుల్లై కాలము చేసినది 'పోయిన వాళ్ళు పోలేము గదా' అనే వాడివి. పోయిన వాండ్లు ఉండరని గ్రహింప వలయును. మీ [illegible] విసగనే

మీ అమ్మగారు నూతిలో పడినది. తాళ్ళు నిచ్చెనలూ తీసుకుని వచ్చి మొగాళ్ళు అన్నవాళ్ళు పెద్ద పడేదాకా పాప మహాసె ప్రాణము నిలబడినది కాదు.

మీ బుల్లి మామయ్యగారు పేటుకుక్క కరచుటచే ప్రస్తుతము ఇంజక్షన్లు తీసుకొనుచూ యున్నారు.

మీ మరదలు దావుండి ఈ మధ్య గుమ్మము తగిలి బోర్లా పడుటచే మోకాలుకున్నూ ఆనుట వలన కొంచెము పెద్దదెబ్బే తగిలినది. గవర్నమెంటువారి ఆసుపత్రికి తీసికెళ్ళి విచారించగా 'ఫ్రాక్చరు' అయినదని తెలిసినది. పిల్ల ప్రస్తుతము ట్రీటుమెంటులో యున్నది.

మీ చిన్నన్నయ్య గారింట్లో దొంగలు పడి వెండి కంచములు ఎత్తుకు పోయిరి. రాత్రి మీ అన్నగారు కడుసాహసికులని పేరుగాంచుటచే చేయునది లేక వారిని వెంబడించిరి. చోరులకు హృదయము ముండదు గదా ! ఆ పాపాత్ములు ఇంచుకయు పాపభీతిలేక సుమారు రెండు గజముల పొడవుగల ఉద్దండపురం చేపాటికర్ర విసిరినారట. మీ అన్నగారికి కణత దగ్గర అరచెయ్యంత మేర వూడివచ్చి రెండు–రోజులై నూట మూడు పైగా తీవ్ర జ్వరము కాయుచున్నది.

మీ తిరుపతిరావు పరీక్షా ఫలితములు తెలిసినవి. పాపము ఒకటి రెండు మార్కులలో పోయినదట. పేపర్లు దిద్దినవాడు శత్రుకూటమికి చెందిన వారని నా తలంపు. ఇంటివద్ద గట్టిగా దెబ్బలాడుటచే పిల్లవాడు నాటి నుండియు ఇంట కనపడడట. అయినను అధైర్యము అనవసరము, పోలీసు రిపోర్టు ఇచ్చిరి గదా !

ఈ సంగతులన్నియు ఇదివరకే తమ సన్నిధికి తెల్పియుండుదును గాని మీ ఆస్తి తగాదాలలో కోర్టు వారు మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పిరని విని నా ధైర్యము కొంత సడలినది. కానిండు దైవము లేడా ?

అంతా క్షేమము. మీ క్షేమ సమాచారములు తిరుగు టపాలో వ్రాయగోరెదను. తప్పులున్న క్షమింపవలెను.. చిత్తగింపవలెను.

ఈ రీతిని సదా మీ క్షేమం తెలుసుకొంటూ,

భవదీయ,

కప్పగంతుల అంజనేయులు వ్రాలు.

ఆయన ఇదివరకు విన్నారు గనక ఆపుకో గలిగేరేమో గాని నేను ఒక పట్టాన నవ్వు ఆపుకోలేక పోయాను. నా సౌభాగ్య కారకుడైన సర్వాంతర్యామిని నిండు మనసుతో నమస్కరించాను.

'నవ్వుతూ బతకలేని వాళ్ళనీ, నవ్వుతూంటే చూడలేని వాళ్ళనీ ఇంతవరకు నాకు కనబడకుండా చేశావు. ఓ నిత్యానంద స్వరూపా, నేనంటే నీకెంత కరుణ !'

* * *

ఈ అయిదారేళ్ళూ అసలు గడిచేయా అన్నంత వేగంగా గడిచి పోయాయి. ఇప్పుడు మా ఛాంబెట్టా మీద నేనూ ఆయనా కాక మా నాలుగేళ్ల పాప మధురిమ కూడా ఉంది. నేను బియ్యే ఎకనమిక్స్ థర్డ్ క్లాసులో ప్యాసయ్యాను. కాన్వొకేషనుకు వాల్తేరు వెడుతూ అప్పయ్య దగ్గిర దిగేను.

వదిన నా చేతిలో పాపని లాక్కుని నాలుగు ముద్దులు పెట్టుకుంది. ఆమె కిప్పటికి ముగ్గురు పిల్లలు. పెద్దవాడికి ఆరేళ్ళు. ముకుందరావని మా నాన్నగారి పేరు పెట్టేరు. నెంబరు టూ, నెంబరు త్రీ ఆడపిల్లలు. సీత అని పెద్ద పిల్ల పేరు వదినే పెట్టుకుంది. ఆఖరిది రేఖ. చిన్నారి అని పిలిచేవారు.



కదిసే ముద్దులు పెట్టుకోబోతూంటే మా మధురిమ ఆమెను తెగ కరచి వదిలి పెట్టింది. 'చంపేసింది బాబోయ్' అని అరిచింది

'కోరలు ఇప్పట్నుంచీ పదును బాగా చూపిస్తోందే !'

'అత్తగారికి ఏ మాత్రం అణకువగా ఉంటుందో మచ్చు మాత్రమే కనబట్టమ్మా చూపింది, ఏదీ దాన్నింకా నేను బాగా తరిఫీదు చేసిందేదీ ?'

'అలాగేనమ్మా పిల్లదాన్ని చక్కగా తరిఫీదు చేసి యుద్ధరంగానికి పంపు మా వాడు ఒక్క అమాయకుడు ఎడం చేత్తో వేసిందంటే ఏడేడు లోకాలు తిరిగి రాగలడు'

ఆ అర్ధరూపాయిలో పావలా కమిషన్ కొట్టే అమాయకుడు గాడు అప్పుడే గుండాడించుకుంటూ వడిలోంచి వచ్చాడు.

'అదేమిటి వదినా, పెళ్ళికి పిల్లకైనా లేకుండా అలా గచ్చు చేయించేశారూ ? ఇలా అయితే మా అమ్మాయి ఒప్పుకోదే, అదసలే ఫ్యాషన్ల మారి !'

'ఫ్యాషన్ల మారో పెద్దమ్మవారో మా కొద్దు తల్లీ మీకూ మీ సంబంధానికే ఒక్క నమస్కారం కట్టాలి ఏడ్యాన్సులతో ఇల్లు నిండిపోయి మేం బాధ పడుతున్నాం అందులో ఒకటి చూసుకుంటాంలే'

అన్నయ్య రాకతో మా సంభాషణ ఆగిపోయింది వాడికి నా మార్కుల జాబితా చూపించాను

"నువ్వు బెనారెస్ ఎమ్మేకి లిటరేచరుతో ఎందుకు వెళ్ల కూడదే, అన్నిటికన్న ఇంగ్లీషులోనే ఎక్కువ మార్కులు వచ్చినట్టున్నాయ్ ?'

నాకు ఒళ్ళు మండుకొచ్చింది

'నీకేం చదువంటే అదో తమాషాగా ఉందా ఏమిట్రా ? పుస్తకాలు ముందేసుకుని గంటలు చదువుకోడమన్నది వేళాకోళంగా ఉన్నట్టుందే ' అయినా నన్ను చదువుకోమని ఊరి వెంట బెట్టక పోతే నువ్వెందుకు చదవవ్ ? బికాం తోనే ఎందుకు ఆపేసినట్టు ? ఉద్యోగంలో అంత తొందరగా ఎందుకు చేరినట్టు ?'

అన్నయ్యపొడిగా నవ్వేడు

'నువ్వు చూస్తూనే ఉన్నావ్ గదా నాకు టైమెక్కడిదే ?

'పోనీ వదినైనా ఎందుకు చదివించవ్ ?'

'వదిన సంగతి నీకు తెలియంగా, ఓసారి నాకు ఇంగ్లీషులో తను ఎడ్రసు రాసి ఉత్తరం పోస్టు చేస్తే నాలుగు వూళ్ళు తిరిగి— డెడ్ లెటరు ఆఫీసుచేరి— అక్కడి నిపుణుల చేత భూతద్దాల సహాయంతో ఏ అక్షరం ఏదో పోల్చుకోబడి ఆర్నెల్ల తరువాత నాకు చేరింది !'

మేమిద్దరం నవ్వేం మా ఇద్దరికన్న ఎక్కువ నవ్వింది వదిన ! ఇంతగా హేళన చేస్తున్నా ఇంత తేలిగ్గా నవ్వేస్తోంది, ఇంతకన్న విద్య ఏముంది ! హాయిగా నవ్వడంలో ఈవిడకి 'ఆనరరీ డాక్టరేటు' ఇవ్వొచ్చు అనిపించింది నాకు ఆ మాటే పైకి అనే శాను.

'ఆ మాట ఒప్పుకున్నావు కద, అయితే ఇక మింగళితి చదువెందుకు ?'

'అయితే అది లేకే కాబోలు నాకు చదువు !' ఇద్దరూ నవ్వేరు.

'ఈ విషయంలో ఒకరితో పోలిక దేనికి ?

సంపెంగలూ సన్నజాజులూ

అదృష్టమూ అవకాశమూ అందరికీ కలిసిరావు నువ్వు వెంటనే అప్లై చెయ్యవలసిందే '

'ఒట్లూ, సత్యాలూ వద్దు దీని మాటుకు ఈ మధ్యా పగలల్లా నన్ను కాల్చుకుతిని '

'రాత్రేమో మరొకరు కాల్చుకుతిని '

'ఏమిటి వదినా ఆ హాస్యం ? ఎన్నాళ్ళిం ఈ పరీక్షలు ? అందరూ గుర్రు పెట్టి రాత్రి వేళ ఒక్కర్తినీ కూచుని ఏళ్ల తరబడి చదవాలంటే గుర్రుగా ఉండదేం ? వరసగా పరీక్షలకి కట్టడం చేతో ఏమో గాని బాగా విసుగెత్తి పోయిందిరా అన్నా అయినా నా గ్రూపు ఎకనమిక్సు కట, ఇంగ్లీషుకి నన్ను కూర్చోనిస్తారా ?'

'అందుకే నే అంత తొందర పడేది ఇదే ఆఖరి ఛాన్సు ఈ ఏడు దాటిపోతే రూల్సు ఇంకా గట్టి చేస్తారనుకుంటున్నారు చదివి పరీక్షకి కూచో పాసవక పోతే వచ్చే ఏడు చదవచ్చు ఇప్పుడు వెళ్ళక పోతే ఏ అవకాశమూ ఉండదు '

'నువ్వు చెప్పిన నిబంధనల ప్రకారం, ఏ గ్రాడ్యుయేటు అయినా బెనారెస్ ఏమ్మేకి కూచునే అవ

ఒకడు : ఏమయ్యా ! ఏమో వ్రాస్తున్నావ్ ?

రెండోవాడు : మా స్నేహితునికి వుత్తరం వ్రాస్తున్నా.

మొదటివాడు : ఇందాకే వ్రాయడం రాదన్నావ్ ?

రెండోవాడు : వాడికి చదవడం రాదులెండి.

భూమ దేవి (హైదరాబాద్)

కాశమే ఉంటే, బియ్యేస్సీ కదా, ఆయన కూడా రావచ్చునేమో'

'ఏమో నాకు తెలీదు మొన్నీ మధ్య మా ఫ్రండొకడు ప్రాస్పెక్టస్ తెప్పించాడు కనుక్కొని నీకు రాస్తాలే'

అన్నయ్య బ్యాంకుకి వెళ్ళిపోయాడు ఆ వేళ సాయంకాలం చిన్నారి నెత్తుకుని వీధిలో నిల బడ్డాను ఎవరో నలుగురు పిల్లలు పుస్తకాలు పట్టుకుని లోపలికొచ్చేరు 'మేష్టారు వచ్చారండీ?' అంటూ టైం లేదనే అన్నయ్య ట్యూషన్లు కూడా ఎందుకొప్పుకున్నట్టు ? ఆర్థికంగా ఏమైనా ఇబ్బంది పడుతున్నాడేమో అని నా మనసు చివుక్కు మంది నేనూ వాడూ చదువు కొంటున్నప్పుడూ, నా పెళ్లికి ముందు కొన్నాళ్ళూ, కొంత వరకూ ఇంట్లో ఇలాంటి ఇబ్బందులు నేను ఎరిగినవే 'తృప్తిం జెందని మనుజుడు సప్త ద్వీపముల నయిన చక్కంబడునే ?' అనే సిద్ధాంతం నాన్నగారిది వాళ్ళిద్దరూ ఇబ్బంది ఏదైనా ఉన్నంతలో నాకు పెట్టడం వల్ల పేదతనం అన్నది నాలో నాటకుండా దానికి సంబంధించిన చికాకులు నాలో పెరక్కుండా నన్ను పెంచేరు

ఇక ఈ కల్లాపా పురుషుల కూటమిలో పేరేక పేర మహా అయితే ఇన్స్పెక్టరు పోడి కనకే 'కింటికి వచ్చింది ఇంటికి వచ్చింది' అన్న ధీమా తప్ప లేమి తనం లేకపోయినా ఎరగం ముగ్గురు పిల్లలతో రాగాలతో రోగాలతో అప్పులతో ఎటుగూ బొదుగూ లేని ఉద్యోగంతో అన్నయ్యకు ఈ మహాపట్నంలో ఎలా వెడుతూందో ముందుగా నేనే ఊహించ వల సిన మాట అడిగితే ఏ మాత్రమూ కొరకబడదో. నేను వచ్చేస్తూ ముగ్గురు పిల్లల చేతుల్లోనూ మూడు ఎదిరూపాయల నోట్లు నొక్కేను. అంత కన్న ఏం చెయ్యగలను ? అది కూడా చెయ్యలేక పోయానని రైలు కదిలేక గాని నాకు తెలిసిరాలేదు.

'మొగపిల్లలు నూతులు ఆడపిల్లలు చేదలు. ఎలా ఊరి తోడేసుకోటమొట అదే పనిట ఎలా తోడకుంటూంటే గాని ఇంకా ఇంకా నీరు వూర దట సౌభాగ్యం పెరగదట— అని అమ్మ అనేదట. నాన్న చెప్పేవారు, కాదంటావా ?' అంటూ అన్నయ్య రైలు కదులుతూంటూంటే వదిన చేత ఏదో పేకెట్టు రైలులో విసిరించాడు ఆ తరవాత చూసుకున్నాను ఎలా అమ్మినా నలభై అయిదుకి తక్కువరాదు నా కిష్టమైన కుందనపు రంగు కుట్టు పువ్వుల చీర !

* * *

ఇంటికి వచ్చాక నెలం తిరక్కుండా అన్నయ్య నుంచి రావలసిన ఫోటో వచ్చింది ఆడవాళ్ళకు అయితే యూనివర్సిటీకి రాసుకుంటే స్పెషల్ కేసుగా చూసి కన్సెషన్ ఇస్తారుట, నన్ను వెంటనే రాసుకోమన్నాడు మొగాళ్ళ కయితే కనీసం ఒక ఏడాదయినా టీచరుగా అనుభవం ఉండాలి అందు చేత ఆయనకి అవకాశం ఉండదనుకుంటానని రాశాడు. ఆయనతో ఈ విషయం ప్రస్తావిస్తే

'ఈ ఉద్యోగం రాకముందు తునిలో ఓ ఏడాది పాటు నేను మేష్టరీ వెలగబెట్టక పోలేదుగాని ఇప్పుడది పరిగణిస్తారో లేదో ! ఏమయినా నన్ను చంపకు— ఇప్పుడు మళ్ళీ చదివే ఓపిక నాకులేదు!' అన్నారు మొట్టమొదటిసారిగా అమ్మ బలవంతాన బళ్ళోకి పంపుతున్నపుడు అబ్బాయి మొహంలా ఉంది ఆయన మొహం నాకు నవ్వొచ్చింది. ఆ తర వాత మా సంభాషణ మరీ నవ్వులాటలో దిగింది. నేను—

'నాకు చదవాలనుందండీ !'

'ఒక్కర్తెనే అయితే చదవగలనో లేనో అని భయంగా ఉందండీ !'

'ఎవరయినా తోడుకావాలండీ'

'మిమ్మల్ని మించి మంచి తోడు నాకెలా దొరుకుతుంది చెప్పండి ?'

'మీరు కూడా పరీక్ష కడితే అంతకన్న నాకు కావలసిందేమిటి చెప్పండి ?'

ఇక ఆయన—

'నాకు సరదాగా అలా తిరిగి రావాలనుంది మంజూ !'

'ఒకర్నే అయితే ఏం సరదా తీరుతుంది చెప్పు'

'ఎవరైనా చక్కని చుక్క కూడా ఉండాలి'

'నీతోడు, నీతోడు కన్న కావలసిందేముంది ?'

'వెంటనే బయల్దేరకపోతే నేను చేసే దేముంది చెప్పు ?'

నేను అయిదు నిమిషాలు ఆలోచించాను. ఆ మనిషిని నా గుప్పెట్లో పెట్టుకోడం ఆ క్షణం

నాకేం కష్టంగా అనిపించలేదు. రివ్వున లేచి క్షణంలో తయారై వచ్చాను. పాల మీగడ లాంటి చీరకట్టుకున్నాను. పాముకుబుసం లాంటి బ్లౌజు వేసుకున్నాను.

'ఇదేమిటి ! ఎండవేళ ముస్తాబు ! ఎవరూ చూడని ముస్తాబు ! !' ఆశ్చర్యం ఆనందం కలిసి ఆయనకళ్లు పెద్దవై వెలిగేయి.

'కొండంత వీరుడుండగా, కొత్తకొత్త కోరికలు మనసంతా నిండగా, నాకేం లోటు ! ఇంకా అలా చూస్తారేం— త్వరగా రండి. మళ్లీ 'షో' అందదు'

'మధూ ?'

'అది పడుకుని అరగంట దాటింది. రంగిని ఈ రాత్రికి ఉంచేస్తానులెండి. ఇక లెండి మరి ఇవాళ పున్నమి కూడాను. అలా బీచికి కూడా వెళ్దాం.'

'ఆల్ రైట్ రైట్ పెళ్లికూతురా' అని విజిల్ వేసుకుంటూ ఆయన లోపలికి రుగెత్తారు.

ఆ రాత్రివేళ— ఒక చక్కని సమయాన— ఎలాగైతేనేం ఆయన్ని కూడా పరీక్షకి కట్టించడానికి ఒప్పించాను. 'ఆ అప్లికేషను ఫారమ్మూ బుక్సూ ఆ భారమంతా నీదే సుమా !' అని అన్నయ్యకు రాశాను. వెంటనే జవాబు వచ్చింది.

'క్లాస్ మేట్సుగా ఉండి ఒకరొకరు ప్రేమించుకొని పెళ్ళిచేసుకున్న వాళ్ళున్నారు. మీరు పెళ్లి చేసుకున్న తరువాత ఒకే పరీక్షకు చదువుతూ క్లాస్‌మేట్సు అవడం చిత్రమైన, నవ్యమైన, చక్కనైన అనుభవం. మీకు మా హృదయపూర్వక అభినందనలు.'

సిలబస్ వచ్చాక చూసుకునేసరికి నా మతి పోయింది. అంతవరకు నాకు ఈ యూనివర్సిటీలో ఎం. ఏ. పరీక్షకు రెండేళ్లు కూచోవాలని తెలీదు. మొదటేడు 'ప్రీవియస్'కి నాలుగు పేపర్లు. రెండో ఏడు 'ఫైనలు'కి అయిదు పేపర్లు 'నాతరమా ఈ సాగర మీదను, నళిని దళేక్షణ రామా !' అనిపించింది.

అప్లికేషను ఫారాలు నింపించి, సకాలంలో పరీక్ష ఫీజు కట్టించాను గాని ఈ 'మొద్దబ్బాయి' చేత చదివించడం ఎవడి తరమవుతుంది ! తను ఒక్కపిసరు చదవక పోగా నాకే ఎసరు పెట్టేవారు ! ఇంకా మా మధురమే నయం. అల్లరి చేసినంత సేపు చేసినా ఏ రబ్బరు బొమ్మతో ఆడుకుంటూ కూచునేది. ఏ చాకలెట్టో చప్పరిస్తూ నిద్రపోయేది. నాలుగు తొందరగా చక్కా బెట్టుకుని మేడమీదికి చేరి కాస్త శ్రద్ధగా పుస్తకం తెరచే సమయంలో ఈయన తను పడుకోరు నన్ను చదువుకోనియ్యరు.

ఇలా కాదని మంచి పిల్లిచ్చి రమ్మని ఓ నాడు రంగిని మేడ మీదకి పంపి నేను కిందే ఉండి పోయాను. అక్కణ్ణుంచే మంచి దెబ్బ లేకుండా పెద్దపెద్ద కేకలు.

దాంతో నా ఒళ్లు పులకరించేది. జ్ఞాపకమున్న నాలుగు ముక్కలూ చెల్లా చెదరు అయిపోయేవి.

—ఇంకా చదివి ఏం ఉద్ధరిస్తావు లెద్దూ ! !

— నిజానికి చదివి బాగుపడిందెవరు చెబ్దూ ?

— ఈ పాడు చదువెక్కడ వచ్చిపడింది పోనిద్దూ !

— ఏయ్ మొద్దూ !

— ఇలా రద్దూ !

నేను ఏ మిల్టన్ మహాశయుని నరకంలోనో పడి కొట్టుకుంటూ ఉండేదాన్ని. ఫ్లాస్కులో నా కోసం పెట్టుకున్న టీ మూస బట్టేసే వారు. నేను తయారు చేసుకున్న నోట్సు దాచేవారు. ఉన్నట్టుండి మెయిన్ స్విచ్చి ఆపేసేవారు. 'ఎన్ని విద్యలు నేర్చినాడమ్మా ఈ చిన్నికృష్ణుడు !' అని ఒకప్పుడు కళ్లు వెలుగుతూ, ఒకప్పుడు పళ్లు కొరుకుతూ పాడుకునేదాన్ని ఒకనాడు మంచిగా దారిలోకి తీసుకురావడానికి గట్టి ప్రయత్నమే చేశాను.

'చూడండీ, ఇంక పరీక్షలు సరిగ్గా నాలుగు నెలలున్నాయి. ఎలాగా డబ్బు కట్టేశాముగా ఈ కాస్త కాలమూ నా మాట విని బుద్ధిగా చదువుకుందాం రండి. ఇద్దరం ఒకచోట కూచుని 'ఎక్స్ప్లనేషన్స్' మననం చేసుకుంటే మరచిపోకుండా జ్ఞాపకం ముంటాయి. మా ఫ్రెండు పరిమళ చెప్పింది. ఇవాళ నుంచి అలా మొదలెడదాం. మనుకున్న అవకాశం వెయ్యమందిలో ఏ ఒకరిద్దరికో గాని ఉండదని అప్పుడే అందరికీ కన్నుకుడుతోంది. ఇద్దరూ ప్యాసైతే ఎంత ఆనందంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి.'

ఆయన బుద్ధిమంతుడిలా తల ఊగించారు. అలాంటప్పుడు ఆ ముక్కు దొరక పుచ్చుకుని అటూ ఇటూ ఊపాలని మక్కువ పడ్డాను గాని తరువాతి సంఘటనలు ఊహించుకుని కష్టపడి నిగ్రహించుకున్నాను.

అవాళ నుంచి ఏడింటికే చదువు మొదలెడదామని అనుకున్నాం గనక అయిదున్నరకే వంట చేసేసి ఆయన కోసం చూస్తూ మధురిని వేలు పట్టుకుని వీధిలో నిలబడ్డాను. ఆయన వచ్చారు. లాంబ్రెట్టా లోపల పెడుతూంటే నా కెంతో ఆనందమనిపించింది. ఇక ఈయన బయటికి వెళ్లరు గదా అని.

ఇంతలో మా వీధి గుమ్మంలో కారాగింది. నాకన్న ముందొచ్చి కారు దగ్గరకెళ్లి వాళ్లను పలకరించింది మావారే. 'ఆలస్యమై పోతోంది. మళ్లీ టిక్కెట్లు దొరకవు. కమిన్ మోహన్' అని కార్లోంచే వాళ్ళ, మేనేజరనుకుంటాను కేకేశాడు.

'ఇదిగో వచ్చేస్తున్నాం. నేను చెప్పలేదా మా మిసెస్ నా మాట దాటదని. ముందు చెప్పి వెళ్లేసరికా వేళకి పిల్లని కూడా ముస్తాబు చేసి ఎలా రడీగా ఉందో చూడండి' అన్నారు పెంకితనంగా ఆయన నా వైపు చూస్తూ.

'అదేమిటి మంచులా అలా ఉన్నారు ఒంట్లో బాగులేదా ?' అంది మేనేజరు భార్య కారులోంచి తల ఇవతలికి పెట్టి, తొర్రలోంచి తొండ తొంగి చూసినట్టు. నేను 'ఇప్పుడు కాదు మీ సని ఇంటికి రానియ్యండి' అన్నట్టు ఆయన వైపు చూస్తూ— చేసేది లేక తలుపు తాళాలు వేసి కారులో కూలబడ్డాను.

ఆ రాత్రి తిరిగి వచ్చాక మధురిని పడుకున్నాక ఆయన ధోరణి నాకు చాలా చిరాకు కలుగ జేసింది.

'దయచేసి ఇవాళ మాత్రం నా జోలికి రాకుండా పడుకోండి. నేను పట్టుదల మనిషిని. కనీసం ఈ రోజు మూడు గంటలయినా చదువుదా మనుకున్నాను. ఇలా చేస్తాననుకోలేదు. పోన్లెండి. ఇప్పుడు మాత్రం ఏం పోయింది ? ఇప్పట్నుంచి రెండు గంటల దాకా చదివి తీరతాను. నన్నెవడు అడ్డగలడో చూస్తాను' గడగడ పైకి చదవడం ప్రారంభించాను. లోపల మనసు ఆలోచిస్తూనే ఉంది.

— ఈయనకు వ్యతిరేకంగా ఈ చదువు ఎన్నాళ్లు సాగుతుంది ?

— దీనివల్ల కలిసి వచ్చేదేముంది ?

— నేను ఎం.ఏ కాకపోతే వచ్చిన నష్టమేముంది ?

— ఎప్పుడూ లేంది ఆయన్ని ఎదిరిస్తున్నాను కూడా ఏమిటి ?

దోమతెర మెల్లగా ఒత్తిగించాను. జబ్బమీద తడుతూ అన్నాను.

'ఏమండీ, నిద్రా, నా మీద కోపమా ?'

ఆయన జవాబుగా ఒక్క చేత్తో నన్ను లోపలికి లాగేశారు.


నా రెండో చేతిలో పుస్తకం ఎగిరి పక్కింటి డాబా మీద పడిపోయింది ! (సశేషం)



"ఇందాక నువ్వు చేసిన పాయసాన్ని ఇంగ్లీషులో ఏమంటారో తెలుసా ?... 'పాయిజన్' అంటారు."

హైదరాలీ టిప్పుసుల్తాన్‌ల శ్రీరంగపట్నం

ఫొటోలు, వ్యాసం—ఎన్ రామకృష్ణ.




శ్రీరంగనాథాలయం దృశ్యం హైదర్, టిప్పు మొదలైన నవాబులు యీ ఆలయాన్ని బాగా సంరక్షించేవారు.

శ్రీరంగపట్నం కావేరి నదిలో ఒక చిన్న ద్వీపం. మైసూరుకి సుమారు పది మైళ్ల దూరంలో ఉంటుంది. శ్రీరంగపట్న ద్వీపంలో శ్రీరంగనాథుడి ఆలయం ఒకటి ఉంది. ఊరుపేరు ఈ ఆలయాన్ని పట్టే వచ్చింది.

ఇది చాలా పాత ఆలయం. గౌతమ ఋషి కూడ ఇక్కడ పూజ చేసే వాడని కథలు చెప్తారు!

శ్రీరంగనాథాలయం క్రీ. శ. 874 లో కట్టారని చరిత్రకారుల అభిప్రాయం. తర్వాత శ్రీరామానుజాచార్యులు, బల్లాల వంశం రాజుల సహాయంతో దీనిని పునరుద్ధరించారు. హొయిసాల, విజయనగర సామ్రాజ్యాధిపతులు, వొడయార్లు కూడా ఆలయోద్ధరణకి తోడ్పడినవారే.

ఇదంతా పాతచరిత్ర! శ్రీరంగపట్నం ప్రాముఖ్యతకి అధికంగా తోడ్పడినవారు హైదరాలీ, అతని కొడుకు టిప్పుసుల్తాన్. మైసూరు



(1) టిప్పుసుల్తాను వేసవి విడిది

సేనలలో సాధారణ సైనికుడుగా ప్రారంభించిన హైదర్ 1767 లో ఆ రాజ్యపు అధిపతి అయిపోయాడు! మరాటా, బ్రిటిషు సేనలని యుద్ధంలో ఓడించాడు . .

1782 లో హైదర్ మరణానంతరం అతని కుమారుడు టిప్పు సింహాసనం ఎక్కాడు టిప్పు గొప్ప సేనాని, కాని అంత గొప్ప రాజకీయ వేత్త కాదని కొందరు చరిత్రకారుల అభిప్రాయం అందుకనే, చివరికి బ్రిటిషువారికి తలవంచవలసి వచ్చింది 1792 లో మూడవ మైసూర్ యుద్ధం ముగిసిన తర్వాత లార్డ్ కార్న్‌వాలిస్ టిప్పుకి పెద్ద జరిమానా విధించటమే కాక అతని కొడుకులని ఇద్దరిని తన బందీలుగా ఉంచుకున్నాడు .

1799 లో టిప్పు తిరిగి బ్రిటిషు వారిని ఎదిరించాడు కాని జనరల్ హారిస్‌ని జయించలేకపోయాడు. యుద్ధభూమిలో మరణించాడు .

శ్రీరంగపట్నంలో టిప్పు ఒక మసీదు నిర్మించాడు, దీనిపేరు జుమ్మా మసీదు అప్పుడే టిప్పు 'దరియా దవులత్ బాగ్' అనే భవంతి ఒకటి కట్టుకున్నాడు వేసవిలో దానిలో ఉండేవాడు

దరియా దవులత్ బాగ్ 'శైలి' పర్షియాలో కొన్ని భవనాల శైలిని పోలిఉంటుంది. చక్కటి నగిషీపని, కుడ్యచిత్రాలు కనులపండువగా ఉంటాయి. .


టిప్పుసుల్తాన్‌కి పువ్వులంటే చాలా ఇష్టం దరియా దవులత్ బాగ్ చుట్టూ అందమయిన తోటలు వేయించాడు విదేశాలనుంచి పూల మొక్కలు తెప్పించేవాడుట!


ఈ ద్వీపం మీదనే టిప్పు తనకీ తన తండ్రికి సమాధులు కట్టుకున్నాడు. ". ఇస్లాం మతానికి వెలుగువంటివాడు మహమ్మద్ స్థాపించినమతం కోసం ప్రాణాలు త్యాగం చేసినవాడు. " అన్న ప్రశంసలు అతని సమాధి మీద చెక్కబడి ఉన్నాయి

శ్రీరంగపట్నంలో, స్కాట్‌స్ బంగళా ఒకటి ఉంది కర్నల్ స్కాట్ ఒకరోజు సాయంకాలం ఇంటికి తిరిగి వచ్చే సరికి భార్య, పిల్లలు కలరా వాతబడి మరణించి ఉన్నారుట ఈ దారుణం చూసి కర్నల్ స్కాట్ కావేరిలో దూకి చనిపోయాడు



అందంగా అలంకరించబడిన దరియా దౌలత్ బాగ్ యొక్క లోపలి దృశ్యం.





(2) తలితండ్రుల జ్ఞాపకార్థం టిప్పు సుల్తాను నిర్మించిన సుందరమైన కట్టడమూ, తోట, టిప్పుసుల్తాన్ సమాధి కూడా యిక్కడే కలదు.

చేయలేకపోయేవాడిని. అంతకుముందు రోజుల్లో, సుశీల పాడిన పాటలు వాటికి నేను వాయించిన వయొలిన్ వాద్యం నా మనసులో ప్రతిధ్వని [illegible] ... సుశీల కూడా నా విషయంలో అంత ఆసక్తి చూపించేది. [illegible] ... ఇప్పుడే ఒకటి రెండు [illegible] ... నా పాట ఎవరు విన్నా [illegible] ... దాంతో నాకు సుశీల వాళ్ళ కుటుంబంతో కూడా సాన్నిహిత్యం ఏర్పడింది. [illegible] ... దానితో సుశీలతో ఎంతో సాన్నిహిత్యం ఏర్పడింది. [illegible]

ఒకరోజు [illegible] ... గానం [illegible] ... రాలేకపోయాను.

వ్యధిత హృదయాలు

19వ పేజీ తరువాయి

[illegible] ... అంది.

"నిన్న రాలేదేం బాబూ! నువ్వు రాలేదని నిన్న సుశీల కూడా పాట పాడలేదు! మీ పాట వినటం లేక నిన్న మాకు ఏమీ తోచలేదు" అని.

"తలనొప్పిగా ఉండి రాలేదండీ" అన్నాను. అంతే! నేను ఒద్దన్నా వినకుండా వేడి వేడి కాఫీ తెచ్చి [illegible] ఆవిడ. [illegible] ... సుశీల [illegible] ... అని అడిగి తరువాత [illegible] ... నా అభిప్రాయం [illegible] ... సుశీల వాళ్ళింటికి వెళ్ళాను. [illegible]

నోవాల్జిన్ మాత్ర కాఫీ తీసుకు వచ్చింది. ఆమె అందించిన [illegible] వేడి వేడి కాఫీ పూర్తి చేశాను. అప్పుడప్పుడే నాకున్న తలనొప్పితో ఆగలేని విషయం చెప్ప [illegible]. ఎందుకో మాట పెగిలిరాలేదు. [illegible] అన్నాను.

"సుశీలా ఇవాళ నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలనుకున్నాను" అన్నాను.

"ఏమిటి మాధవ్" అంది కళ్ళలోకి సూటిగా చూస్తూ.

వెంటనే నా అభిప్రాయం వెలిబుచ్చాను.

"ఇన్నాళ్ళకు [illegible] మాధవ్!" అంది పక్కనేవున్న వయొలిన్ తీసుకొని మీటుతూ.

[illegible] ఆనందంలో ఇంకేమీ మాట్లాడలేకపోయాను. [illegible] ఆమె వంక చూస్తూ ఉండిపోయాను." తన వయొలిన్ వంకకు దృష్టి మరల్చి చెప్పటం ఆపేసాడు మాధవ్. ఆ వయొలిన్ వెనుక ఇంత గాథ దాగి ఉందా అని ఆశ్చర్యం కలిగింది నాకు. వాడి జీవితంలో స్నేహితులం మేము, వయొలిన్. ఇప్పుడా వయొలిన్ తన ప్రభావంతో ఇంకొక వ్యక్తిని [illegible] మాధవ్‌కు పరిచయం చేసింది. [illegible] మాధవ్ [illegible] సన్నిహితురాల్ని ఇచ్చింది. మీరేమంటారు [illegible]" అని గోపాలంగారు అడిగారు.

అప్పుడు ఆయన ఇట్లా అన్నారు.

"ఆ వయొలిన్ మీ ఇద్దరి జీవితాలలోనూ ప్రముఖ పాత్ర వహించింది గోపాలంగారూ. మీ ఇరువురి బాల్య దశలో మీకు తోడుగా ఉంటూ, మీ ఇరువురి మనసుల్ని తనవైపు కేంద్రీకరింపచేసుకొని మీ స్నేహ సన్నిహితత్వాన్ని వృద్ధి చేసింది. మాధవ్ గారి విషయంలో ఇంకా గొప్ప స్థానాన్ని ఆక్రమించింది. వారి జీవితానికి ఒక పరమావధిని సృష్టించింది. మనిషిలో పట్టుదలను ఏర్పరచింది. ఆ సాధనలో మనసు లగ్నమయ్యేట్లు చేసింది. తన వారంటూ ఎవ్వరూ లేనిచోట ఒంటరిగా కాలాన్ని గడుపుతున్న ఆయనకు సహృదయులైన కుటుంబములోనివారి ఆదరాభిమానాల్ని, ఆప్యాయతను అందింపచేసింది. అన్నిటికంటె అన్ని విధాలా యోగ్యురాలైన సుశీలను జీవిత భాగస్వామిగా ఎంచిపెట్టింది. చూడండి గోపాలంగారూ! నిజంగా మాధవ్‌గారి జీవితంలో ఆ వయొలిన్ ప్రాధాన్యత ఎంత ఉందో ఊహించుకొంటేనే దాని విలువ తెలుస్తోంది" అని అన్నారు.

అవునన్నట్లు తలూపి తిరిగి చెప్పటం ప్రారంభించారు గోపాలంగారు.

అస్తమిస్తున్న సూర్యుని చివర కిరణాలతో రక్తవర్ణాన్ని దాల్చిన నిర్మలమైన ఆకాశాన్ని చూస్తూ చెప్పటం ప్రారంభించాడు మాధవ్.

"ఆదివారం ఉదయం ఎనిమిది గంటలవేళ సుశీల వాళ్ళింటికి వెళ్ళాను. రామనాథంగారు కూడా కాఫీ ముగించుకొని తిన్నగా సోఫాలో కూర్చున్నారు హాల్లో. నన్ను చూసి మందహాసంచేసి కూర్చోమని ఆహ్వానించారు. కాసేపు రాజకీయ విషయాలూ, కాసేపు ఏవేవో విషయాలు పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ

ఈయన రచనలు అప్పుడప్పుడూ
ఉత్తరాలశీర్షికల్లో పడుతుంటాయి ....

వ్యథిత హృదయాలు

...గా సుశీల వాళ్ళఅమ్మ కాఫీ తెచ్చి వెళ్ళిపోయింది ఇక అదే అవకాశం అనుకొని అసలు విషయాన్ని అతి ప్రయత్నంమీద ఆయనతో చెప్పేశాను. అంతే నాకు ఆశాభంగమే అయింది.

"నీ వటువంటి ఉద్దేశంతోనే మా పరిచయానికి పాకులాడావని నేననుకోలేదు. మాకు మగ పిల్లలులేని లోటు తీర్చావని ఆనందించాం. మాకు ఒక్కగా నొక్క కూతురు కావటంవల్ల ఏవో ఆశయాలు ఉంటాయి. నీవు చాలా తొందర పడ్డావు మాధవ్! ఇదే వేరొక క్రూరుడయితే ఏవిధమైన అత్యాచారానికి పాల్పడేవాడో. నీవు కాబట్టి నీ కోరిక నా ఎదురుగానే వెల్లడి చేయటం నీ మంచితనం అని నిరూపిస్తోంది.

"ఇంతకాలం మా కొడుకులాగా నిన్ను ఆదరించాం. నిన్ను అల్లుడిగా చేసుకోవాలని మే మెప్పుడూ తలంచలేదు. అటువంటి ఊహను మనసులోనికి రానిచ్చి మేమూహించుకుంటున్న మన ఈ పవిత్రమైన అనుబంధాన్ని కళంకితం చేయకు మాధవ్" అని అన్నారు ఎంతో సౌమనస్యంతో. "నేను నిజంగా పొరబడ్డానురా వేణూ! వారు నా ఎడల చూపిస్తున్న ఆదరం, ఆప్యాయత ఆసరాగా తీసుకొని వెనుక ముందులాడక నిర్భయంగా అడిగి వారి మనసుకు బాధ కలిగించానురా! నన్ను తమ సుశీల తోబుట్టువులా చూసుకుంటున్నామని ఆయన ఎంతో బాధతో అన్నారో ఇంతవరకు నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయిరా ఆ మాటలు".

ఆ మాటలు చెపుతూ ఎంతో బాధ పడ్డాడు. కళ్ళలో నీళ్ళు నిలిచాయి. ఆ స్థితిలో వాడి ముఖం చూడలేకపోయాను నేను నాకే ఎంతో బాధ అనిపించింది. తనకు తాను సర్దుకుని తిరిగి మొదలెట్టాడు వాడు.

"కుండెడు పాలల్లో ఒక విషపు బొట్టు వేసినట్లయింది. నేను రామనాథంగారితో నా కోరిక వెల్లడి చేయటం. ఎంతో హాయిగా, ప్రశాంతంగా కులాసాగా గడిచిపోతున్న నా జీవితాన్ని స్వహస్తాలతో ముళ్ళకంచెలోకి తోసుకున్నట్లయింది. "నేనీ విషయం మాధవ్ సుశీలకి తెలియనివ్వను అని మాట ఇస్తున్నాను. నీకేం బెంగపెట్టుకోకు. నువ్వు ఎప్పటిలా మా ఇంటికి వస్తూ, మా ఇంట్లో వ్యక్తిగా మసలుతానని మాట ఇయ్యి" అని నా దగ్గర మాట తీసుకున్నారు రామనాథంగారు. వేరొకరయితే ఎంతో కోపంతో దూషించి మరొకసారి గడప తొక్కొద్దని బయటికి గెంటేవారు. కాని వారు మాట్లాడిన విధం, ప్రవర్తించిన తీరు వారి వ్యక్తిత్వపు విలువను బుజువు చేసింది. అప్పుడే నన్ను వారు తగిన రీతిగా శిక్షించినా బాగుండేదేమో! నా బుద్ధి తక్కువతనానికి వారు బాధ పడటం నాకు రంపపు కోత వేణూ! ఏం మాట్లాడలేకపోయాను. మౌనంగా రూముకు తిరిగి వచ్చేశాను. నా మనసు మనస్సులో లేదు. నా ముఖం వారికి చూపలేకపోయాను. మర్నాడు మాస్టారుగారి దగ్గరకువెళ్ళి, వారితోను, సుశీలతోను చెప్పి రాత్రే బయలుదేరి వచ్చేశాను. ఆ పరిస్థితుల్లో ఆ వూళ్ళో ఉండ బుద్ధికాలేదు. అంతలో ఈ కలవలు కలిసిరావటం కూడా నా అదృష్టమని చెప్పాలి. లేకపోతే రామనాథంగారిని సమాధానం పర్చటం కష్టం."

చెప్పుకున్నవాడు కాసేపు ఆగి తిరిగి చెప్పటం ప్రారంభించాడు మాధవ్

"వారు చూపిన అభిమానానికి వేరొకవిధంగా రూప కల్పన చేసుకున్నాను వేణూ! లేకపోతే అంత ధైర్యంగా వెనుక ముందు ఆలోచించకుండ అడిగి ఉండేవాడ్నికాదు. వారి ప్రమేయం లేకుండ సుశీలనే అడిగి వివాహం చేసుకుందామనుకున్నాను అదే జరిగిఉంటే ఆ తల్లిదండ్రులు ఎంత క్షోభతో కుమిలిపోయేవారో ఆ రోజు రంగనాథంగారు మాట్లాడిన తీరే చెపుతున్నది. ఆ ఊహ మనసులో రాగానే నరికి ఒళ్ళు జలదరించింది. నా కోరిక నాకే అసహ్యమనిపించింది. సుశీలను సోదరిగానే ప్రేమిస్తాను వేణూ! ఆవిధమయిన అనుబంధము ఎంతో పవిత్రమైనది. ఆ తలిదండ్రుల కోరిక కూడ నెరవేరుతుంది. నా దృఢ నిశ్చయం కొంత ఊరట కల్గించింది నాకు.

"కాని వేణూ! అంతగా నన్ను ఆకర్షించిన సుశీల వేరొకరి హస్తగతం కావటం నేను సహించలేను. కనీసం ఊహించలేకుండా ఉన్నాను. అదే జరిగితే మరుక్షణంలోనే ఈ ప్రపంచంనుండే నిష్క్రమిస్తాను."

ఎంతో బాధ పడుతూ అన్నాడు మాధవ్ ఆ విషయం వాడి మనస్సు నెంతగా గాయపరచిందో ఆ మాటల్లోనే వ్యక్తమవుతున్నది మాస్టారుగారూ. వాడు చెప్తుంటే నాకే బాధనిపించింది. పగవాడికయినా కూడదనిపించింది అటువంటిది నా ప్రాణ స్నేహితుడయిన మాధవ్ అంతగా బాధ పడుతుంటే నా హృదయం క్షోభిల్లింది. నా రెండు చేతులు తన రెండు చేతులలోనికి తీసికొని ఆశాభావంతో నా కళ్ళలోకి చూస్తూ అన్నాడు మాధవ్

"నా కోరిక నెరవేర్చు వేణూ ఏవిధంగా చూసినా సుశీలలో లోపం కనిపించదు. నా మాటలు నమ్ము. నీ అంతస్తుకు తగిన కుటుంబం. నీవు కోరితే తప్పక అంగీకరిస్తారు సంతోషిస్తారు కూడా నీవు సుశీలను వివాహం చేసుకోవాలి వేణూ!" నేను ఏమీ మాట్లాడలేకపోయాను. అనేకమైన ఆలోచనలు నన్ను సతమతం చేస్తున్నాయి. ఏదీ నిర్ధారణ చేసుకోలేకపోయాను. మాధవ్ చెప్పిన విషయాలే మనసులో మెదులుతున్నాయి. ఏదో స్వార్థాన్ని మనసులో దాచుకొని నన్ను స్నేహబంధంతో కట్టిపడేసి, మాటలతో మభ్య పెట్టి తన కోరిక నెరవేర్చుకునేవాడు కాదు మాధవ్. నిజంగా మాధవ్ అటువంటివాడని భావిస్తే నన్ను నేను మోసం చేసుకున్నట్లవుతుంది. గడచిన కాలంలో నా కెన్నో విధాల సహాయం చేశాడు నేనంటే ప్రాణం ఇస్తాడు. అటువంటి మాధవ్ నన్ను మోసం చేస్తాడంటే పొరబడటమే అవుతుంది. నేను వాడికోరిక నెరవేర్చి వాడి మనసుకు సంతృప్తి కలిగించటం నా కనీస ధర్మంగా భావించాను. ఈ విధమయిన ఆలోచనలతో సత

పాత పాటలన్నీ పాడిన మాధవ్ మాటలు స్మృతి లోనికి తీసుకు వచ్చాయి.

"ఏరా వేణూ, నేను విపరీతమైన కోరిక కోరి కోరాని సంశయిస్తున్నావా? స్కూలు ఫైనల్ చదివిన నాటినుండి మనం స్నేహితులం, సన్నిహితులం. మనకిద్దరికి ప్రాణమైన ఈ వయొలిన్‌వల్ల నాకు సన్నిహితురాలయింది సుశీల. నా ప్రపంచంలోవున్న ఒక్కగా నొక్క ప్రాణ స్నేహితుడివి నువ్వు. నీకన్ని విధాల తగిన సుశీలను చేపట్టి నా మనస్సుకు తృప్తి కలిగించు—నా ఈ ఒక్క కోరిక నెరవేర్చరా వేణూ, నా మాట కాదనకు..." ఇక మాట్లాడ లేకపోయాడు మాధవ్. వాడి గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.

ఇంత ప్రాధేయపడుతూ అడుగుతుంటే వాడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. గొంతు బొంగురు పోయింది. వాడి మనోవేదన అర్థం చేసుకున్నాను. వాడి కోరిక నెరవేరిస్తేనే వాడికి తృప్తి. అప్పుడే మాధవ్ తిరిగి మనిషి కాగలడు. ఏ పరిస్థితిలో నయినా ఎవరు ఎదురయినా వాడి కోరిక తీర్చాలని నిశ్చయించుకున్నాను. నేను ప్రమాణం చేస్తూ అన్నాను.

"సుశీల నాదవుతుంది. సుశీలను నానుంచి ఎవ్వరూ వేరు చెయ్యలేరు. నీ కోరిక తీరుతుంది మాధవ్" ఉద్వేగంతో అనేశాను.

ఆనాడు ఎంత ఉద్వేగంతో ఆ మాటలు అన్నారో రాఘవయ్యగారితో చెప్తున్న వేణుగోపాలం గారు ఇప్పుడూ అంత ఉద్వేగంతోనే మాట్లాడారు.

వేణుగోపాలం, మాధవ్‌గారల స్నేహం, అందులోని పవిత్రత రాఘవయ్యగారిని ఆశ్చర్యపరిచాయి. మాధవ్‌గారి కోరికలోని ప్రాముఖ్యత అర్థం చేసుకున్నారు. జీవితంలో తనకు దొరకలేకపోయిన ఒక్కగా నొక్క ప్రాణమిత్రుడు గోపాలంగారికి తన జీవితంలో ప్రవేశించి తనతో చెప్పుకోతగ్గంత సన్నిహితం ఏర్పరచుకొని తన్ను ఎంతగానో ఆకర్షించిన సుశీల తనకు లభించకపోయినా మిత్రుడు గోపాలంకి లభించాలని కోరిక. అందులోనే తను సంతృప్తి పొందాడు. తన మిత్రుడి సుఖమే తన సుఖంగా భావించాడు. దానికి తగ్గట్లుగా తన మిత్రుడిచే ప్రేమింపబడ్డ పడతిని గోపాలంగారు చేపట్టడం నిజంగా వీరిద్దరిది ఎంత విలువయిన స్నేహమో, ఎంత నిష్కళంక హృదయాలో అనుకున్నారు. తన ఆలోచనలనుండి తేరుకొని వేణుగోపాలంగారితో అన్నారు.

"అయితే సుశీలమ్మగారు అంత చక్కగా పాడగలరన్నమాట" ఆయన మాటల్లో ఆసక్తి తొంగిచూడింది.


అప్పుడు గోపాలంగారు అన్నారు.

"ఏదో రాధ సాధన చేస్తూంటే ఏమయినా తప్పులు పోతూంటే సరిదిద్దటం తప్ప ఇప్పుడు పాడటం లేదండీ. అభ్యాసం తప్పింది. ఎప్పుడయినా పాడమని అడిగినా పాత విషయాలు జ్ఞప్తికి తెచ్చుకొని బాధ పడుతుందని అడగను. పది సంవత్సరాల క్రితం జబ్బు చేసి మాధవ్ చనిపోయాడు. వాడు ప్రాణంకన్న మిన్నగా చూసుకునే వయొలిన్ నా దగ్గరకు తెచ్చుకున్నాను. అది చెరవలసిన చోటికి చేరుతున్నదనే తృప్తితో ఆఖరి క్షణాల్లో కూడ వాడి కళ్ళు ఆనందంగా మెరిశాయి. ఎంతో ఆప్యాయంగా ఆ వయొలిన్ నా ఎదురుగా ఉన్నాడు రాఘవయ్యగారూ" వేణుగోపాలంగారి గొంతు దుఃఖంతో పూడుకు పోయింది. అలాగే తమాయించుకున్నారు.

తనకు కనబడకుండ కనుకొలుకుల్లో నిలిచిన నీరు తుడుచుకుంటున్న గోపాలంగారిని చూచి రాఘవయ్యగారు చాల బాధపడ్డారు.

"క్షమించండి గోపాలంగారూ, నిజానికి మాధవ్ గారికి చిరస్మరణీయమైన ఆ వయొలిన్‌కు, మీ కుటుంబమునకు ఉన్న పవిత్రమైన అనుబంధాన్ని తెలుసుకోక ఆ విషయం ప్రస్తావించి మిమ్మల్ని బాధించాను. క్షమించండి. పన్నెండు" అని ఇంకోటి అన్నారు రాఘవయ్యగారు.

టేబిలుపైన ఉన్న కళ్ళ జోడు తీసుకుని పై పంచతో తుడుస్తూ అలాగే ఆలోచనలో మునిగిపోయారు వేణుగోపాలంగారు. ★



15

సర్వమంగళం ఎప్పుడు ఒక తాజావార్తను మోసుకువచ్చింది టక్కుటమారం

.. బంగారుకు ఇప్పుడే తుపాకీ కావాలి. అందుకే తుపాకీ కొనడానికి కావలసిన డబ్బు అతని వద్ద లేదు తన ఉద్దేశ్యం భార్యకు చెప్పాడు. ఆమె తన ముక్కున ఉన్న బంగారపు బులాకీ తీసి అతని చేతిలో పెట్టింది "దీన్ని అమ్మివేసి తుపాకీ కొనుక్కురా! మన ఆవులకంటే ఈ బులాకీ ఎక్కువ కాదు" అంది తన నాలుగు కుక్కల్ని ఇంటి వద్దే కాపలా ఉంచి, తుపాకీ కోసం పట్నానికి బయలుదేరాడు బంగారు.

గురుశిష్యులకు తుపాకీ అంటే ఏమిటో తెలియకపోయినా— అదేదో బ్రహ్మాస్త్రమనే ఊహించాయి అవి. "భయపడతావెందుకోయ్ పిరికి సన్నాసీ! ఈ సర్వమంగళం శక్తి సామర్థ్యాల్ని అనుమానిస్తున్నావా? చూసుకో నా దెబ్బ! ఆవులన్నిటినీ సాగనంపి, చిట్టచివర బంగారుపని పడదామనుకున్నాను కాని, వాడు తొందర పడుతున్నాడు. వాణ్ణే వీలైనంత త్వరగానే ఎంపించి వేస్తాను" అన్నది సర్వమంగళం

ఆ పగలంతా నక్కకు ప్రచారోద్యమంతోనే సరిపోయింది. "సోదరులారా! ... దురాత్ముడైన బంగారు తన గోవుల్ని సంరక్షించుకునే నెపంతో తుపాకీ తెస్తున్నాడు ఇదంతా నన్ను, సర్వమంగళం గారినీ చంపివేయడానికి వేసిన ఎత్తు. రాజావారితో పోరాడడానికి దమ్ముల్లేక పిరికిపందలా తుపాకీని ఆశ్రయిస్తున్నాడు నాకు అన్యాయం చేసింది చాలక, పులినైన నాకున్న హక్కును శాశ్వతంగా కాజేయడానికి కుట్ర పన్నాడు. తుపాకీతో నన్ను చంపి వేస్తాడు" అంటూ అది బాడి బాడి ఏడ్పులు పెట్టింది. "అధర్మం నశించాలి! తుపాకీ తుస్సు పోవాలి!" అంటూ కేకలు వేసింది.

పగలు అంతరించింది. పడమటిదిక్కున క్రుంకుతున్న సూర్యుణ్ణి, తూర్పుదిక్కున ప్రత్యక్షమవుతున్న చీకటిని చూచింది నక్క ... మళ్ళీ తెల్లవారుతుంది తుపాకీతో బంగారు వస్తాడు చిట్టికోతి చెప్పినట్టు పులి నీటిబుడగలా పేలిపోతుంది నక్కలు తన్ను చీల్చివేస్తాయి లేదా తుపాకీతో బంగారే చంపివేయవచ్చు. కనుక, సర్వమంగళంతో తనకు గల సంబంధం ఈనాటితో చెల్లు. ఎవరికి వారే, యమునాతీరే! తెల్లవారగానే— తాను ఎక్కడికైనా వెళ్ళి తలదాచుకోవాలి కాని, తన ఒక్కగానొక్క కోరిక అలాగే మిగిలిపోయింది వేదాంతం చాల బాగుంటుందట! పరమాత్మ దివ్యంగా ఉంటుందట! సర్వమంగళం చెప్పింది నిజమెంతో, అబద్ధమెంతో తెలియదు కనుక ఎలాగైనా ఈపూట తన కోరిక తీర్చుకోవాలి బంగారు పట్నానికి వెళ్ళాడు. ఆవుల్ని చంపి తీసుకురావడానికి పులికి ఇది మంచి సమయం ఏదైనా మాయోపాయంతో వేదాంతాన్ని, పరమాత్మను పొంది, తరించాలి!— అనుకున్నది నక్క

అది నేరుగా సర్వమంగళం వద్దకు వెళ్ళింది. ఏనాడూ లేనంత వినయాన్ని ఒలకబోస్తూ నిలబడింది. (గుడ్డి వెన్నెలలో అడవీ, కొండలూ మసక మసకగా ఉన్నాయి "దద్దమ్మ! పోటూ పోటూ కుక్కల్ని కాపలాపెట్టి వెళ్ళాడట! గురువుగార్ని చూడగానే అవి ఎలా యిసం చిత్తగించవూ?" అన్నది నక్క

సర్వమంగళం మాట్లాడలేదు దాని ముఖం గంభీరంగా ఉంది అర్ధరాత్రి కావస్తూ ఉండగా అది దిగ్గున పైకి లేచి నిలబడింది మెల్లగా అడుగులు వేస్తూ కొండ దిగసాగింది టక్కుటమారం కూడ దాన్ని అనుసరించింది అవి రెండూ చిట్టడవి చేరుకొన్నాయి బంగారు ఇంటివైపుగా పోసాగాయి

"తుపాకీ తెస్తాడట— తుపాకి! .. గురూ! తమరు ఒక్కసారి గాండ్రు మనగానే ఆ తుపాకీ తోక ముడుచుకుంటుంది. సందేహంలేదు . తమరన్నట్టు బంగారుగాడికి రోజులు దగ్గర కొచ్చాయి. వాణ్ణి తమరు యమలోకానికి సాగనంపే ఘట్టం తలుచుకుంటుంటే నాకు భలే ఒళ్ళు పులకిస్తున్నది సుమండీ!" అంటూ కిసుక్కున నవ్వింది నక్క.

సర్వమంగళం మౌనంగా నడుస్తూ ఉంది.

"గురూ! కీకారణ్యమంతా పర్యటించి, నా ప్రచార బలంతో బంగారును ఎందుకూ పనికిరానివాణ్ణి చేసేశాను ఇక్కడున్న ఆవుల్ని తమర్ని చెప్పుడంటున్నాయంటే నమ్మండి తెల్లవారాక చూడండి ముక్తికోసం ఎన్ని జీవాల్ని ఎట్టకొస్తాయో! .. మొట్టమొదట— ఏనుగును తీసుకురమ్మంటారా?" అని అడిగింది నక్క.

సర్వమంగళం బదులు పలుకలేదు.

"రేపు బంగారు వచ్చి వెళ్తే పోరూ బాదుకోవాలి! గురువుగారు ఇవాళ కనీసం రెండు ఆవుల్ని చంపుతారు. నాకు కనీసం రెండు వేదాంతాలు, రెండు పరమాత్మలు! బలే బలే!"

సర్వమంగళం కోపంతో గర్జించింది "నోరు మూసుకో— వదరుబోతా!"

టక్కుటమారం మరి మాట్లాడలేదు

అవి బంగారు ఇంటిని సమీపించాయి సర్వమంగళం నక్కుతూ, నడయాడుతూ ఆవుల కొట్టం వద్దకు వెళ్ళింది ఒక ఆవు మీదికి చివ్వున గెంతి, ఒక్కదెబ్బతో దాన్ని క్రిందికి పడగొట్టింది. ఆవులన్నీ భయంతో రంకెలు వేశాయి. ఆవును ఎత్తుకుని వెళ్తున్న పులిని అటకాయించాయి— కుక్కలు అంతలో పులి వాటిమీదికి తిరగబడటంతో అవి తమ ప్రయత్నం మానుకున్నాయి సర్వమంగళం చచ్చిపోయిన ఆవును మోసుకుని అడవిదారి పట్టింది.

టక్కుటమారం కుక్కల కళ్ళబడకుండా తప్పుకోవాలని అటూ ఇటూ పరుగెత్తింది. కాని కుక్కలు దాన్ని చూసేయి అవి కోపంతో టక్కుటమారం మీదికి దూకాయి. టక్కుటమారం కాలికొద్దీ పరుగెత్తింది. కుక్కలు వెంబడించాయి మీద పడి కరిచాయి నక్క కుయ్యోమన్నది. "నన్ను విడిచిపెట్టండి బాబూ! మీ కాళ్ళకు మొక్కుతాను" అంది. కుక్కలు వదలి పెట్టలేదు "ఆవులన్నీ మీవే కదూ?? మీకు వాటా కావాలి కదూ?" అంటూ అవి తరిమి తరిమి నక్క ఒళ్ళు హూనమయ్యేలా కరచి వదలి పెట్టాయి నక్క పరుగెత్తి పరుగెత్తి, గాయాలతో నిండిన శరీరంతోను, ప్రాణాలతోను బయట పడింది

పులికోసం నీలికొండలంతా గాలించింది నక్క. ఎక్కడా పులి కనిపించలేదు మరునాడు బంగారు తుపాకీతో రానున్నాడు గదా! . అతనికి అందుబాటులో ఉండకూడదని పులి కీకారణ్యంలోకి వెళ్ళి ఉంటుంది గావాలు— అనుకున్నది నక్క కీకారణ్యానికి బయలుదేరింది

సర్వమంగళం అడవిలో ఉన్న తన పాత గుహకే వెళ్ళింది తాను చంపి తెచ్చిన ఆవును తినడానికి సిద్ధమౌతుండగా టక్కుటమారం వచ్చింది.

"గురూ! మంచి వార్త తెచ్చాను!" అన్నది.

"ఏమిటీ?" అన్నది పులి

"ఇక్కడికి దగ్గర్లోనే— పెద్ద మర్రిచెట్టు ఉంది చూశారా?"

"ఊఁ!"

"అక్కడ కనిపించాడు—"

"కావలసి? బంగారం?"

"కాదు! ఎవడో వేటగాడు! సింహానికి కేవలం కొరతలేదు"

"ఆఁ! నిజంగానా?" అన్నది పులి సంతోషంతో

"పిచ్చిమొట్టా! కళ్లారా చూసి వస్తుంటేను!"

"అయితే యిక్కడే ఉండు! నిమిషంలో వచ్చేస్తా"

అంటూ పులి బయటకు పరుగుతీసింది.

టక్కుటమారానికి సంతోషంగా ఉన్నా, గుండె మాత్రం వేగంగా కొట్టుకోసాగింది. ఆవును సమీపించి, రొమ్ముల్లో చిన్న కంత చేసింది గుండె కాయను బయటికి లాగి గబగబ తినేసింది కొంత శ్రమపడితే మెదడు కూడ తినివేయవచ్చు క్షణాల మీద ఆపని పూర్తిచేసి, సర్వమంగళం తిరిగి వచ్చే లోపల తాను బయటపడాలి

క్షణంలో సర్వమంగళం రానే వచ్చింది. "ఏమిటోయ్ గుంటనక్కా! ఎక్కడా కనిపించలేదే?" అంది వింటూనే టక్కుటమారం గుండె దడదడ లాడిపోయింది "కనబడలేదా! నేను కళ్లారా చూశానే! గురూ! ఒకవేళ చిచ్చుకోతి అతన్ని హెచ్చరించిందేమో? అతడు పారిపోయి ఉండాలి, లేదా ఏ చెట్టుమీదైనా దాక్కొని ఉండాలి" అంది నక్క

"ఏడిశావులే!" అంటూ దాని దగ్గరికి వచ్చి కూర్చున్నది పులి

టక్కుటమారం భగవన్నామస్మరణ చేసుకుంటోంది

"ఆఁ! ఇదేమి విడ్డూరం! పరమాత్మ కనిపించడంలేదే?" - అన్న మాట విని టక్కుటమారం అదిరిపడింది

"కనిపించడంలేదా? ఏం ఉంటుంది? గురూ! తమరు స్నానం చేయగానే అదిరిపోయి, అక్కడే ఎక్కడో పడిపోయి ఉంటుంది. కానీ! అంతే జరిగిఉంటుంది!" అంది.

సర్వమంగళం కళ్లు చింతనిప్పుల్లా ఎర్రబడ్డాయి. తరువాత అది శాంతం వహించి, లేచి, గుహాద్వారానికి టక్కుటమారానికీ మధ్యలో నిలబడింది.

"శిష్యా! పరమాత్మ సందర్శనం లేనిదే ఎన్నడూ ఆహారం ముట్టుకుని ఎరుగనే! ఇప్పుడెలా?" అంది

"ఏమేమి ఎలా?" అంది నక్క నత్తి నత్తిగా

కొన్ని రోజులనుండీ సర్వమంగళానికి టక్కుటమారం పట్ల అనుమానం ప్రబలిపోతున్నది. అందుకు కారణాలు లేకపోలేదు ఆహారం సంపాదించటం యిప్పుడు పూర్తిగా తనవంతైతే— యిది తిని కూర్చుని మెక్కుడాకా మెక్కుతున్నది. దీనివలన తనకు ఏం ప్రయోజనమూ లేదు ఇక ప్రచారమంటావా— జంతువులు ఈ దుష్ప్రచారాలను నమ్మే రోజులు గతించిపోయాయి కనుక ఈ నక్క అవసరం తన కిక వద్దు ఇవన్నీ ఒక ఎత్తయితే ఈనాడు జరిగిన ద్రోహమే ఒక ఎత్తు! తనను మోసపుచ్చి, పరమాత్మను తనకు లేకుండా చేసింది. ఇది క్షమించరాని అపరాధం!

"ఎలా అంటే ఎలా శిష్యా? పరమాత్మ లేకపోతే పోయింది నువ్వే పరమాత్మ అనుకో! నేను జీవాత్మనో! జీవాత్మ పరమాత్మలో లీనమైనా పరమాత్మ జీవాత్మలో లీనమైనా ఒక్కటే! .. ఒకటీ, రెండూ, మూడూ అనే లోపుగా నిన్ను నీతో ఐక్యం చేసుకో లేకపోతే నిన్ను నాలో ఐక్యం చేసుకుంటాను" అన్నది సర్వమంగళం.

టక్కుటమారం బావురుమన్నది.

"ఒకటి!"

"నారాయణోయ్!"

"రెండూ!"

"దేవుడోయ్!"

"మూడూ!"

"చచ్చా"

టక్కుటమారానికి మళ్లీ తెల్లవారలేదు.

16

లోకానికి—తెల్లవారింది

ప్రయాణం నుంచి బంగారు తిరిగి వస్తున్నాడు పడవలసిన శ్రమలన్నీ పడి, లక్ష్యం నుంచి తుపాకీ సంపాదించుకోగలిగాడు తుపాకీ స్పర్శ తగలగానే వేయి ఏనుగుల బలం వచ్చినట్టయింది. అతడు ఉత్సాహంతో పడిపడిగా వస్తున్నాడు

అతడు ఆశ్చర్యపోయేటట్లు— తుపాకీ వేడిగా నిట్టూర్చింది ఆ నిట్టూర్పు అతని భుజాన్ని వెచ్చగా తగిలింది

"తుపాకీ! ఎందుకో విచారంగా ఉన్నావు. కారణం చెప్పవూ?" అని అడిగాడు బంగారు

"అయ్యో! మానవప్రాణాలకు తయారు చేయాలి? అతడు ఎన్ని మందికి పెట్టుకు తెంపటానికి ఉపయోగించుకుంటున్నారు వాళ్ళ కడుపుకు తావులేకుండా చేస్తున్నాడు. ఎన్ని భయకంపంగా ఉండాలని కాసిందడు అతడు అడవిలో ఉన్నట్టుల్లా ఉండాలి! అతని చేతిలో ఎన్ని క్రిమికీటకాలను! నాకు స్వేచ్ఛలేదు ఎక్కడుంది [illegible] చూసాను! ఇది ధర్మం, ఇది అధర్మం అని విచక్షణ చెయ్యగలిగే శక్తి నాకు లేదు. ఇప్పుడు నన్ను ఎవరు చేతబట్టుకున్నా వారికి బానిసను. ఎవరు ఏ పని చేస్తే అది చెయ్యాలి! ఏ కుందేలును కాల్చమంటావో, ఏ పావురాన్ని చంపమంటావో, ఏ జింకను హతమార్చమంటావో— అది తేలిగ్గా ఉంది. ఎవరు వేలు పెట్టినప్పుడంతా ఒక్క దెబ్బ నిట్టూర్పు వదిలి ఊరుకుంటాను. అంతకంటే ఏం చేయగలను?" అన్నది తుపాకీ.

బంగారు యిలా అన్నాడు:

"తుపాకీ! నువ్వు నాకు బానిసవు కావు నా నేస్తానివి! నీ స్వేచ్ఛకు నేను అడ్డురాను. అయితే— విద్యార్థి పథం చేరాలనేదే కదా నీ అభిమతం? నీతో నాకు ఏ అవసరం కూడ అంతగా రాదు! నీ సహకారంతో అధర్మం నశిస్తుంది ధర్మం ఉద్ధరించబడుతుంది ఈ లక్ష్యానికి సాధనంగా నిన్ను ఉపయోగిస్తాను"

తుపాకీ సంతోషించింది.

బంగారు— యింటికి సమీపిస్తుండగా అతని చెవుల్లో పడ్డ [illegible] గుర్రాల తోలిన [illegible] తెలిపాయి బంగారు రక్తం పొంగింది "పులి కాలం మూడింది!" అంటూ [illegible] గబగబ అడుగులు వేస్తూ [illegible] గద్దకట్టిన రక్తాన్ని [illegible] సర్వమంగళం [illegible] "ఇప్పుడేం చేయాలి?" అన్నాడు బంగారు.

"ఏముంది? సర్వమంగళాన్ని లేకుండాచేసి, అధర్మాన్ని లేకుండా చేయాలి! ఎదురులేరు!" [illegible] బంగారు తుపాకీతో అంటూ



బంగారు నడచినబాట

[illegible] రక్తపుజాడలు [illegible] పులిని వెదకుతూ ముందుకు పోగాడు. కుక్కలు వాసన పసిగడుతూ—ముందుకు ఉరికాయి. అరణ్య మంతా సందడితో, సంబరంతో నిండిపోయింది.

మార్గమధ్యంలో చిట్టికోతి ఎదురువచ్చింది. తుపాకీ భుజాన ఉంచి, బలరాముడిలా వస్తూ ఉన్న బంగారును చూసి, అది ఆనందంతో పొంగిపోయింది. "దగ్గరకు వచ్చేసినట్లే ! . . పులి గుహ ఇంక ఎంతో దూరంలేదు." అన్నదది.

గుహ దగ్గరికి రాగానే కుక్కలు ఆగిపోయి, బిగ్గరగా మొరగసాగాయి. బంగారు తుపాకీ బారుగా పెట్టి నిలబడ్డాడు. చిట్టికోతి గుహ [illegible] చెట్టుపైకెక్కి [illegible]. "[illegible] శిష్యులా ! బయటికి రండర్రోయ్ ! ఏంకోసం యముడు కబురంపాడు !" అంటూ కేక వేసింది. పులి లోపలినుండి గాండ్రుమన్నది.

"పులిరాజా ! బయటికిరా ! నేటితో నీ పాపం పండిపోయింది ! రా బయటికి !" అంటూ కొండలూ అడవులూ ప్రతిధ్వనించేటట్లు గర్జించాడు బంగారు.

పులి గాండ్రింపుతో గుహ దద్దరిల్లిపోయింది. పులి బయటికి వచ్చింది. "[illegible] బంగారూ ! వచ్చావా ? .... నీ నెత్తురు త్రాగాలని ఎంతో ఉబలాటంగా ఉన్నాను. ఆడపోయిన తీర్థం ఎదురైనట్లు నీవే వచ్చావు ... ఎంత అదృష్టం !" అంటూ వికటంగా నవ్వుతూ బంగారు మీదికి దూకబోయింది.

దుష్టమర్దని దామ్మంటూ [illegible].

పులి నాలుగు పల్టీలు కొట్టింది. తుపాకీ గుండు దాని ముంగాలి జబ్బలో దూసుకుపోయింది. చిట్టికోతి "దుష్టమర్దనికి జై !" అంది. బంగారు మళ్లీ తుపాకీ పైకెత్తాడు. పులి ఆలసించకుండా ముంగాళ్లు జోడించి నమస్కరించింది "బంగారూ! శరణు శరణు ! నన్ను క్షమించు ! నాకు ప్రాణభిక్ష పెట్టు ! నీ కాళ్లకు మ్రొక్కి వేడుకుంటున్నాను. రక్షించు !" అంటూ [illegible] ప్రాధేయపడింది.

"చంపు ! చంపు !" అంది చిట్టికోతి.

"దాని మాయమాటలు నమ్మకు ! చంపేయ్" అన్నాయి కుక్కలు.

"క్షమించాలి ! క్షమించాలి !" అంది పులి.

బంగారు [illegible] పులి క్షమాభిక్ష వేడుకొంటున్నది. శరణు అన్నవారిని [illegible] ధర్మంకాదు.

"[illegible] ! [illegible] నన్ను క్షమించి [illegible] [illegible] అంగీకరించాలి !"

"అవశ్యం !"

"[illegible] ! [illegible] [illegible] !"

"పరమాత్ముని సాక్షిగా !"


"[illegible] [illegible] క్షమించేది [illegible]"

[illegible]


కుక్కలు [illegible] పులిని వదిలిపెడితే [illegible] ఆహారాన్ని [illegible] అవి. దాన్ని [illegible] [illegible] ఆహారం [illegible]. కుక్కలు [illegible] పులి [illegible] పెట్టింది.

"[illegible] ఆహారాన్ని దేవుడే శిక్షించేశాడ్రోయ్ !" అనుకున్నాయి అవి.

(ఇంకావుంది)



హైహీల్సూ
- గరల్సూ!
- Jayadev -



నే చెప్పలా! వాటిని తొడుక్కోవద్దని?! —
— మనింటి గచ్చు నునుపని తెలీదూ?!





మీ అమ్మాయికి పాపం కాళ్ళు కావాండీ?!
అబ్బే! హైహీల్సు తొడుక్కుని నడవడం నేర్చుకుంటోంది! అంతే!





అబ్బ! ఆ పొట్టి గడపల ఇంట్లో ఒక్క క్షణం వుండను! వెంటనే ఇల్లు మార్చెయ్యండి!!



సీను: బజారు
భర్త: నువ్ బాలా పొట్టిగా ఉన్నావ్ సుశీ! రా హైహీల్స్ కొనిస్తా......!



కొన్నాక
భార్య: మీరు కూడా ఓ జత కొనుక్కోరాదుటండీ?!
భర్త: నోర్ముయ్!

— జయదేవ్ —



"పాపా! పక్కింటి వాళ్ళింటికి వెళ్ళి టైమెంతయిందో కనుక్కురామ్మా!" అన్నాడు ఆఫీసుకువెళ్ళే ప్రయత్నంలో ఉన్న కృష్ణ.

"ఒసేవ్, ఇన్నాళ్ళ కదిరేపంటి వ్యగ్రత్త. సొంత గడియారాన్ని ఒలా అగలేసుకొని ఉన్నా మాసినా ఆ ఇంటి వాళ్ళనీ ఈ ఇంటి వాళ్ళనీ టైమెంతయిందో కనుక్కోవడం ఒక అలవాటు అయిపోయింది"— రాధ గొంతు కొన్ని కరసం గానే ఉంది.

"కొంచెం టైమెంతయిందని అడిగితే ఏమైనా మునిగి పోతున్నట్టు! చెప్పినంత మాత్రాన వాళ్ళింట్లో బంగారు రాసులు తరిగిపోతాయా! ఈ ఆడవాళ్ళకి - ఇలాంటి చిన్న విషయాల్లోనే పట్టింపు. పొద్దుటే కాఫీపొడి అరువు తెచ్చుకోవడం నీకు మాత్రం సిగ్గుండదు!" వ్యంగ్యంగా అనుకో నట్లు పైకే అనేసాడు కృష్ణ.

"చెప్పిన వెంటనే ఇంట్లో సరుకులు వచ్చి పడుండా తెప్పిపెడితే ఎవర్నీ అడగక్కర్లేదు. పొద్దుటే కాఫీ అందందే ఎక్కడిచ్చి తేవాలో? పైగా ఎత్తి పొడుపొకటి!" రోషంగా అంది రాధ.

"దాన్ని అవేలా బజారు పాలుచేసింది నువ్వు కదూ! జనార్థనం గాడికి ఎవడిచ్చినట్టు? తీసుకువెళ్ళి రెండు నెల్లయింది. వాడి పత్తాలేడు" ఏదో తప్పునట్టు రాధనుద్దేశించి అన్నాడు కృష్ణ.

"అవును మరి. డ్రాయర్లో పడి కుళ్ళుతోంటే చూడలేక, అయిన్ని బాగుచేయించి పెట్టమని బతిమాలితే "సరే"నని తీసుకెళ్ళేడు. మీకే నిజంగా శ్రద్ధ ఉంటే వెళ్ళి తెచ్చుకోరాదూ? అయినే పట్టుకొచ్చి చేతికియ్యాలి కట్టిపెట్టి కూర్చోక పోతే, అది మన సొత్తే గదా, తెచ్చుకోడానికేం నామర్దా. ! ?"

"పుట్టింటి వస్తువని ఏం మమకారం... పెట్టాడులే మీ నాన్న ఇంతోటి బోడి వాచీని!"

చెప్పి పెడిచాడు.

"లేకపోతే ? ఆ మాత్రం దిక్కులేదుగా మనకి చూస్తున్నావుగా ఈ ఆరేళ్ళనుండి ఎన్నెన్ని కొని పారేస్తున్నారో ?" పుట్టింటి సన్నుందుకు త్రిప్పి కొట్టింది

"అయినా ఆలస్యం ఎలాగా అయింది పాపా ! నువ్వు పోయి ఆడుకోవమ్మా" అని, రాధ భుజం చుట్టూ చేతులువేసి తన వైపుకు లాక్కుంటూ "రాధీ ! ఏదో హాస్యానికంటే అంత కోపం అంటే ఎలాగా ? ఏదీ ఒక్క చిరునవ్వు ఈ దినుడి పాకెట్టులో పారెయ్యి లేకపోతే నాకేమీ తోచదు" అని లాలించబోయాడు

రాధ పట్టు విడిపించుకుంటూ "అపే పప్పి అవేయడం, తర్వాత ఈ నాటకం మీా సంగతి తెలియం దెవరికి వదలండి, అవతల హోటెడు పనుంది" అంది

"ఓస్ ! నీకేం పనుందో నాకు తెలుసు కాని, నీకు మాత్రం కోపం పోయిందంటే గాని వదలను" అన్నాడు ఇంకొంచెం గట్టిగా పట్టుకుంటూ

"బాబూ నా కేం కోపం లేదు మీరు ఆఫీసుకు వెళ్ళరా ఇవాళ ?"

"ఓ ! ఆ సంగతే మరచి పోయా దేవిగారి లాలనలో "ఒక్కసారి" "హో హో" "ఆ" ! "ఒక్కటంటే ఒక్కటి " "థ్యాంక్స్" పెదిమలు తుడుచుకుంటూ "ఛీ" ! "ఇంకా చిన్నతనం ఒదలలేదు ఆ వాచీ సంగతేదో మాత్రం కనుక్కోండి" సమయం చూసి మళ్ళీ అడిగింది

"రైట్ ! ఆలోచిద్దాం" అంటూ ఆఫీసుకు లేటయి పోయిందని గాభరాగా వెళ్ళిపోయాడు కృష్ణ.

కృష్ణ ఆఫీసులో అడుగు పెట్టేసరికి గడియారం "పదిన్నరయిందిరో !" అని ఒక గంట కొట్టి హెచ్చరించింది అలవాటు ప్రకారం కుడి ప్రక్కకు చూసాడు పదిహేను నిమిషాల క్రితమే అటెండెన్సు రిజిస్టరు మేనేజర్ గదిలోకి వెళ్ళి పోవడంతో హాసిటేబుల్ వెక్కిరించగా నవ్వులా కనపడింది బిక్కు బిక్కుమంటూ ఆఫీసరు గదిలోకి వెళ్ళేడు

"ఈ వేళేమిటి సంగతి ? నువ్వు చెప్పే అబద్ధాలు ఎన్నాళ్ళు నమ్మమంటావ్ ? నే నెంత డిసిప్లిన్ లైక్ చేస్తానో దాన్ని నువ్వు అంత వ్యతిరేకిస్తున్నట్లు కనపడుతోంది" పతిఒంగానే ఉంది ఆఫీసరు గొంతుక

"లేదుసార్ ! ఈ వేళ నిజం చెప్పేస్తున్నా నా వాచీ రిపేరు కిచ్చి రెండు నెలలయింది ఇంకా నా దగ్గిర కదిరాలేదు అందువలనే ఈ మధ్య ఆలస్య మవుతోంది మీా డిసిప్లిన్‌ను వ్యతిరేకించడం నా ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు" వినయంగానే జవాబిచ్చేడు

"నీ వాచీ రిపేరుకని ఏ స్విట్జర్లెండో వెళ్ళి ఉంటుంది అది వచ్చేదాకా మరో ఏర్పాటేదయినా చేసుకో మరి" అంటూ మళ్ళీ ఫైళ్ళ సముద్రంలో మునిగి పోయాడు

'రేపు తప్పకుండా నా వాచీ సంగతి తేల్చుకోవాలని' నిశ్చయించుకొని పనికుపక్రమించాడు

మర్నాడు శనివారం అవడం మూలాన్ని మధ్యాహ్నం ఆఫీసు నుంచి తిన్నగా జనార్ధనం ఇంటికి బయలుదేరాడు ముందు మూర్తి హోటల్లో చూసి మరీ ఇంటికి వెళ్లడం మంచిదనిపించింది వెళ్ళేసరికి హోటలంతా ఖాళీగానే ఉంది అప్పుడప్పుడు "పెసరెట్టొకటి !" "ఒక రవదోసె" ఇత్యాది హోటలు వేదాల ఘోష మాత్రం వినిపిస్తోంది "ఏ మూర్తీ !" ఏలా ఉంది బిజినెస్" అంటూ పల్కరించేడు

"ఓ మోస్తరుగా ఉంది రారా ఎన్నాళ్ళకెన్నాళ్ళకి దర్శనం ఏమి టి విశేషం ! ఇలా దయ చేసావు ?" అంటూ ఆహ్వానించేడు

"వెధవ గుమస్తా ఉద్యోగం కన్నా గాడిద బ్రతుకు మేలనుకో, ఇచ్చేది నాలుగు జీతంరాళ్ళు చేయించేది వెట్టి చాకిరీ నీ పనే నయం, హాయిగా స్వంత వ్యాపారం"

"ఇలా అనకులే, మీ కందులే నెలాఖరుకు ఇంటని, నికరంగా పొడుగుంది నాకు అలాగే గా, ఎన్ని గొడవలు ? మొన్ననీమధ్యనే నమ్మకంగా ఉంటున్నాడనుకొన్న సర్వరు కుర్రాడు వంద రూపాయలు పట్టుకొని చెక్కేసాడు ఈ కాలంలో మనుష్యులని నమ్మకూడదనుకో ఒది ఎరే ఏంతీసుకొంటావు"

"ఏం వద్దు" కాఫీ ఒకటి పట్టుకురమ్మని, వచ్చిన సర్వరుతో చెప్పి పంపించేడు మూర్తి

"జనార్ధనం ఇంటికని బయలు దేరాను ముందు ఇక్కడ ఉన్నాడేమో చూసి మరీ వెళదా మనుకున్నాను వాడు కనబడి చాల రోజులయింది"

ఇప్పుడు పూర్వం జనార్ధనం కాదులే వాడు చాల మారిపోయాడు బంగారంలాంటి ఆ సేల్సుమన్ ఉద్యోగం మానుకున్నాడా— తర్వాత ఉన్న కొంచెం డబ్బుతోనూ వ్యాపారంలోకి దిగేడు అందులో కూడ దెబ్బతిన్నాడు ఎక్కగా నికడలేని మనిషి, నా దగ్గిర పార్కరుపెన్ సరిగ్గా వ్రాయడం లేదంటే బాగు చేయించి తీసుకొస్తానని పట్టుకెళ్ళి అప్పుడే ఒకటిన్నర నెలలయింది మనిషి అయిపు లేడు మళ్ళీ అదే కాకుండా ఇంకా అప్పా లడపా ఇక్కడ తిన్న వాటికి బిల్లు కూడా బాకీ చెల్లించలేదు అడుగుదామంటే మనిషి కనిపించాలి గదా ! నీ దగ్గర కూడ ఏమైనా తీసుకున్నాడేమిటి కొంపదీసి ? వాడికీ మధ్య ఇదే వ్యాపారమని విన్నా" అని దీర్ఘం తీసాడు

"సుమారు రెండు నెలల క్రితమే వాడు మా ఇంటికి వస్తే బాగు చేయించి పెట్టమని మా ఆవిడ నా వాచీ ఇచ్చింది వాచీ లేకపోవడం మూలంగా ఎంత ఇబ్బందో నీకు తెలుసుగా ! ఇక వీడు రావడం లేదని, ఎన్ని పనులున్నా వెనుకకు నెట్టి నేనే బయలు దేరవలసి వచ్చింది నువ్వు చెప్పింది వింటే ఇంకా అనుమానం ఎక్కువ అవుతోంది సంగతేమిటో తెలుసుకుంటా" అంటూ అక్కడి నుంచి బయలు దేరాడు

వెళ్ళి కొట్టగానే సావిత్రి తలుపు తీసింది మనిషి పూర్వంకన్నా బాగా చిక్కింది మాసిన చీరా అదీ చూస్తుంటే ఇంటి పరిస్థితులు బాగాలేవని తెలుస్తోంది "అరే ! అన్నగారా ! ఎంత కాలానికి మా మీద దయ కల్గింది ఒక్కరే వచ్చారేం ? వదినగార్ని, పాపని తీసుకురాలేదా ! అలా వీధిలో నుంచుని పోయారేం లోపలికి రండి

"ఏమ్మా ! జనార్ధనం ఇంట్లో ఉన్నాడా ?"

"లేరండి ఇప్పుడే వచ్చేస్తారు మీరు లోపలికి వచ్చి కూర్చోండి" అని చాప పరిచింది. ఎక్కడ నుంచో మురళి వచ్చిపడ్డాడు "మావయ్యా ఈ మధ్య నువ్వు రావడం లేదేం ? ఏం తెచ్చావు నాకోసం ?" అంటూ గారం చేసాడు. "అయ్యో పాపం ఈ కుర్రాడి కోసం ఈసారి ఒక్క మిఠాయి పొట్లమైనా తేలేదే ఎప్పుడూ ఉత్తి చేతులతో ఇక్కడకు రాలేదే" అని మనస్సులో కొంచెం బాధ పడ్డాడు

"ఒరేయ్ మురళీ, మావయ్య ఎండలో వచ్చేరు మీాద పడి అలా అల్లరి చేయకు" అంటూ గదమాయించింది వాడు మొహం వేలాడేసుకొని పక్క ను న్న బొమ్మల దగ్గరకి పోయాడు

"అమ్మా— వీడు నా వాచీ బాగు చేయించాడా" ఆత్రుత ఉండ బట్టలేక అడిగేసాడు

"ఏం వాచీ అండీ ? నా కసలు ఆ సంగతేమీ తెలియదు అడుగో— ఆయనే వచ్చేసారు అడగండి" అంది మాసిన గడ్డంతో వస్తున్న జనార్ధనంని చూపిస్తూ

"ఏరాయ్— దారి తప్పివచ్చావండేం ! ఎక్కడా ఈ మధ్య దర్శనాల్లేవు—" జనార్ధనమే ముందు ప్రారంభించాడు

ఎక్కువ ఏమీ మాట్లాడకుండానే "ఆ వాచీ రిపేరు అయిందో లేదో కనుక్కుందామని వచ్చాను" అన్నాడు

"దుకాణంలో ఇచ్చి చాల రోజులయింది ఆ మధ్య ఎప్పుడో అడిగితే "రెగ్యులేట్" చేస్తున్నానన్నాడు"

"నెలల తరబడి రెగ్యులేషన్ ఏమిటిరా ? వాడి మొహం— పదు వెళ్ళి చూసివద్దాం"

"ఈ మధ్య సావిత్రికి జ్వరం ఆ గొడవా, ఈ గొడవల్లో పడి అక్కడికి వెళ్ళడం కుదరలేదు నీ దగ్గరకి రావడం జరగలేదు రెండు మూడు రోజులలో నేను తెచ్చి ఇస్తాన్లే"

మూర్తి చెప్పిన దానితో ఏర్పడిన అనుమానం జనార్ధనం మాటలతో ధృవపడి పోయింది కృష్ణ మనస్సులో ఇంక కోపం ఆపుకోలేక పోయాడు "నువ్వింత నీచుడి వని అనుకోలేదురా అలా మోసం చెయ్యడం ఎందుకు ? నీకు డబ్బు కావాలంటే తిన్నగా నన్నే అడగలేక పోయావా ? ఎలాగో అంటూ అలు పడి సర్దే ఏర్పాటు చేద్దును పూర్వం ఎన్నిసార్లు నీకు ఆ రకంగా సహాయం చెయ్యలేదు— అది మా అత్తవారు ఇచ్చిన వాచీ మా ఆవిడ ఎంతో బాధ పడుతోంది అది నా చేతిని లేదని"

హఠాత్తుగా కృష్ణ మాట్లాడ్డం తీరు చూసి సావిత్రి, జనార్ధనంలు బ్రాంతిపడి పోయారు కుర్రాడికి ఈ గొడవేమీ అర్ధమయినట్లు లేదు అదోలా వీళ్ల ముగ్గురిని చూస్తూ ఉండి పోయాడు.

"నువ్వు ఎక్కడ తాకట్టు పెట్టావో చెప్తే పోసి విడిపించుకుంటా— అగ్గైనా చెప్పు దయచేసి"

"ఛ ! అలాంటిదేమీ లేదురా రెండురోజుల్లో చేతిస్తానుగా— సావిత్రీ, వీడికి కొంచెం కాఫీ

55 వ పేజీ చూడండి



తన పాతికేళ్ల నౌకరు జీవితంలో అప్పన్న ఎప్పుడూ డ్యూటీ మరిచి పోలేదు. కాని ఆ రోజు నిజంగా గుర్తు రాలేదు. బాబుగారికి భోజనం చేసిన తర్వాత చుట్ట అందివ్వటం, దానికి నిప్పు తెచ్చి ఇవ్వటం— చుట్ట ఇచ్చి నిప్పు మరిచి పోయాడు.

బాబు 'పిలిచి అడిగి తెప్పించుకున్నాడు. అగ్గి ముట్టిస్తూ అన్నాడు. "నీకు పెద్దతనం వచ్చింది అప్పన్నా చెప్పినా వినవు ఇహ దానాకృష్ణా, అంటూ కాలం గడపమంటే !"

నిప్పు తిరిగి ఇచ్చేస్తూ మళ్ళీ అన్నాడు. "నీ జీవనానికి ఏర్పాటు చేశాగా ఇహ కాస్త హాయిగా ఉండరాదూ !

బాబు కోపం వచ్చి కాదు అన్నది. నిజంగానే అన్నాడు. బాబుకి అప్పన్న మీద గౌరవం, జాలి, అభిమానం అన్నీ ఉన్నయ్. ఆ విషయం అప్పన్నకికూడా తెలుసు.

అప్పన్న సమాధానం చెప్పలేదు. నిజంగా అప్పన్నకి పెద్దతనం వచ్చింది. కానీ ఆరోజు నిప్పు ఇవ్వటం మరచిపోయింది అందుకుకాదు. ఆయింటికి అప్పన్నకంటే ముందే వచ్చిన ముసలి గడియారం అప్పుడే దీనంగా కొట్టింది పన్నెండు దెబ్బలు. దేనివిూదో అప్పన్నకి స్పష్టంగా తెలుస్తున్నది. ఒక్కొక్క దెబ్బకి గుండె కుదించుకుపోతున్నది !

రోజూ ఎంతపని చేసినా తెమలని ప్రొద్దు ఆరోజు పరుగెత్తుతున్నది. రోజూ అసలు ఆ గడియారం కొట్టే దెబ్బలు వినబడనే వినబడవు. కాని ఆరోజు అంత త్వరగానే కొడుతున్నది. అప్పుడే పదకొండు దెబ్బలు కొట్టి అప్పన్న గుండెలు కుదుటబడకుండానే మళ్ళీ పన్నెండు కొట్టింది.

సగం పగలు అయిపోయింది. ఇక సగం పగలు, సగం రాత్రి ఉన్నయ్— తను ఏదో ఒకటి చెయ్యాలి త్వరగా ! ఉదయంనించి ఆలోచించినా తను ఏం చెయ్యాలి అనేది నిర్ణయించలేకపోయాడు.

బాబుకి చెబితే !!!

తను ఏమని చెప్పగలడు ? ఎల్లా చెప్పగలడు ?... ధైర్యంచేసి చెబుతాడు. చెబితే ... బాబు ఆవేశంతో ఉపేసి అబ్బిగాణ్ణి .....

అప్పన్నకి తన ఎదుట వసారాలో ఉన్న స్తంభం దానికి బాబు క్రిందటి మాటు బైరాగిని కట్టేసి కొట్టటం కనిపించాయి. బైరాగి ఒళ్ళు చిటులు వారుతున్నది. రక్తం చిమ్ముతున్నది. అప్పటికీ బాబు మానలేదు. బాబు తోలు కొరడా చివర మళ్ళీ ఛట్ అన్నది ....

బైరాగి స్థానంలో అబ్బిగాడు .... అబ్బిగాడి ఒంటినించి రక్తం కారుతున్నది. అబ్బిగాడు మెలి తిరిగి పోతున్నాడు. బాబు కొరడా మళ్ళీ ఛట్ మన్నది. అప్పన్న మనస్సు సుళ్ళు తిరిగిపోతున్నది.

తను బాబుకి చెప్పలేడు. చెప్పలేడు. అందుకే వాడికి చెప్పి చూశాడు. ఆ పిల్లకీ చెప్పాడు.

అసలు మొట్టమొదట చూసినప్పుడు నమ్మలేకపోయాడు. తన కొడుకు మెడమీదగా తన చెయ్యి త్రిప్పి వాడిమీద ఒరగబడి ఉన్న పిల్ల బాబుగారి కూతురేనని నిజంగా గుర్తుపట్టనే లేకపోయాడు. చిన్నప్పటినించీ తనకి ఎరుకలో ఉన్న పిల్లనే గుర్తుపట్టలేక పోయాడు.

తన్ను చూసి చప్పున వెళ్ళిపోయింది.

ఎన్నాళ్లనుంచి సాగుతుందో ! కొడుకుని మందలించాడు.

తక్కువ కులంలో పుట్టినవాడు సరేసరి. పెద్దయింట్లో పుట్టిన ఆ పిల్లకేం పోయే బుద్ధులు. కొడుకుని గట్టిగానే కోప్పడ్డాడు. అప్పుడే మొదటిసారి తెలిసింది. ఆ వేధన ఆ తల్లిబాలు. మర్నాడు అబ్బిలు కాలేజీకి వెళ్ళిపోయాడు.

ఎన్నాళ్లనించి సాగుతుందో, ఎంతవరకు వచ్చిందోనని చాలా భయమేసింది. ఇతర్ల విషయాలు ఆసక్తిగా పట్టించుకొని, విని ప్రచారంచేసే రత్తినీ, సత్తిగాణ్ణీ గూడా తరచి చూశాడు. వాళ్ళు యితర్లతో మాట్లాడేటప్పుడు గూడా పొంచి విన్నాడు. ఏమీ అనుమానం తగల్లేదు. అప్పన్న ప్రాణం కుదుటపడింది.

అసలు అప్పుడే బాబుని హెచ్చరిద్దామను కున్నాడు. కాని, బాబుకి సలహాలు వినే అలవాటు, నిగతావాళ్లకి చెప్పే అలవాటు లేదు.

అయినా తను బాబు పరిస్థితి చూస్తూనే ఉన్నాడు. బాబు ఆ పిల్లకి పెళ్ళి చెయ్యలేక కుమిలి పోతున్నాడు. మొఖాసా సర్కారు ఎప్పుడో లాగేసుకుంది. అప్పటికే నెయ్యలేని అప్పులు. ఉన్న ఆస్తి హారతి కర్పూరంలా హరించిపోతున్నది. అయినా ఆట్టహాసానికి తక్కువలేదు. ఎవ్వరికీ ఏ లోపమూ రాకూడదు. ఆదాయానికే లోపం వచ్చింది.

తక్కువ అంతస్థుల్లో వాళ్ళకి పిల్ల నివ్వలేడు. పెద్ద అంతస్థులవాళ్లతో తూగలేడు. అందుకే ఆపిల్ల ఇంకా అల్లాగే ఉంది.

చదువుకున్నవాళ్ళు సరిదిద్దుకుంటారనుకున్నాడు గాని మళ్ళీ శలవులకి వాడు వచ్చినప్పుడు మళ్ళీ మొదలైంది. తను మెలకువగానే ఉన్నాడు. అందుకే శలవులకి వచ్చిన అబ్బిల్ని శలవులు కాకుండానే పంపించేశాడు. దబ్బేచేటప్పుడు బాబు అడిగాడు. తను ఏదో చెప్పాడు. ఎల్లా చెబుతాడు ! ఏమని చెబుతాడు... ఇక పరీక్ష లయ్యేదాకా రావద్దని

[illegible] పంపాడు. విలులేదని గట్టిగానే చెప్పి పంపాడు.

కాని శెలవులు పూర్తి, అవకుండానే — వెళ్ళిన అబ్బులు పరీక్షలు పూర్తి కాకుండానే తిరిగి వచ్చేశాడు

తన అనుమానం బుజమైంది. మళ్ళీ మొదలు ఈసారి చెయ్యి చేసుకున్నాడు. మొదటిసారిగా ! వాడేమీ మాట్లాడలేదు

ఆ చాలు ఎక్కడికి పోతుంది. తను వింత చేస్తేనేం !

క్రితం రోజంతా అప్పన్నకి భయంగానే ఉంది. [illegible] విషూవేసి ఉంచాడు

తను [illegible] అల్లా చేతికందని పెల్లలు ఏ అవూయిత్యమైనా చేసుకుంటారట. అప్పుడూ ఎవ్వరూ ఏమీ చెయ్యలేరట.

తను విషూవేసిన సంగతి వాళ్ళకి తెలిసుందో లేక తెలిసే కూడబలుక్కుంటున్నారో, ఆ తెల్లవారు ఝూమున స్పష్టంగా విన్నాడు

అనుకున్నంతపనీ చేస్తున్నారు. ఆ రాత్రికే ప్రయాణం. అప్పటికే సగం పగలు గడిచి

మనస్వి

పోయిందిగా అంటూనా అప్పన్న ఏమీ నిర్ణయం చెయ్యలేదు.

బాబుగారికి చెప్పలేదు బాబు తెలంగాణా దొర. ఆ దొరల పద్ధతి తనకు పాతికేళ్ళుగా తెలుసు

మళ్ళీ ఒక్కసారి మెదిలింది అబ్బులు స్తంభానికి కట్టేసి ఉన్నాడు వాని ఒళ్ళంతా కందిపోయింది. చర్మం పగిలి నెత్తురు చారికలు అయింది వాడి కళ్ళు దీనంగా ఉన్నాయ్ బాబుగారి హంటరు ఛట్ మంటున్నది అబ్బులు మెలితిరిగిపోతున్నాడు

అప్పన్న ఇక ఆలోచించలేక పోతున్నాడు

తను ఏం చెయ్యాలి ? పూరుకుంటాడా ? తనవే అంటారు. అంతా అంటారు చివరికి బాబు గూడా అంటాడు. లాలూచీపడ్డాడని తెలిసే పూరుకున్నాడని—కావాలనే చేయిస్తున్నాడని — ఆస్తి అంతా కాజెయ్యటానికి పూనుకున్నాడని

ఆ మాటలే మళ్ళీ చెవుల్లోకి వచ్చినయ్ పాతికేళ్ళ గతంలోనించి వస్తున్నయ్ చెవుల్లు బ్రద్దల్ల

కొడుతున్నయి—లాలూచీ పడ్డాడు తెలిసే పూరుకున్నాడు. కావాలనే చేయిస్తున్నాడు నాగులు పెళ్ళాం చేతులు తిప్పుతూ అంటున్నది

*   *   *

ఆరోజు ఇంకా తనకు గుర్తు ఉంది. మరచిపోయామనుకున్నది పచ్చిగా, అప్పుడే జరిగినట్లు గుర్తు వస్తున్నది అసలు మరిచిపోనేలేదని పిస్తున్నది

తను క్రిందటిరోజు పూరు వెళ్ళి ఆ ఉదయం చాలా పొద్దున్నే తిరిగి వస్తున్నాడు దూరాన్నించే తన యింటిముందు జనం గుమికూడటం చూసి త్వరత్వరగా వచ్చాడు ఒబ్బిగాడి కేమన్నా అయిం దేమోనని మళ్ళీ వాడికి అప్పటికే రెండుసార్లు చిన్న బిడ్డ నొప్పి వచ్చింది

త్వరలోనే అంతా అర్థమైంది పదిమందీ చుట్టూ ఉన్నారు మధ్యగా తన పెళ్ళామూ, ఆ నాగులుగాడూ తల వంచుకొని నించుని ఉన్నారు. నాగులు పెళ్ళాం పెద్ద పెద్ద కేకలు వేస్తున్నది. తన మొగుణ్ణి, వాడు తీసుకొచ్చే డబ్బుని కావాలనే గుంజుకుంటున్నదట

దగ్గరగా వచ్చిన తన ముఖంచూసి మరీ అన్నది తన ముఖంమీద చేతులు త్రిప్పుతూ అంతా తెలిసే పూరుకుంటున్నాడటతను కావాలనే చేయిస్తున్నాడట సిగ్గులేకపోతే సరి

మళ్ళీ రెట్టిస్తూ అదే మాటలు అంటున్నది అంతా తెలిసే పూరుకుంటున్నాడు కావాలనే చేయిస్తున్నాడు నా మొగుడు తెచ్చే డబ్బు గుంజుకోటానికి సిగ్గులేకపోతేసరి

అప్పన్నకి ప్రపంచం కనబడటంలేదు చుట్టూ ఉన్న మనుషులు తన తల ఎత్తుకోవటానికి వీలు లేకుండా కోట కట్టారు తను భూమిలోకి క్రుంగిపోతున్నాడు నాగులు పెళ్ళాం గొంతు [illegible]

[illegible] పెద్ద, దాన్ని గిదమాయిస్తున్నాడు తన దగ్గరగా వచ్చి చెప్తోంది [illegible] దాన్ని గూడా [illegible]

[illegible] గిదమాయిస్తున్నాడు

[illegible] ఇంకా కృంగిపోతున్నాడు కాని భూమి పగిలి [illegible] ఒక్క సీతాదేవికే [illegible] కాదంది

[illegible] దాన్ని తను [illegible] అంటారు [illegible] చేస్తారు తను [illegible] అంతా తెలిసే ఊరు కుంటున్నాడు [illegible] !!!

[illegible] క్రింది భూమి పగిలి లోపలికి పోవటానికి [illegible], ఎదురుగా దోవ యిచ్చింది [illegible] ఆ దోవ [illegible]

ఎండ ఎర్రగా కాలుతున్నా తను ఎక్క [illegible] తెలియటం [illegible] నడిచాడో తెలియదు ఎక్కడనించి, ఆ జనంలోనించి, నిందల [illegible] బైటికి అడుగులు వేస్తుంటే కాళ్ళకు చుట్టుకున్న అబ్బుల్ని తీసి ఒంకవేసుకున్నాడన్న [illegible] తెలియదు ఏదిక్కుగా నడిచాడో బాగా [illegible]

[illegible] పరుమంతా ఎండిపోయి, ఎక్కడికి పోవాలో తెలియకుండా, ఆ ఎర్రని ఎండలో, కాలే యిసుక మధ్యగా పారుతున్న ఆ ఎండిపోయిన వాగు



"మీకు విశ్రాంతి అవసరం. ఆఫీసుకి పోగూడదమా?..."

గట్టిన కూలబడ్డాడు

అప్పుడే బాబుగారితో పరిచయం. బాబు మోటారుసైకిలు కొన్న రోజులు మోటారు సైకిలు మోజులో ఎంతదూరమైనా మోటారు సైకిలుమీదనే ప్రయాణంచేసే రోజులు పల్లెటూళ్లవైపు మోటారుసైకిలు వింతగా చూసే రోజులు

దోవతప్పిన బాబు, గాడి తప్పిన తను కనిపించే టప్పటికి దూరాన కనిపించే వూరును గురించి తను వెళ్లవలసిన వూరును గురించి అడిగాడు ఆ ఎండాకాలంలో చుట్టుప్రక్కల ఎక్కడా మనిషి పురుగు లేదు

సమాధానంగా తను ఏడ్చాడు ఎందుకు ఏడ్చాడో తనకు యిప్పటికీ తెలియదు మనిషి కనబడేటప్పటికి ఏడుపొచ్చింది

కొబ్బరిపుల్లలా ఎండుకుపోయిన అబ్బిగాడు చచ్చిన బల్లిపిల్లలా తన చంకన అంటుకొని ఉండిపోయాడు అన్ని గంటలూ కుయ్యిమనలేదు గొంతెండుకుపోయింది

బాబు తన నీళ్ల డబ్బాలోనించి నీళ్లు పోశాడు

తను ఏదో పరిగ్గా తెలియకుండానే అర్థం కాకుండానే అడిగాడు

"మీరు చెప్పండి బాబూ ఎవరన్నా తెలిసి వూరుకుంటారా? కావాలనే చేస్తారా? ఎంత అవసరమైనా చేయిస్తాడా బాబూ మీరు చెప్పండి" తను పసిపిల్లాడిలా ఏడ్చాడు

అప్పుడు బాబు ఏమన్నాడో తనకి యిప్పటికీ పూర్తిగా గుర్తులేదు కాని బాబు అంటారు అప్పుడప్పుడు "ఆ పిచ్చి ఎప్పుడూ మరిచిపోలేనురా అప్పన్నా" అది పాతికేళ్ల క్రితం సంగతి

బాబు తనకు జీవితం యిచ్చాడు తను బీదవాడైనా అలగా జాతికాదు ఆ బింకమొకటి తన పరువు తీసిందిగాని బాబుకి తన గౌరవం తెలుసు

పొలం యిస్తాను వ్యవసాయం చేసుకోమన్నాడు కాని, తనే వద్దన్నాడు పెళ్ళాం చచ్చిపోయిందని చెప్పుకున్నాడు తనని మళ్లీ పెళ్ళి చేసుకోమన్నాడు కాని తనే వద్దనుకొని మానేశాడు తనకి ఆడవాళ్లమీద నమ్మకం పోయింది

తను అబ్బిగాడికోసం బ్రతుకుతున్నాడు బాబు కోసం బ్రతుకుతున్నాడు బాబు తనకి ధైర్యం యిచ్చాడు తనకి జీవితం యిచ్చాడు తను అబ్బిగాణ్ణి చూసుకొని ఉత్సాహం తెచ్చుకున్నాడు బాబు తనకి ఒక పాక వేయించి పెట్టాడు బాబు అబ్బిగాణ్ణి చదివించాడు తను ఎందుకులే బాబూ అన్నాడు కాని బాబుకి అబ్బిగాడిమీద గూడా దయ. వాని తెలివితేటలు చూసి ఉత్సాహం

తనకు చాలా సంతోషం అయింది బాబు తనకి కొంత పొలం గూడా యిచ్చాడు ఆర్కారు వెం భూమి లాక్కున్నప్పుడు బాబుగారి పేరు మరిచిపోలే నమ్ముకున్నాడు బాబుకి తను గౌరవంగా బ్రతకాలని ఉద్దేశ్యం బాబుకి తన గౌరవం సంగతి తెలుసు

బాబు తన కోసం, అబ్బిగాడి కోసం చాలా చేశాడు కాని, చివరికి వాడేం చేశాడు ఏం చెయ్యటానికి పూనుకున్నాడు!

బాబు వాణ్ణి పీహ్యూసి ప్రతికిరిచిన్నప్పుడూ చదివించినప్పుడూ తనకి బాగానే అనిపించింది కాని, యిప్పుడు, వాడు అప్పుడే పీహ్యూ, ఉద్యోగం లేక మూడి వచ్చినా బాగుండేది అనిపించింది

అసలు చదువుకోకపోయినా ఇంత పిచ్చి బుద్ధి పుట్టకపోను చదువు వచ్చిన ఇంత నీచానికి లాగుతుందా అనుకున్నాడు ఎంత చదువుకున్నా ఆ గుడిసెలోదని కొడుకు ఆ బుద్ధులు ఎక్కడికి పోతాయి తను ఎంత చేస్తేనేం!

పగలంతా ఆలోచించినా ఇప్పటికీ ఏమీ పాలుపోలేదు మధ్యాహ్నం దాటిపోతున్నది ఏదో అంతా ముగించుకొన్న అప్పన్న, తను చెయ్యవలసి దాన్ని నిశ్చయం తీసేసుకున్నట్టు చివరగా పాకకు వెళ్ళాడు

తలుపు దగ్గరగా వేసుంది అబ్బులు నిద్ర పోతున్నాడు ప్రక్కనే విస్కీ పెట్టి ఉంది

అంతా బస్తీ అలవాట్లు నిద్రలేచి కాఫీ త్రాగుతాడు తనే వాణ్ణి అలా తయారుచేశాడు! తనే కాకి కాచి విస్కీలు పోసి ఉంచుతాడు బాబు వాణ్ణి అలా బ్రతకటానికి అవకాశం కల్పించాడు చివరికి వాడేం చేస్తున్నాడు?

తిన్నయింటి వాసాలు లెక్కపెడుతున్నాడు!

విస్కీ అక్కడనుంచి తీసి, కిటికీ దగ్గరగా ఉంచుని అప్పన్న, తను దాచిపెట్టిన గిన్నెలో విషం పోసి ధైర్యంగా బుడ్డిలో కలిపాడు వెధవ — ఇలాంటి బుద్ధి లేకపోతే అసలు పుట్టకపోతేనేం! పుట్టినా చచ్చిపోతేనేం!

విస్కీ యథాస్థానంలో పెట్టేసి అప్పన్న తిరిగి గుమ్మం దగ్గరికి వచ్చాడు

తనకు ఎవ్వరూ లేరు! తను ఏకాకి! తన కెవ్వరూ అక్కరలేదు. గౌరవం, తన వంశ

ఇంటింటి పద్యాలు

ఆరుద్ర

నేరము - శిక్ష

చిన్నపిల్లలు వచ్చేలా కొట్టుకొంటే చేరస్థుడి కోసం దర్యాప్తులు
చెయ్యకూడదు నాన్నగారిలాంటి శుద్ధాత్ములు
తీసుకోకూడదు రైతు చేసిన పాళ్ళ వాంగ్మూలం
తీరా రెండో పైడు వింటే అది అసంపూర్ణం
కుటుంబ కోర్టులో బోనెక్కిన ముద్దాయి
కొద్దిగా అవుతాడు గడుగ్గాయి లేదా బడుద్ధాయి
చిన్నవాడే నన్ను కొట్టాడన్నా ఫిర్యాదీ
నాన్నగారి దృష్టిలో కోలెడంత మర్యాదీ
ఇద్దరికీ వడ్డించాలి చెరో రెండు లెంపకాయలు
అర్థానివల్ల మీ న్యాయం మూడు పువ్వులూ ఆరుకాయలు
అప్పును మీకు నిజానికి లేదు ఏ ఒక్కరిపై కక్ష
ఆలిండియా లా రిపోర్టుల్లో ప్రకటించతగ్గది శిక్ష
పతియొక్క సహధర్మచారిణి భారతనారి
భర్త జడ్జీ అయితే భార్యేప్పుడూ జ్యూరీ
మొగుడు అములు జరపగానే తీర్పు
మొదలు పెడుతుంది ఆమె తనయొక్క తీర్పు
ఆవిడ గారవుతుంది అమాంతంగా హైకోర్టు
ఆయనగారి కుండదు ఏ పెద్దరిక సపోర్టు
ఆవిడగారు తినదు ఆ పూట భోజనం
అన్నిననుసరిస్తుంది పిల్లాది పరిజనం
ఆయనగారు ఇంటికి కొస్తాడు మర్నాటి రాత్రి
ఆప్యాయంగా నవ్వుతుంది అన్నీ మరిచినట్టు అభినేత్రి
పిల్లల్ని కొట్టినందు కాయన తెస్తాడు బొమ్మలు
మళ్లీ మొదలవుతాయి వాటికోసం దొమ్ములు. 

గౌరవం నాశనం చేసేవాళ్ళు ఎవ్వరూ ఉక్కర్లేదు. తన వంతు [illegible] లేవలేవేం, ఆ కాలంలోంతో ఉండే కంటే [illegible], తనవాళ్ళు, కూటి [illegible] అయినా [illegible] కాదు.

అప్పన్న చాలా [illegible] గట్టి చేసుకుంటున్నాడు. [illegible] ముఖం [illegible] చూడలేడు వాడు [illegible] తిరిగి పడుకున్నాడు. అప్పన్న తిరిగి [illegible] ఒయటపడేటప్పటికే [illegible] వెలికింలా [illegible] కున్నాడు.

[illegible] అని చూడ [illegible] పోయాడు వాడి [illegible] ఇంకా [illegible] చారుతోటి [illegible] వాడి ముఖం పెద్ద చాలా వికృతంగా [illegible]

అప్పన్న [illegible] గానే ఆ వికృతంగా ఉన్న నవ్వులు పెద్దవైపోయి ముఖమంతా ఆవరించి ముఖమంతా [illegible] పోయింది [illegible] వికృతంగా తయారవుతున్నది. వాడి [illegible] కళ్ళు పోతున్నది తన [illegible] ఎషంతో వాడి ప్రాణం పోలేక, పోలేక కొట్టుకుంటున్నది. వాడు [illegible] కట్టుకుంటున్నాడు. పళ్ళు తెలబడి పోతున్నాయి [illegible]

అప్పన్న ఇక [illegible] ఒక్క ఉదుటున చేతులోని [illegible] బైటికి వచ్చేశాడు.

[illegible] వారెం, [illegible] ఎండలో తిరిగి, తిరిగి అప్పన్న [illegible] ఆగా పనిచేస్తూనే ఉన్నాడు.

అప్పన్న [illegible] ఎవ్వరూ [illegible] అయినా అప్పన్న ఎప్పుడూ ఆలస్యం చెయ్యడు.

ఆ [illegible] కాస్తా గూడా అప్పన్నకి తెలియకుండానే అయిపోయింది. [illegible] దీపాలు పెట్టారు. అప్పన్న యాంత్రికంగా పనిచేసుకు పోతున్నాడు.

మనస్వి

బాబుకి ఆశ్చర్యం వేసింది. ఆరోజు బాబు అప్పన్న [illegible] మళ్ళీ గుర్తుచేశాడు. బాబు [illegible] రేడియో మైకు పందిట్లో పెట్టి, అప్పన్న రేడియో స్విచ్చి వేస్తాడు. బ్యాటరీతో పని చేసే ఆ పల్లెటూళ్ళో, ప్రజలు మైకు దగ్గరికి వచ్చి రేడియో వింటూ ఉంటారు.

బాబుగారు, ఎత్తు అరుగుమీద పడక కుర్చీలో పడుకుని వాళ్ళతో రేడియో సంగతులు చర్చిస్తూ ఉంటారు. అక్కడికి [illegible] ఎవరూ రారు. బాబుగారి వయస్సులోపటు [illegible] ముసలివాళ్ళే వస్తారు.

మైకు బైటపెట్టిన అప్పన్న రేడియో స్విచ్చి వెయ్యటం మరిచిపోయాడు. [illegible] సాయంత్రం పడుకున్న పడకకుర్చీలో నించి లేవటం బద్ధకం వేస్తే, బాబుగారు [illegible] మీటరు సరిచేసి ఉంచుతారు ప్రాంతీయ వార్తల కోసం.

పొద్దుగూకింది. తను త్వరగా ఏదో చెయ్యాలి. అయినా అప్పన్నకి ఏం చెయ్యాలో తెలియటంలేదు. తన మనస్సులో విషయం ఎవ్వరితోటి చెప్పేదికాదు. గుట్టుగా ఉండవలసిన ఆ విషయం [illegible] కాదు.

అప్పన్నకి ఆరోజు మతిమరపు రావటం రెండో సారి. ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడూ [illegible] కాలేదు. అదే బాబుకి ఆశ్చర్యంగా ఉంది.

రేడియో దగ్గర జనం ఎక్కువవుతుంది. [illegible] కాలేదు. ఇంకా రేడియోలోనించి ప్రాంతీయ వార్తలు వినవస్తున్నాయి. అప్పన్నకి [illegible] [illegible] కేకలే వినిపిస్తున్నాయి.

తెలిసే [illegible] చేస్తున్నాడు. అప్పన్న చెవులు రింగుమంటు [illegible] బాబుగారి గొంతు వినిపిస్తున్నది.

అయినా అప్పన్న యాంత్రికంగా పనిచేసుకు పోతున్నాడు. అప్పన్న బాబు [illegible] ఆఖరు [illegible] [illegible] చేసే పని [illegible] మంచినీళ్ళు తెస్తాడు. అప్పన్న [illegible] సారి [illegible] మరిచిపోలేదు. [illegible] చేసే పని మానిసి మంచినీళ్ళు తెచ్చాడు.

[illegible] కొంత మార్పు గమనించి ఏమిటో కారణం అని అడుగుదామనుకున్న బాబుకి, అప్పన్నలో మార్పుకంటె, ఇంకా ఆశ్చర్యకరమైన విషయంలో అప్పన్నని అడగటం మరచిపోయాడు.

విశేషం, ఆశ్చర్యంగా వింటున్న బాబు, అప్పన్న తీసుకొచ్చిన మంచినీళ్ళ చెంబు [illegible] కుంటూ అన్నాడు:

"ఎప్పుడైనా విన్నామట్రా ఏమిట్రా ఈ [illegible] లేని విషయాలు. తమ ఇంటికి [illegible] పెట్టుకుంటున్నారట కొందరు బెజవాడలో."

బాబు మంచినీళ్ళు త్రాగుతున్నాడు. అప్పన్న ఈసారి ధ్యానంతోటే విన్నాడు. అప్పన్న సమాధానం చెప్పడు. బాబు సమాధానం ఆశించేడు. ఇంకా ఎవరూ రాకపోవడంతో, తనకు ఆశ్చర్యం వేసే విషయాలు, ఉండబట్టలేక ఎదటివాళ్ళతో అన్నట్టు గానే అన్నాడు బాబు. అప్పన్న [illegible] తీసుకొని వెళ్ళిపోయాడు.

[illegible] జరిగిపోతున్నది. రేడియో [illegible] అలాగే ఉన్నది. అప్పన్నకి నాగులు పెళ్ళాం మాటలు రేడియోలో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఏమి చెయ్యాలనే విషయం ఇంకా నిర్ణయించుకోలేదు. [illegible] జరిగిపోతున్నది. అప్పన్న యాంత్రికంగా పనిచేసుక పోతూనే ఉన్నాడు.

* * *

రాత్రి ఎంతో పొద్దుపోయి ఉండదు. త్వరగా పడుకునే అలవాటు ఉన్న పల్లెటూళ్ళో, ఎక్కువ పొద్దుపోయినట్లే ఉంది.

గుప్పుమని లేచిన మంటలు కంటబడటం తోటే, హడావుడిగా వేసే కేకలు వినబడటం తోటే అప్పుడే పట్టిన నిద్రలోనించి బద్ధకంగా లేచి చాలామంది పరుగెత్తారు. మంటలు కనబడ్డ వేపుక.

దేవిడీ అని అనిపించగా కొందరు, [illegible] కాదనలేని [illegible] [illegible] అయిష్టం ఉన్నవాళ్ళు వాళ్ళ వాళ్ళ అవమాన కృత్యాలకీ, అత్యాచారాలకీ గురి అయినవాళ్ళు, అవ [illegible]

మనుషులు త్వరగానే ఎరుగెత్తినా మంటలు ఆర్పటానికి పూనుకునేటప్పటికి ఆలస్యమే అయింది. దొరగారి దేవిడీలో అప్పన్నకోసం వేసిన పాకలాంటి [illegible], బావికి దూరంగానే ఉంది.

మంటలు రెచ్చిపోతున్నాయి. దొరగారి దేవిడీ అంటే కదిలిరానివాళ్ళంతా అప్పన్న పాకంటే పరుగెత్తుకొచ్చారు. తలుపు తన్ని లోపలికి ప్రవేశిద్దా [illegible] ప్రయత్నించేసి [illegible] వెంటనే [illegible] [illegible] గడియ [illegible] వేసి ఉందో [illegible] గమనించలేదు కూడా. గమనించినా ఒకరిద్దరికి ఆలోచించే వ్యవధానం లేదు.

అప్పటికే మంటలు [illegible] ఉగ్రం చేశాయి. [illegible] ప్రవేశించినవాళ్ళకి అప్పన్న లేకుండా, కొడుకు [illegible] ఒక్కడే ఉండటం ఆశ్చర్యం కలిగించింది. బైట అంత మంటలు మండుతున్నా [illegible] ఎందుకు లేచి కేకలు పెట్టలేదో గూడా [illegible] ఎవ్వరికీ తట్టలేదు. వాళ్ళు అప్పన్న కోసం [illegible] లోపల [illegible] ఎవరైనా ఉన్నాడేమోనని.

కాని నిజంగా, రేడియో గదిముందు [illegible] ఉన్న అప్పన్న వెర్రిగా గంటుకోవటం చూసినవాళ్ళుగాని, ఆవేశంగా అతని నోట్లోనించి వస్తున్న 'నేను [illegible] బాబూ, [illegible] బాబూ కావాలని చేయిస్తినా బాబూ' అనే మాటలు విన్నవాళ్ళుగాని, విన్నా ఆ మాటల అర్థం తెలిసినవాళ్ళుగాని ఎవ్వరూ లేరు. ★

చిత్రలహరి

దొరికితే దొంగలు

'నీ దగ్గర మనుషులు మాయమయ్యే మందేదో ఉందట!' అన్నారు ముగ్గురు మనుషులు మింగేసేలా—ఎదురుగావున్న పండితుణ్ణి చూస్తూ.

వారు ముగ్గురూ సంఘంలో పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారు. ఒకరు డాక్టరు, మరొకరు వ్యాపారస్తుడు, ఇంకొకరు ఎడ్వొకేట్. వారిని నిశితంగా పరిశీలించి, 'ఉంటే?' అన్నాడాయన.

'మాకు కావాలి! దానివల్ల కోట్లకొద్దీ డబ్బు సంపాయిస్తాం. అందులో కొన్ని లక్షలు నీకు ఇస్తాము.'

వాళ్ళ నిజ స్వరూపాలు అర్థమైనవి. అసహ్యం వేసింది ఆయనకు. "మీలాంటి సంఘ ద్రోహులకు చెప్పను!" అన్నాడు గంభీరంగా.

"చెప్పకపోతే నిన్నూ నీ కూతుళ్ళనూ సర్వనాశనం చేస్తాం" వారి నోటివెంట మాటలు కర్కశంగా వస్తున్నవి. చూపుల్లో క్రోధం వ్యక్తం అవుతున్నది.

పండితునికి ఇద్దరు కుమార్తెలు. అందులో చిన్నది ఆయన ప్రక్కనే ఉన్నది.

"మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. మీ బెదిరింపులకు నేను లొంగను!" ఆయన సమాధానాలు వారికి చిరాకు కలిగించినవి. వారిలో ఒకరు హూంకరించి వయసు వచ్చిన ఆ పిల్ల రెక్క పట్టుకుని చటుక్కున ముందుకు లాగాడు. మరొకరు ఆమె కాళ్ళు చేతులు కట్టి పారేసి మోపోస యాసిడ్‌పోసి భుజంమీద వేసుకున్నాడు. మరొకరు "మూశాపుగా మా చర్యలు ఎంత తీవ్రంగా క్విక్‌గా ఉంటాయో! నీ రెండో కుమార్తెను రక్షించుకొనే ప్రయత్నంలో ఉండు" అన్నాడు. అనడమేమిటి? ఆ చిన్నదాన్ని ఎత్తుకుపోయారు వాళ్ళు. అంతా క్షణాలలో అయిపోయింది.

కన్నులముందు ఏదో గమ్మత్తు జరిగిపోయినట్లు నిర్ఘాంతపోయాడు. అంతటి పండితుడు కూడ. ఇలాంటి గగుర్పొడిచే సన్నివేశాలు, మనుషులు మాయమవడం, కార్లు ఎగరడం, మెషీన్ మనుషులతో మామూలు మనుష్యులు తలపడడం లాంటి విచిత్ర సంఘటనలతో నిండిన చందమామ ఫిలిమ్స్‌వారి 'దొరికితే దొంగలు' నిర్మాణం పూర్తి కావచ్చింది.

కాశ్మీరీగీతం ఒకటి, నాయకీ నాయకులపై యుగళగీతం ఒకటి చిత్రీకరణ జరుపవలసి ఉన్నది. వాటితో చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది.

ట్రిక్‌షాట్స్ పుష్కలంగావున్న ఈ చిత్రంలో జమున, ఎన్. టి. రామారావు, రాజశ్రీ, కాంతారావు, గుమ్మడి, ధూళిపాళ, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, పేకేటి శివరాం, సత్యనారాయణ, శారద, జయంతి, సూర్యకాంతం మొదలైనవారు నటించారు. కథను కె. వి. ఆర్. ఆచార్య వ్రాశారు. సంభాషణలు ఎస్. పెట్టి రూపొందించారు. గీతాలు: ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, దాశరథి. సంగీతం: యస్. రాజేశ్వరరావు. నృత్యాలు: హీరాలాల్. కళ: గొడగాంకర్. కెమెరా: రవికాంత్. దర్శకత్వం: పి. సుబ్రహ్మణ్యం. నిర్మాత: డి. యల్. నారాయణ.

శ్రీ డి. యల్. సాహసికుడు. సాహసానికి మరో పేరు అని కూడ చెప్పవచ్చును. తెలుగులో 'దొరికితే దొంగలు' లాంటి సైంటిఫిక్ థ్రిల్లర్ నిర్మించాలంటే ఎంతో సాహసమూ గుండె ధైర్యమూ కావాలి. ఆ రెండూ డి. యల్.లో పుష్కలంగా ఉండబట్టే నిర్మించగలిగారీ చిత్రం. ఆయన నిర్మించే ప్రతి చిత్రంలోను ఏదో కొత్తదనం ఉంటుంది. అందుకే ప్రేక్షకులను రంజింపజేయగలుగుతవి ఆ చిత్రాలు.

లవంగి - పండితరాయలు

శ్రీరామా పిక్చర్స్‌వారు లవంగి—పండితరాయలు చిత్రం నిర్మించే సన్నాహాల్లో ఉన్నారు. రాజశ్రీ, హరనాథ్ ఈ చిత్రంలో ముఖ్య భూమికలు ధరించగలరని తెలుస్తున్నది. మొగల్ చక్రవర్తుల కాలంనాటి ఈ చారిత్రిక ప్రణయగాథకు మల్లాది రామకృష్ణశాస్త్రి, ఆరుద్ర రచన చేస్తున్నారు. సంగీతం: యల్. మల్లేశ్వరరావు. నిర్మాత, దర్శకుడు: బోళ్ళ సుబ్బారావు బి. ఏ.

కీలుబొమ్మలు

రామకృష్ణ థియేటర్‌ (?) ఇంటిముందు జనం గుంపుగా పోగయ్యారు. షావుకారు, అమీనా చాటింపు వారు కూడ అక్కడ ఉన్నారు. ఇంతలో మోహన్



"వీరమార్తాండ"లో పద్మిని

చిత్రలహరి

పాశ్చాత్యదేశాల్లో ఉన్నప్పుడు ఆక్కడి నిర్మాణకేంద్రాలకు వెళ్లారు. తోపు వారి పాటలు పరిశీలన చేసి వచ్చారు.

దర్శకుడు బి. యన్. రెడ్డి

"ఇది యువతరం యుగం. నటీనటులు సాంకేతిక నిపుణులు అంతా కొత్తవాళ్లు వస్తున్నారు, రావాలి. యువరక్తం కావాలి. అంతే చిత్రాలలో మన జాతీయత, సాంప్రదాయం, సంస్కృతి ప్రతిబింబింప జేయగలగాలి. అప్పుడే మన చిత్రాలలో ఔన్నత్యం, విశిష్టత ద్యోతకం అవుతవి. అలాంటి ఉత్తమ ప్రమాణాలు సాధించడం పైనే భవిత ఉన్నది" అని ప్రసిద్ధ దర్శకులు శ్రీ బి. యన్. రెడ్డి — ఈ వ్యాసకర్తతో పలకరించినప్పుడు.

భరత నాట్యాన్ని—భరత నాట్యంగానే చూపాలి. అంతేగాని ఇప్పటి విదేశీ ఆధునాతన నృత్యాలను కూడ కలిపి ఇదే భరతనాట్యం అనుకోమ్మని చూపిస్తే నాట్యశాస్త్రానికి కళకు అన్యాయం చేసినట్టే. అప్పుడది మన ప్రాచీన సాంప్రదాయం సంస్కృతి పట్ల చిత్రాలలో కొరవడుతున్నది. పాట స్థాయి కూడ అంతకంతకు దిగజారి పోతున్నది. ఒక దృశ్యం చిత్రీకరించినప్పుడు— అది చూసిన ప్రేక్షకునిలో ఒక అనుభూతిని కలిగించాలి. అలా మనసు రంజింపచేసేదిగా, మెదడుకు పదును పెట్టేదిగా ఉండాలి. ఏది కాలాల పాటు అది అతడిలో నిలువగలగాలి. అలా చూపించేందుకు ప్రయత్నించాలి. ఈ కలవు వారు ప్రస్తుతపు చిత్రాలను సమీక్షించ సాగా అన్నారు శ్రీ బి. యన్. రెడ్డి.

దర్శకుడిగా బి. యన్. ని ఎరుగని వారు అరుదు. మల్లీశ్వరి, బంగారుపాప లాంటి హృద్యమైన కళాఖండాలు నిర్మించిన ఘనుడు. ఆయన సమపూర్ణత్వాన్ని సంతరించుకొని ఉంటాయి ఆయన చిత్రాలు. ప్రేక్షకులకు కావలసిన అన్ని రసాలు ఆయన తన చిత్రాలలో జొప్పిస్తారు. తెలుగులో బి. యన్. చిత్రాలలో ఒక విశిష్టత ఉంటుంది.

మీరు కొత్త చిత్రం తీసే ప్రయత్నాలేం చెయ్యడం లేదా? అని అడిగితే— ఆ ప్రయత్నాల్లోనే ఉన్నాను. కథ కోసం వెతుకుతున్నాను. కథ కావాలి అని అన్నప్పుడల్లా కథ ఎలా ఉండాలి? అని అడుగుతున్నారు. ఎలా ఉండాలంటే ఏమి చెబుతాము? కథ ఫలానా విధంగా ఉండాలని ఎవరూ సిద్ధాంతీకరించలేదు. ఎవరి దృక్పథాన్ని అనుసరించి వారు వ్రాస్తారు. మనం తీసుకొనే కథలో ప్రేక్షకులకు నచ్చే అంశాలు ఏమిటి? అవే భావన చేసి కథను మలచుకోవాలి. ఉదాహరణకు హాస్యం తీసుకోండి. కథలో పాత్రల్లోనే అది ఇమిడి ఉంటే దానిని చక్కగా చూపవచ్చును. పెరుగు పెట్టి అందంగా తీసుకురావచ్చును. హాస్యం కోసమే పాత్రలను ప్రవేశపెడితే కృత్రిమంగా ఉండి అసహజంగా తయారవుతుంది. సహజత్వం ఉన్న వాటినే ప్రేక్షకులు వాంఛిస్తారు. కథను ఎన్నుకోవడం జనవరి నాటికి పూర్తి అవుతుంది. కొత్త వారితోనే ఈ చిత్రం తీయాలని అనుకుంటున్నాను అని చెప్పారు బి. యన్.



"విజయసింహ"లో కాంతారావు, రాజశ్రీ

సురేష్ పిక్చర్స్ జానపద చిత్రం

రాముడు—భీముడు చిత్రం నిర్మించిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ డి. రామానాయుడు ఉత్సాహవంతుడైన యువకుడు. తలపెట్టిన పని పూర్తి అయ్యేంతదాకా విశ్రమించరు. ఆ పట్టుదల సాహసం ఆయనలో ఉన్నవి కనుకనే రాముడు–భీముడు లాంటి ప్రయత్నమైనా శత దినోత్సవాలు చేసుకో గలిగింది.

రామానాయుడు ఇపుడు సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుబంధ సంస్థగా సురేష్ ఎక్స్‌ప్రెస్ స్థాపించారు. ఈ కొత్త బేనర్ కింద ఒక సాహసోపేత జానపద చిత్రం నిర్మించే ఏర్పాటులు చేస్తున్నారు. నిర్మాణ కార్యకలాపాలు చురుకుగా సాగుతున్నవి. జనవరినుంచి సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రానికి నామకరణం ఇంకా చేయలేదు. కథ, సంభాషణలు జూనియర్ సముద్రాల రూపొందించుతున్నారు.

తారాగణంలో రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ ఇంత వరకు ఎన్నుకోబడినారు. పాటలు కొన్ని ఆరుద్ర వ్రాస్తున్నారు. సంగీతం మాస్టర్ వేణు. దక్షిణాది సంగీత దర్శకుల్లో హేమండ్ ఆర్గన్ వాయించ గల సమర్థత ఒక్క వేణుకే ఉన్నది. ఆ వాయిద్యాన్ని ఈ చిత్రంలో ఆయన ప్రవేశ పెట్టనున్నట్లు తెలుస్తున్నది. కళ రాజేంద్రకుమార్, ఎడిటింగ్ మార్తాండ్, కెమేరా అన్నయ్య, దర్శకత్వం తాపీ చాణక్య.

తేనె మనసులు

బాబూ మూవీస్ వారి 'తేనె మనసులు' చిత్రం ఇంతవరకు ఎనిమిది రీళ్ళు పూర్తి అయింది. తెలుగులో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించబడుతున్న మొట్టమొదటి సాంఘిక చిత్రం ఇది. తర్వాత షెడ్యూలు డిసెంబరు 17వ ఆరంభమయ్యి



మధు పిక్చర్స్ "ప్రొడక్షన్ నెం 3"లో కృష్ణకుమారి

జనవరి 6 వ తేదీవరకు ఉంటుంది ఇరవై రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌తో ఇన్‌డోర్ షూటింగు పూర్తి అవుతుంది ఇంక అవుట్‌డోర్ షూటింగ్ మిగిలి ఉంటుంది అవుట్‌డోర్స్ ఊటీలో జరుపుతారు ఇదే చివరి షెడ్యూలు దీనితో షూటింగు ముగుస్తుంది

తారాగణంలో సుకన్య, సంధ్యారాణి పుష్పకుమారి, బేబీ రోజారాణి, కృష్ణ, రామ్మోహన్, కోటేశ్వరరావు మొదలైనవారితోపాటు ఆంధ్ర దేశంలో నర్తకిగా పేరుగాంచిన కుమారి జయశ్రీని కూడ చేర్చారు కథ ఆదుర్తి, ఆత్రేయ ముళ్ళపూడి వెంకటరమణ మాటలు ఆత్రేయ, పాటలు ఆత్రేయ, దాశరథి సంగీతం కె వి మహదేవన్, కళ జి వి సుబ్బారావు ఎడిటర్ టి కృష్ణ, కెమెరా సెల్వరాజ్ అసోసియేట్ డైరక్టర్ కె విశ్వనాథ్, నిర్మాత సి సుందరం ఫిబ్రవరి మాసాంతానికి ఈ చిత్రం విడుదల చేయాలనుకుంటున్నామని దర్శకులు ఆదుర్తి సుబ్బారావు చెప్పారు

చదువుకున్న భార్య

'సంజాతినంతా ఒక తీరుగానే
సృజియించినావే
ఎందుకో ఈ తేడా "

—పి లీల పాడిన ఈ పాట రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీవారి 'చదువుకున్న భార్య' చిత్రానికిగాను డిసెంబరు 10 వ తేదీన వీనస్ స్టూడియోలో కృష్ణకుమారిపై చిత్రీకరించారు ఈ గీతం వ్రాసినది జూనియర్ సముద్రాల

హిందీలో వచ్చిన "జిద్దీ" చిత్రం ఆధారంగా నిర్మించబడుతున్న ఈ చిత్రంలో కాంతారావు జగ్గయ్య, నాగయ్య, రమణారెడ్డి, మిక్కిలినేని పేకేటి శివరామ్ రాజబాబు కృష్ణకుమారి వాసంతి, శారద, సూర్యకాంతం ఛాయాదేవి మొదలైనవారు నటిస్తున్నారు మాటలు పాటలు, సముద్రాల (జూనియర్) సంగీతం అశ్వద్ధామ నృత్యాలు, చిన్ని—సంపత్ కె యస్ రెడ్డి, కళ ఎం వెంకటేశ్వరరావు ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి ఎ సుబ్రహ్మణ్యం ఎడిటింగ్ ఎం వి రాజన్ కెమెరా లక్ష్మణ్ గోరే దర్శకత్వం కె బి నాగభూషణం

శివశక్తి మూవీస్

శివశక్తి మూవీస్ అనే నూతన సంస్థ—సాహస కృత్యాలతో నిండిన జానపద చిత్రం ఒకదానిని నిర్మించే సన్నాహాలలో ఉన్నది ఇది డి బి యస్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ డి బి నారాయణగారి ఆధ్వర్యంక్రింద తయారవుతుంది రాజశ్రీ కాంతారావు నాగభూషణం ముఖ్యపాత్రలు ధరించే ఈ చిత్రానికి కథ సంభాషణలు—ప్రఖ్యాత దర్శకులు ఆదుర్తి సుబ్బారావు సోదరులయిన ఆదుర్తి వెంకట నరసింహమూర్తి రూపొందిస్తున్నారు

ఈ చిత్రంలో ముళ్ళపూడి వెంకటరమణ, కొన్ని పాటలు వ్రాయగలరని తెలుస్తున్నది సంగీత దర్శకులు కోదండపాణి, దర్శకుడు ఎస్ ఆర్ పుట్టన్న శ్రీ పుట్టన్న దర్శకులు బి ఆర్ పంతులు గారివద్ద చాలాకాలంగా సహాయ దర్శకునిగా ఉన్నారు మళయాళంలో ఆయన స్వయంగా మూడు చిత్రాలకు దర్శకుడిగా పని చేశారు. కూడ తెలుగులో ఆయన దర్శకత్వం వహించే తొలి చిత్రం ఇదే అవుతుంది

వీర మార్తాండ

'వీర మార్తాండ' అనువాద చిత్రం తయారవుతున్నది పద్మిని, శ్రీరంజని (జూనియర్) బుష్యేంద్రమణి ఎం జి రామచంద్రన్, వీరప్ప, తంగవేలు మొదలైనవారు నటించారు మాటలు, పాటలు అనిసెట్టి, సంగీతం ఎస్ రాజేశ్వరరావు నిర్మాత కె వి చెల్లప్పఅయ్యర్

మంగమ్మ శపథం

మంగమ్మ గర్భాన ఉదయించిన విజయుని తన పుత్రునిగా అంగీకరించలేకపోతున్నాడు మహారాజ తన మనసు నమ్మనంటున్నది మంగమ్మ చూపిన గుర్తులు, అతడిని సందిగ్ధంలో పడవేసినవి

"మా చెల్లాయి మహారాజా! అంటూ పోస్యగాడు ప్రవేశించాడు

ఆ! నువ్వా?' అన్నది రత్నాలు అశ్చర్యపడి

ఆ! బాకా లంగరు తాకా'

"ఇవి తమ ఆభరణాలే మహారాజా"

"మహారాజా మంగమ్మ పతివ్రత!' అన్నాడు మంత్రి కొత్వాల్కు సైన్యాధిపతి ఒకరి నొకర

చూసుకున్నారు — కొత్వాల్ ఆశ్చర్యంగా చూస్తూ 'ఎన్నో రహస్య పరిశోధనలు చేశాం ఇంతటి పరమ రహస్యం ఎన్నడూ చూడలేదు మహారాజా బిడ్డ కనుకనే మా కంట్లో కారం కొట్టగలిగాడు'' అన్నాడు

'అవును కొత్వాల్‌గారు మహారాజా కుమారుడు గనుకనే మమ్మల్ని ఓడించాడు మరొకరికి సాధ్యమా!' అన్నాడు సేనాధిపతి—కొత్వాల్ మాటలను సమర్థిస్తూ

మంగమ్మ పాతివ్రత్యానికి, మహోన్నిబ్బరానికి మంత్రి హృదయంలో ఆనందం నిండినది ఆమె కడుపు పంట విజయునిచూసి మురిసిపోయాడు కాని ఆమె ప్రస్తుత స్థితికి ఆమోదం క్షేమంగా మారుతున్నది మహారాజా మంగమ్మ తండ్రిని మించిన కొడుకునుకన్న మహాత్మురాలు ఆమెను క్షమించండి' అన్నాడు

మహారాజుకు గతమంతా కన్నులముందు నిలిచినట్లయినది ఆనాటి శపథం మంగమ్మతో తన ప్రణయం అన్నీ అర్థమయినది అతడికి మంగమ్మ మాట సహించని అభిమానవతి విష్ణు లాంటి మనిషి అన్నమాట నిలుపుకున్న నారీ శిరోమణి రాజా హృదయం ద్రవించినది క్షమాపణ చెప్పవలసింది మేము మంత్రిగారూ! ఆమె చేసిన శపథం చెల్లించిన నారీ శిరోమణి అవ ఆయం మాది! అన్నాడు

మంగమ్మ అతడి మాటలకు అడ్డువస్తూ 'కాదు మహారాజా అపజయం నాదే! అన్నమాట చెల్లించుకున్నానన్న అహంకారంతప్ప నాకేం మిగిలింది? అంతఃపురంలో అల్లారు ముద్దుగా పెరగవలసిన రాకుమారుణ్ణి—దిక్కులేని అనాధగా పెంచిన దిగులు కన్నెప్రాయపు పంతానికి కట్టు

చిత్రలహరి

కున్న బిడ్డనే మోసగించాలన్న ఆత్మక్షోభ' ఆమె కంఠం గాద్గదికమైనది మాటలు బరువుగా వెలువడుతున్నవి

'మంగమ్మా! అన్నాడు రాజా ఆనందంతో చూస్తూ

అతడి పాదాలపై పువ్వులా వాలిపోయినది ఆమె పైకి లేవనెత్తుతూ, మంగమ్మా ఇంత కాలం బాహిర్ సౌందర్యంచూసి భ్రమపడ్డాము ఆత్మ సౌందర్యాన్ని అభినందించే విజ్ఞాన దృష్టిని ప్రసాదించిన నిన్ను మా మహారాణిగా స్వీకరిస్తున్నాం'' అన్నాడు రాజా

''మహారాజా! తలి శపథం చెల్లించడానికి తండ్రినే అవమానించాను నాకే దండన విధించినా సంతోషంగా స్వీకరిస్తాను తనయుడు అన్నాడు

మహారాజా హృదయం ఆనంద ప్రఫుల్లమయినది 'మంత్రిగారూ వీరు తోడు దొంగలు విధించవలసిన శిక్ష వెంటనే ఏర్పాటు చేయండి అన్నాడు

ఆ మాటల్లోని భావం మంగమ్మ అర్థం చేసుకున్నది చిరునవ్వుతోనే రాజుకు అభినందనలు తెలిపినది మహారాజా ఆమె భుజాలు పట్టుకొని ఉషారుగా ధీ ఇవ్వబోయాడు మంగమ్మ అమందానందానుభూతిని పొందినది ఆమెను మధుర స్మృతులు కలిచి—తల సిగ్గుతో వంగిపోయినది

ఈ సన్నివేశం డి వి యస్ ప్రొడక్షన్స్‌వారి మంగమ్మ శపథం చిత్రంలోనిది జమున రాజశ్రీ ఎల్ విజయలక్ష్మి, గిరిజ వాణిశ్రీ, ఎన్ టి రామారావు రేలంగి, రమణారెడ్డి రాజ



"నాదీ ఆడజన్మే'లో జమున, రంగారావు, సావిత్రి



'ఉక్కు—మనిషి'లో హెలెన్

బాబు మిక్కిలినేని, బాలకృష్ణ అల్లు రామలింగయ్య, నల్లరామ్మూర్తి నటిస్తున్న ఈ చిత్రం విఠలాచార్య దర్శకత్వంకింద తయారవుతున్నది

అందాల నా రాజ అలుకేలా
కాని కాదని అనవేలా '

—చెలిమి కలుగదేమని వలపుల చెలి, తన రాజా మనసును మళ్ళించేందుకు హొయలు చిలుకుతూ విరహాన్ని అభినయిస్తున్నది

తొందము లోలోన తొందర చేసెను'' అంటూ మనసులోని మాటను తెలుపుతున్నది వెన్నెల తీయని బాధను రేకెత్తించుతున్నది సుమధుర పరిమళాలను వెదజల్లుతూ పూలు ఆ విరహాన్ని మరింత రెచ్చగొడుతున్నవి 'అందని వలపుల గంధము పూసెను'' అంటూ ఆలపిస్తున్నది

ఈ శృంగార గీతం వ్రాసినది పి నారాయణ రెడ్డి మధురగళంతో మనోజ్ఞంగా పాడినది సుశీల కర్ణాటక బాణీలో ఆ గీతాన్ని అందంగా మలచి, పాడించజేసినది టి వి రాజా

శకుంతల

'కనరా మునిశేఖరా
నినుకోరి దరి చేరినానురా ''

దేవేంద్రుని కోర్కెను అనుసరించి మేనక, విశ్వామిత్రుని తపస్సు భంగపరిచేందుకు భూలోకానికి దిగి వచ్చింది తన అంద చందాలు ఆట పాటలు, వయసు సొగసులు ఎ చూపి—మహర్షి విశ్వామిత్రుని మోహ పులకాంకిత నిచేసే పాట ఇది పాడినది సుశీల తెరపై మేనకగా ఆడినది ఇ వి సరోజ ఆమె అపురూప లావణ్యానికి ముగ్ధుడైన మునిశేఖరుడు ముక్కామల (విశ్వామిత్రుడు) పై కెమెరామన్ రెహమాన్ దర్శకులు కె కామేశ్వరరావు రాజ్యం ప్రొడక్షన్స్‌వారి 'శకుంతల' చిత్రానికిగాను నేత్రపర్వంగా చిత్రీకరించారు ఈ గీతం వ్రాసినది సముద్రాల (సీనియర్) సంకీ

తం సమకూర్చినది ఘంటసాల.

ఇందులో ఎన్. టి. రామారావు, సావిత్రి ప్రధాన భూమికలు పోషించుతున్నారు. శారద, గీతాంజలి, అనసూయ, ప్రియంవదలు. మిగిలిన పాత్రధారులను ఇంకా ఎన్నిక చేయలేదు. రచన: సముద్రాల (సీనియర్), పాటలు: సముద్రాల, కొసరాజు, శ్రీ శ్రీ, కళ: టి. వి. యస్. శర్మ, నృత్యాలు: వెంపటిసత్యం, కూర్పు: వీరప్ప, సహకార దర్శకుడు: గురుదేవ్. నిర్మాతలు: రాజ్యం, శ్రీధరరావు. జనవరి 14 నుంచి ఈ చిత్రం నిర్విరామ నిర్మాణ కార్యక్రమంలో పడుతుందని తెలుస్తున్నది.



"ప్రమీలార్జునీయం"లో రామారావు, సరోజాదేవి

నాదీ ఆడజన్మే

శ్రీ వాణీ ఫిలిమ్స్‌వారి "నదీ ఆడజన్మే!" చిత్రం పూర్తి అయింది. ఈనెల రెండవ వారం ప్రారంభంలో విడుదలవుతున్నది. తమిళంలో విజయవంతంగా నడచిన ఏ. వి. యం. వారి "నానుమ్ ఒరుపెణ్" ఆధారంగా ఈ చిత్రం తెలుగులో పునర్నిర్మించబడ్డది. ఎన్. టి. రామారావు. యస్. వి. రంగారావు, జగ్గయ్య, హరనాథ్, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, పేరుమాళ్ళు, మాస్టర్ బాబు, సావిత్రి, జమున, ఛాయాదేవి, సురభి బాలసరస్వతి మొదలయినవారు ఇందులో నటించారు. సంభాషణలు: డి. వి. నరసరాజు, గీతాలు: దాశరథి, సంగీతం: ఆర్. సుదర్శనం, నృత్యాలు: చోప్రా, కళ: ఏ. కె. శేఖర్, ఎడిటింగ్: గోపి, కెమెరా: ముత్తుస్వామి, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఏ. సి. త్రిలోక్‌చందర్ ఎం. ఏ. నిర్మాత: యస్. వి. రంగారావు, బి. యస్ పి. ఆంధ్రలో ఇది విజయా పిక్చర్స్‌వారి ద్వారా విడుదల అవుతుంది.

ప్రేమించి చూడు

పద్మశ్రీ వారి ప్రేమించిచూడు చిత్రానికి

ఇప్పటికి 5 పాటలు రికార్డు చేశారని తెలుస్తోంది. వేణు సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలోని పాటలను ఘంటసాల, పి. బి. శ్రీనివాస్‌లే గాక యువగాయకుడు బసవేశ్వర్ కూడా పాడుతున్నాడు సుశీలతో బసవేశ్వర్ పాడిన పాటను ఎల్లారీశ్వరి హమ్మింగ్‌తో 22 నవంబర్‌న శారదా స్టూడియో (మెజిస్టిక్)లో రికార్డు చేశారు.

—మోహన్ కుమార్ ★

ఫోటోలు : ప్రకాశర్



బహుభాషా తార వాసంతి

చదువు, సంస్కారం, ఈ రెండూ నటి వాసంతి వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దుతున్నాయి

వాశిరాజు ప్రకాశం

కొత్త గౌను తొడుక్కొని ముద్దు ముద్దుగా నడుస్తూ ఆరోజునే స్కూలుకు ప్రయాణమైన పాపాయి చేతిలోని పలక వున్నట్టుండి కింద పడి తునా తునకలు కావటంతో- "ఇక చదువు ఎలా వస్తుంద్రా" అనుకొన్నారు అమ్మా, నాన్నా.

కాని, పగిలిపోయిన తునకలే మళ్లీ ఏకమయ్యాయి. ఆ పలక మీదనే పాపాయి 'అ ఆ' లు దిద్దుకొన్నది. హైస్కూలు చదువు ముగించింది. కాలేజీలో చేరి బి ఏ పొగించింది. ఈనాడు నటిగా వెలుగుతున్నది.

చక్కని విగ్రహం, చారడేసి కళ్లు

వాసంతి పేరు చెప్పగానే ప్రేక్షకులకు చక్కని విగ్రహం చంపకు చారడేసి కళ్లు కనుపిస్తాయి. వెండితెర మీద మేలిమి బంగారంలా కనిపించే వాసంతి నిజ జీవితంలో ఎలా ఉంటుందో?— నన్నూ వూహ సామాన్యమైన ప్రేక్షకునికి కలగటం చాలా సహజం.

పసిమివన్నె ఆ అమ్మాయిది మంచి పొడవరి, అప్పుడప్పుడు పిసదరీ కూడా !

అందంగా, ఆనందంగా మాట్లాడుతుంది. మాట్లాడే ప్రతి మాటా వెనుక జాగ్రత్త, మెళకువ కనుపిస్తాయి. నన్నని సెలయేరు ప్రశాంతంగా ప్రవహిస్తున్నట్లు, అప్పుడే వర్షం కురిసి వెలిసిన రోడ్డు మీద 'ప్లైమత్' కారు వెళుతున్నట్లు ఉంటుంది ఆ అమ్మాయి మాట.

భూమి గుండ్రంగా వుందా?

చీరాల సమీపంలో ఉన్న తిమ్మ సముద్రం గ్రామం వాసంతి జన్మస్థలం. అక్షరాభ్యాసం జరిగిన తొలినాడే పలక పగిలిపోవటం ఒకరకంగా విఘ్నాన్నే సూచించినా తల్లిదండ్రులు ఆమెకు చదువు చెప్పించి, దగ్గర్లోనే ఉన్న పెదనంది పాడులో పదోసరి మూడవ ఫారంలో చేర్పించారు. కొంత కాలం మద్రాసులో. ఆ తర్వాత కొంతకాలం గుంటూరు ఎ. సి. కాలేజీలో చదివి, భూమి గుండ్రంగా ఉన్నందున కాబోలు కుమారి వాసంతి తిరిగి మద్రాసుకే వచ్చి యతిరాజా కాలేజీలో బి. ఏ. లో చేరారు.

పబ్లిక్ పరీక్షల హడావుడి. కళాశాల తెలుగు శాఖ ఉత్సవాల సందడి ఒకేసారి వచ్చాయి. తెలుగు శాఖ కార్యదర్శిగా, ఉత్సవాలను జయప్రదం చేయవలసిన బాధ్యత కూడా కుమారి వాసంతిదే కావటంతో ఒక శుభ ముహూర్తాన ఈ అమ్మాయి సినిమా పెద్దలెవరినైనా ఉత్సవాలకు పిలవాలని సెట్సు మీదకు రావటం జరిగింది. అమ్మాయి విగ్రహాన్ని చూచిన కాళిదాసు నిర్మాతలు ఈమెకొక చిన్న అవకాశం ఇచ్చారు. ఆ చిన్న అవకాశమే ఇంతై అంతై ఈ నాటికి నటి 'వాసంతి'ని తయారు చేయగలిగింది.

తెల్లని దుస్తుల్లో మెరిసి పోవా లనుకున్నాను కాని ?

తొలి వ్యూహం ప్రకారం డాక్టరు కావాలని మెళ్లో స్టెతస్కోపు తగిలించుకొని, తెల్లని దుస్తుల్లో మెరిసిపోవాలని వాసంతి అనుకొన్నది. ఇంతా, యం. బి. బి. యస్.కో సీటు రాకపోయే సరికి బి. ఏ. లో చేరటం, ఆ తరువాత నెల్లో రెణ్ణెల్లో 'న్యాయ శాస్త్రం' చదవటం జరిగినా చివరకు వెండితెర మాత్రమే గమ్యంగా నిలిచిపోయింది. అందుకే ఆ అమ్మాయి అంటుంది 'అంతా భగవంతుని లీల' అని.

అరవంలో తొలి చిత్రం 'శ్యామలి' తరువాత అరవంలోనే తేన్ నిలవు విడుదలయింది. అమ్మాయి తెలుగు వారిని కూడా ఆకర్షించటంతో శరవేగంతో 'మంచి మనసులు' తో బాటు ''సిరి సంపదలు'' రావటం జరిగాయి. ఇంతవరకు తెలుగులో సుమారు 12 చిత్రాల్లో నటించింది. తమిళంలో ఐదు, మలయాళంలో రెండు చిత్రాల్లో కూడా నటించింది. మరో పది చిత్రాలు నిర్మాణంలో ఉన్నాయి. బొంబాయిలోని చందూభాయ్ పటేల్ గారి తాజా చిత్రం కృష్ణలీలలు లో వాసంతికి రాధగా అవకాశం రావటం ఒక తాజా విశేషం.

మెరుగులే భవిష్యత్తులో మెరుపులు..?

వాసంతికి చక్కని ప్రతిభ ఉన్నది. ఆ ప్రతిభను మెరుగులు దిద్దు కొంటున్నది. ఈ మెరుగులే భవిష్యత్తులో మెరుపుల్లా మెరుస్తాయి.

ఒకప్పటి కాంగ్రెసువాది ప్రస్తుతం (ఏ) చిత్రవాది అయిన తండ్రి శ్రీ అనయ్య చౌదరి శిక్షణలో వాసంతికి చక్కని తర్ఫీదు లభిస్తున్నది. తనను, తన ప్రతిభనూ నలుగురితోనూ ఘనవత్తరంగా చెప్పగలిగిన పత్రికా రచయితలతో ఎంత వినయంగా మాట్లాడాలో గుర్తించిన వారిలో వాసంతి కూడా ఒకరు.

ఆమె మాటల్లో చదువుకు తగ్గ సంస్కారమూ కనిపిస్తాయి. ఆత్మవిశ్వాసమూ వెల్లడవుతుంది. వివేకమూ కనిపిస్తుంది. తీరిక వేళల్లో ఒకటికి నాలుగు పుస్తకాలు ముందర వేసికొని కూర్చొని కొంత సత్కాలక్షేపం చేయటం వాసంతి దైనందిన కార్యక్రమాల్లో ఒకటి.

"వ్యక్తిగా మీ నిర్ణయాలకు ప్రాధాన్యత నిస్తారా? లేక నటిగా దర్శకులకి తలయొగ్గుతారా?" అన్న ప్రశ్నకు, నా కంటె దర్శకులకే ఎక్కువ తెలుసు. అందువల్ల వారు ఎలా చెపితే అలా వింటాను అంటుంది కుమారి వాసంతి.

వాంప్ పాత్రలకు తాను పనికిరానేమోనని ఒక సందేహం అయినా ఇంతవరకూ తనకు వచ్చిన పాత్రలు మాత్రమే వచ్చాయని ఒక విశ్వాసం. వాసంతి హిందీ ఇంగ్లీషు సినిమాలను విరివిగా చూస్తుంది, ఆ చిత్రాలలోని గొప్పతనాన్ని అర్థం చేసికొనేందుకు. వారికి 'పిక్చర్స్' చూడటం కూడా ఒక హాబీ.

'టైమ్' ఎక్కడ వుంది?

దేశంలోని అందమైన ప్రదేశాలను చూడాలని, చరిత్రాత్మక స్థలాలను తిలకించాలని, పుణ్య స్థలాలను దర్శించాలని వాసంతికి అభిలాష ఉంది. 'టూరిజం' అన్నా సరే ఎంతో ఇష్టం. కాని ఇవన్నీ చూడటానికి 'టైము' లేదంటారు, అవకాశాలూ కలిసి రావాలంటారు.


తన ప్రతిభకు నిదర్శనంగా లభించిన బహుమానాలను ట్రోఫీలను, కప్పులను జాగ్రత్తగా బీరువాలో దాచుకొంటుంది ఆ అమ్మాయి. అవన్నీ దాదాపు ఏ యాభయ్యో ఉన్నాయి. ఈనాడు "ఇన్ని ఎలా వచ్చాయా?" అని ఒక్కోమారు ఆ అమ్మాయికే సందేహం వేస్తుంది.

ఆ అమ్మాయిలో నటిగా చక్కని నటన ఉంది. వ్యక్తిగా సంస్కారమూ, వివేకమూ ఉన్నాయి. వీటన్నింటినీ మించిన జాగ్రత్త, మాట తియ్యదనమూ లౌక్యమూ ఉన్నాయి.

ఇన్ని ఉన్న ఆ అమ్మాయికి భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉండకుండా ఎలా ఉంటుంది? ★



డాక్టరును కావాలని అమ్మా, నాన్నా అనుకొన్నారు! కాని, నా అభిరుచికి తగ్గట్లు నటిని అయ్యాను!



"సుమంగళి" చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి

చిత్ర సమీక్ష

కొత్త తరహా చిత్రం 'సుమంగళి'

కాల ప్రవాహంలో 'కాలం' పరవళ్ళు త్రొక్కుతూ వేగంగా ప్రవహిస్తున్నకొద్దీ చిత్రసీమలో అనేక వ్యాపకమైన మార్పులు వస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే చిత్రాల ప్రమాణాల రీతులు కూడా మారిపోతున్నాయి. కొత్త తరహా చిత్రాన్ని అందించి ప్రేక్షకుల అభిరుచులను కూడా తృప్తిగా సంపాదించుకోవాలన్న భావన ఇందుకు సంబంధించిన వ్యక్తులలో బలవత్తరంగా నాటుకుపోతున్నది. అసాధారణమైన కథను తీసికొని, సాధారణమైన పోషణను చేకూరుస్తూ వెండి తెరమీద తెక్కించిన 'సుమంగళి' ఆ కోవకు చెందినదే!

తమిళనాడు అంతటా విజయయాత్ర సాగించిన 'శారద' చిత్రానికి ప్రతిరూపమే 'సుమంగళి'.

కథా నాయకుడైన విశ్వం యం ఏ చదివినా స్కూల్లో తెలుగు పండితుడుగా ఉంటూ ఒకరోజున తన స్కూలు విద్యార్థులను అజంతా ఎల్లోరాల వద్దకు 'విహారయాత్ర' తీసుకొచ్చి, వాటి విశిష్టతను చెప్తుంటాడు. అక్కడికే వచ్చిన మరో కళాశాల అమ్మాయికి, తెలుగు పండితుడు విశ్వానికి చిన్న వాగ్వివాదం రావటంతో వారియొక్క ప్రేమకథ, మన సినిమాకథ ఆరంభమవుతుంది.

అంతలోనే దగ్గర్లో వున్న కళాశాలలోనే విశ్వానికి తెలుగు లెక్చరరు ఉద్యోగం వస్తుంది. కళాశాల స్థాపకులైన 'రావు'గారి కుమార్తె శారద విశ్వం విద్యార్థిని అవుతుంది. విశ్వం వేషభాషలను చూచిన శారద మొదట్లో అతని పాండిత్యాన్ని విశ్వసించకపోయినా, క్రమేణా అతని విజ్ఞానాన్ని మెచ్చి ఆశ్చర్యపోతుంది. ఇద్దరికీ పరిచయం కావటం, ఆ పరిచయమే క్రమేణా 'ప్రేమ'గా మారటం సహజమే!

విశ్వాన్ని వివాహం చేసికొంటానని తండ్రికి చెప్పిన శారద మాటలకు ఆదరణ లభించకపోగా తండ్రి మందలింపు మాత్రం మిగులుతుంది. ఏలాగయినా తండ్రిని ధిక్కరించి, ప్రిన్సిపాల్‌గారి చేయూతతో ఇరువురికీ వివాహం జరుగుతుంది. శారద తన ఆరాధ్య దైవమైన విశ్వం హృదయంలో చోటు చేసుకోగలిగినా, తన ఇంట్లో మాత్రం తన స్థానాన్ని కోల్పోతుంది.

ఆ ఊరు విడిచి ఇరువురూ వెళ్ళిపోతారు. స్వంత ఊళ్ళోనే కాలేజీలో ఉద్యోగం దొరుకుతుంది. అక్కడే తన చెల్లెలు ఉమకు ఆమెకు నచ్చిన వాడిచ్చి వివాహం జరిపిస్తాడు.

ఉన్నట్టుండి కాలేజీలో జరిగిన చిన్న ప్రమాదం కారణంగా విశ్వం రెండవ అంతస్తునుంచి క్రింద పడిపోతాడు. వెన్నెముకమీద బలమైన గాయం తగులుతుంది. అతను దాంపత్య జీవితానికి పనికిరాడని డాక్టర్లు చెప్పిన తీర్పు అతని జీవితాన్ని శాశ్వతంగా చీకటిమయం చేస్తుంది.

ఈ తీర్పుకు అతనుగాని, అతని శ్రీమతి గాని కట్టుబడి ఉండకపోతే అతని ప్రాణమే పోతుందని కూడా డాక్టర్ల నిర్ణయం.

ఇలాంటి స్థితిలో శారద, విశ్వం మేలుకోరి అతనికి దూరంగా ఉంటుంది. క్రమేణా తన వ్యక్తిత్వంలోని బలహీనతను ఎరిగిన విశ్వం శారద స్థితి చూచి క్రుంగిపోతాడు. శారదను సుఖపెట్టాలన్న భావంతో తిరిగి పెళ్ళి చేసికోమని ఆమెకు సలహా ఇస్తాడు.

శారదను చేసికోవలసిన శేఖర్ మళ్ళీ రంగంలోకి వస్తాడు. శారదను చేసికోవలెనందని శేఖర్‌ను విశ్వం బ్రతిమాలగా అతను అంగీకరిస్తాడు. శారద కూడా తల వూపుతుంది.

జీవితాంతం సుమంగళిగానే ఉంటానన్న శారద తన మాట నిలుపుకునేందుకు ప్రాణాలు విడుస్తుంది. అదే సుమంగళి.

నిశ్చయంగా ఇది కొత్త తరహా కథ. ఈ రకమైన కథను చిత్రీకరించటం ఇదే మొదటిసారి.

విశ్వం శారదలుగా నాగేశ్వరరావు, సావిత్రి, శేఖర్‌గా జగ్గయ్య, 'రావు'గా గుమ్మడి, ప్రిన్సిపాల్‌గా నాగయ్య, ఇతర పాత్రలలో రేలంగి, పద్మనాభం, వాసంతి, గిరిజ, సంధ్య ప్రభృతులు చక్కని నటనను ప్రదర్శించగలిగారు.

రేలంగి, గిరిజ, పద్మనాభం గారలు పోషించిన హాస్యకథ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నది. వాసంతి ప్రతిభావంతమైన నటనను ప్రదర్శించింది.

మహాదేవన్ కూర్చిన పాటలు, ఆత్రేయగారి రచన బావున్నాయి. ఆదుర్తి దర్శకత్వం కొన్ని సందర్భాలలో చాలా బావుంది.

ఈ చిత్రంయొక్క జయాపజయాలనుబట్టి తెలుగు ప్రేక్షకుల అభిరుచులను అంచనా వేయటానికి నిర్మాతలకు, ఇతర ఫిలిం పెద్దలకు ఇదొక సువర్ణ అవకాశం.

వాణిదాసు ప్రకాశం.

మద్రాసులో రెండు తెలుగు నాటికాలు

స్థానిక గాయత్రీ కళానికేతన్ సహాయార్థం ఈ నెల 11న సౌందర్యమహల్లో రెండు తెలుగు ఏకాంకికా నాటకలను ప్రదర్శించారు. కళానికేతన్ ఆధ్వర్యాన ఈ ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి.

మొదటిది 'తిరవతి' నాటకం శ్రీ యన్. ఆర్. నంది రచన. ఇందులో హాస్యరసాన్ని విరివిగా చొప్పించటంతో, ఈ ప్రదర్శన చక్కని కాలక్షేపంగా ఉపకరించింది. శ్రీయుతులు ఏ. శ్రీనివాసరావు, పి. కోటరాజు, జి. ఏ. రామయ్య, వై. సుబ్రహ్మణ్యం, శ్రీమతి దేవకి గారలు ఇందులో నటించారు.

రెండవది మంచుతెర శ్రీ ఆదివిష్ణు రచన. శ్రీయుతులు యన్. సాంబశివరావు, వై. సుబ్రహ్మణ్యం, జి. ఏ. రామయ్య, పి. కోటరాజు, ఏ. శ్రీనివాసరావులు ఇందులో నటించారు.

రెండు నాటకాలకు శ్రీ యన్. సాంబశివరావు దర్శకత్వం వహించారు.

ప్రదర్శనల మధ్యలో విజయ, సుశీలలు నృత్యాలను ప్రదర్శించారు. శ్రీ ఎస్. కృష్ణారావు, 'కళానికేతన్' కార్యదర్శి. ★

ముఖచిత్రం

'స్వైరాభాను' ముఖచిత్రం మమ్మల్ని బాగుగా ఆకర్షించింది. అప్పుడప్పుడు హిందీ తారలను కూడ ముఖ చిత్రముగా ప్రచురించిన బాగుండునన్న మా అభిలాష. మన్నిస్తారుకదూ !

తిమ్మరి రఘునాథ్ (గుంటూరు)

స రా గ మా ల

ఆంధ్ర సచిత్ర వారపత్రిక (18—11—64) 'సరాగమాల' వ్యాసంలో (53 వ పుట— 1 వ కాలం "రెండవ ప్రక్క పద్యము లున్నవి. మొదటిది మల్లిక్ పాడినది, భైరవి రాగం. పిల్లలమర్రి పినవీర భద్రకవి విరచితమైన విజయవిలాసము 'లోనిది."

ఉత్తరాలు

4 వ పేజీ తరువాయి

అని ఉంది.

పిల్లలమర్రి పినవీరన రచించినది శృంగారశాకుంతలము. విజయవిలాస కర్త చేమకూర వెంకటకవి.

పై విషయము గుర్తించి సవరించగలరు

కె జోగయ్యశర్మ (వాల్తేరు)

సి ని మా

'హేమంతి'ని గురించి వ్రాస్తూ "…. చదువుకున్నందువల్ల ఆమెలో ఈ ప్రత్యేక దృష్టి అలవడింది…." అని అచ్చయింది. ఇంకా ఇలాంటి అభిప్రాయాలే (: చదువుకున్నందువల్లలాంటి) వ్రాస్తున్నారా ! ? ఛీ ! ! !

కె ఉపేందర్ (హనుమకొండ)

శుభాకాంక్షలు

"నూతన సంవత్సర శుభసమయము ఆంధ్ర పత్రిక సంపాదకులకు, పాఠకులకు, రచయితలకు మా హృదయపూర్వకపు అభివందనములు" పత్రికా ముఖంగా తెల్పుకుంటున్నాము.

తటవర్తి అనసూయ శరభరాజు,
అయ్యగారి హనుమంతరావు (రాజోలు)

ఆటంబాంబ్

మనము ఇప్పటికి కూడా అణ్వస్త్రాలు నిర్మించటం సముచితం కాదు. అణ్వస్త్రాలు నిర్మించినంత మాత్రాన మనము శాంతి కాముకులము కాక పోతామా ? ఇప్పటి దాకా అణ్వస్త్రాలు నిర్మించక పోవటము ఉచితమే. కాని సిగ్గులేని మన శత్రువైన చైనా నిర్మిస్తే ఇంకా చేతులు ముడుచకొని కూర్చోటం సబబేనా ? చైనాని నమ్మవచ్చా ? చైనా మన మీద దండయాత్ర చేయదని ఎంత మంది నాయకులు డాబులు కొట్టలేదు. అణ్వస్త్రములు నిర్మించుకొని ప్రతిదేశం మీద ఇష్టం వచ్చినట్లు ప్రయోగం చేస్తే తప్పుకాని, లేక పోతే తప్పేమిటి ? మనం నిర్మించుకొన్నంత మాత్రాన మన నాయకుల పవిత్ర స్మృతులకు అపచారం జరుగుతుందా ? కాబట్టి మనం కూడ వెను వెంటనే అణ్వస్త్రాలు నిర్మించుకొని బలంగా ఉండటం చాల మంచిది. చేతులు కాలనాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం ? అంతే అవుతుంది ఆఖరికి మన పని.

కాశీపతి (తెనాలి)

*   *   *

భారతదేశం అణ్వస్త్రాలను తయారు చెయ్యవలసిన పని లేదని నా ఉద్దేశము. ఇదివరకే ధనిక దేశములైన అమెరికా, రష్యాలు మహాశక్తిమంతమైన అణ్వస్త్ర బలాలను తయారు చేసి ఉంచుకొని ఉన్నవి. చైనా కూడా చాలా వరకు అణ్వస్త్ర తయారీలో సఫలీకృతమై యురేనియం బాంబులను వాటిని వేసెడు విమానములను కూడా తయారు చేసి ఉంచుకొన్నదని వినికిడి. భారత దేశము అణ్వస్త్ర తయారీలో ఈ దేశములతో సరితూగవలె నన్న ఎన్నికోట్లు ఖర్చగునో ఎంత కాలము పట్టునో ఊహించుట కష్టము.

మన దేశము పన్నులను హెచ్చించి కోట్లకు కోట్లు పరదేశముల వద్ద ఋణములను గ్రహించి దేశాభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలను అమలు పరచుచున్నది. అయిననూ మన దేశము పందలి మధ్య తరగతి, పేద ప్రజలకు ఇతర ప్రాంతముల నుంచి వలస వచ్చు కాందిశీకులకు తగిన గృహ, భోజన, వైద్య సౌకర్యాలను అందించి తృప్తి పరుప లేకున్నది. ధనికులలో, ఉద్యోగులలో, వ్యాపారులలో నున్న అవినీతిని అణచగొండితనమును, అక్రమములనూ రూపు మాపలేకున్నది. ప్రస్తుత పరిస్థితులలో కఠిన శాసనములను విధించియైనను మన దేశ పరిస్థితులను సరిదిద్దుట ప్రభుత్వ ధర్మము

*   *   *

వివిధ దేశాల మధ్య శాంతి సామరస్యాలను నెలకొల్పటానికి, మానవ అభ్యుదయానికి, నిరంతరం కృషి చేస్తున్న భారతదేశం, అటంబాంబు తయారు చేయాలా వద్దా, అన్నది నిర్ణయించే ముందు, కేవలం రాజకీయాలనే కాక, దేనికోసమైతే భారతదేశం పాటు పడుతున్నదో, ఆ మానవ అభ్యున్నతిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అణ్వాయుధ ప్రయోగం జరిగినప్పుడు తీవ్రంగా వెలువడే అతి శక్తి వంతమైన న్యూక్లియర్ రేడియేషన్స్ యొక్క పరిణామాలు చాలా ఘోరమయినవి. ఇప్పటికే అగ్రరాజ్యాల అణ్వస్త్ర పరీక్షల వల్ల, వాతావరణం సముద్ర జలం, ఆఖరికి, భూమిలోపలా కూడా మృత్యు ధూళితో కలుషితమై ఉన్నవి ఇక అన్ని రాజ్యాలూ, అణ్వస్త్ర పరీక్షలు జరిపితే, యుద్ధం మాట అటుంచి, కేవలం ఆ ప్రయోగాల వల్లనే, ఇప్పుడు జీవిస్తున్న మానవులకే కాక, ముందు తరాల వారికి కూడా, ఘోర దుష్ఫలితాలు కలిగే ప్రమాదం ఉన్నది. అసలు, ముందు ముందు పుట్టబోయే వారి మానసిక, శారీరక స్థితులనే పూర్తిగా మార్చి వేయగల శక్తి న్యూక్లియర్ రేడియేషన్సుకి ఉన్నది.

ఇక, చైనా అటం బాంబుని తయారు చేసింది కనుక, చుట్టూ ఉన్న దేశాలన్నీ, దాని అణ్వస్త్ర దాడిని (!) ఎదుర్కొనడానికి అటంబాంబులు తయారు చెయ్యాలనటం, వట్టి రాజకీయ వాదమే అవుతుంది. ఎందుకంటే, అణ్వస్త్ర యుద్ధంలో గెలుపంటూ ఎవ్వరికి లభించదు. ఈ విషయం అగ్ర రాజ్యాలకి కూడా బాగా తెలుసు. ప్రపంచంలో ఏదో ఒక్క దేశమే అణ్వాయుధ శక్తిని కలిగి ఉంటే, గెలుపనే మాటకి అర్థం ఉంటుందేమో కాని, ప్రస్తుత పరిస్థితులలో మాత్రం కాదు. పరస్పర నాశనమే అణ్వస్త్ర యుద్ధ ఫలితం. ఏ ఒక్క దేశమైనా మరొక దేశంపై (ఏ కారణం చేత నైనా) అణ్వస్త్ర దాడి చేసిందంటే, మూడవ ప్రపంచ అణ్వస్త్ర యుద్ధం సంభవించక తప్పదు. అంటే సర్వ నాశనం అన్న మాట చివరకు మిగిలేది ఏదీ ఉండదు. భూమంటూ మిగిలితే దాన్ని పాలించే నాథ డేవడూ ఉండడు.

భారత దేశం తలుచుకొంటే. అటంబాంబులు త్వరలోనే తయారు చెయ్యగలదనటంలో ఏమాత్రం సందేహం లేదు. ఆసియాలో కల్లా, అణుశక్తి విషయంలో ముందంజ వేస్తున్న మన దేశంలో

యురేనియం, థోరియం డిపాజిట్లకు కొరతలేదు. ప్లూటోనియం ఉత్పత్తిచేసే రియాక్టరు ఉన్నది. అయినా, దేశరక్షణని రేడియో ధార్మిక శక్తిని ఉపయోగించని ఆయుధాలతో పటిష్ఠం చేయవలసిందే కాని, అణ్వాయుధాలతో మాత్రం కాదు.

ఈ నాటి ప్రపంచంలో, కొత్తగా ఏ దేశమైనా అణ్వాయుధాలు తయారు చేసినంత మాత్రాన వాటి వల్ల ఆ దేశరక్షణ పటిష్ఠం అవుతుందనీ, వాటివల్ల గెలుపు లభిస్తుందనీ అనుకోవటం కేవలం అవివేకం.

ఎస్. బావు (సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ (కలకత్తా)

* * *

అణ్వస్త్రములతో మనము చైనాను బెదిరించలేము. ఒకరిపై ఒకరు అణ్వస్త్రములు ప్రయోగించుకొనిన సర్వ నాశనము తప్పదు. మన స్వాతంత్ర్యమును దేశ శాంతికి, విశ్వశాంతికి ఎట్టి భంగము వాటిల్లకుండ కాపాడు కొనుట మనవిధి. చైనాను అణ్వస్త్రములతో ప్రతిఘటించి రెచ్చగొట్టుట కన్న మన దేశమును సర్వ సమృద్ధిగా శక్తివంతముగా తయారు చేసుకొనే ఎట్టి తాకిడినైనను ఎదిరించి నిలువ వలెను.

శ్రీమతి మోహన్ చంద్రప్రభ (బొంబాయి)

* * *

అణుబాంబులు పుష్కలంగా గల అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, మరియు గత '62 సం.లో మన దేశంపై దాడి చేసి గత నెలలో తొలిసారిగా తన అణుబాంబు పరీక్షించిన చైనా, మొదలగు దేశములు "శాంతియుత సహజీవనం" కావాలంటూ ప్రచారం చేస్తున్నాయి. అలాంటప్పుడు "శాంతియుత సహజీవనం" అనే మార్గాన్ని మొట్టమొదటగా ప్రపంచానికి చూపించిన భారత దేశం, తన రక్షణార్థమై అణుబాంబులు ఎందుకు తయారు చేయరాదు ? తనపై ఎవరైన దాడి చేస్తే భారత దేశం తప్పకుండా ప్రతిఘటించి తీరుతుంది. అందుచేత ఆయుధం ఏదైతేనేం శత్రువును ఎదుర్కొనడానికి అన్ని విధాలా తయారై ఉండాలిగా ! ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేనంత మాత్రాన దేశాన్ని ఆ శత్రువుల పాలు చేయం గదా !

ఎ. జైమినిరావు (బరంపురం)

* * *

"కర్ర లేనివాడిని గొర్రె కరచింద"న్న సామెత మన తెలుగులో ఒకటి వాడినా వాడకున్న అవసరం వస్తే కాలానుసారంగా వాడతగిన శస్త్రాస్త్రాలు కలిగి ఉంటే ఎదటి వాడికి మనము కొంత భీకరంగా కనుపించుతాము. నిజమే, శాంతి పద్ధతి మంచిదే. కాని పూరకే మీదికి వచ్చే దుష్టత్వాన్ని అరికట్టాలంటే దెబ్బకు దెబ్బ చూపించగల ప్రజ్ఞ ఉన్నదని రుజువు చెయ్యాలి. శ్రీరాముడు శాంతమూర్తే, కాని అకారణంగా తన భార్య నపహరించిన దుష్టదైత్యుని శాంతి మార్గాన చక్క చేయలేనప్పుడు ఆయుధ బలముతో బుద్ధి చెప్పక తప్పింది కాదు. హోమియోపతి మందులు వాడుతున్న ప్రజ్ఞానిధి యుగు అల్లోపతి సర్జన్ ఎలాగో, ఆధునిక వివిధాయుధ శక్తుల దండనిడుకొని శాంతి నెలకొల్పుటకు అట్టిదిశ చాణుక్యుని మంత్ర బలముతో నాడు చంద్రగుప్తుడు పది లక్షల సైన్యాన్ని కలిగుండ బట్టే గ్రీకు రాజగు అలగ్జాండరు పంజాబు నుండే ఇంటికి దారి పట్టాడు. కాబట్టే మనము అణ్వస్త్రమును తయారుతో ఉంచుకొనుటయే తగిన పని.

చేరాల వేంకట రమణమ్మ, చేరాల భారతమ్మ, (గుంటూరు)

* * *

శాంతి స్థాపనార్థమై ప్రబోధించిన మానవీయుడు బుద్ధ భగవానుడుద్ధరించిన ఇన్దిరిత్రి జనయిత్రి పవిత్ర పాత్ర పత్ర్యర్ఘ్య విన్యస్య శ్యామలయుతో వర్ధిల్లుటకే గాని ఈ భారతావని అణుదూలిని మారణహోమాలని కూడ కలుపించం చెయుటం అమానుషం. అసంగత్యం. యావత్ప్రజానీకమునకు దుష్ప్రయోజనం. మహాత్మాత్మ పండితాత్మ స్థాపయాలయిన శాంతి మార్గములే శరణ్యము. అణు తయారీను శాంతి మార్గములలో ఒప్పందాలలో మనము పరదేశీయులచే మాన్పించుటమే మన ప్రావీణ్యము. సుహృద్భావరాపణ్యము.

కల్యాణి (గద్వాల)

రిక్షావాలి

39 వ పేజీ తరువాయి

ఏర్పాటు చేయరాదూ ?"

"నాకేమీ అక్కర్లేదు రెండు రోజుల్లో నా వస్తువు నాకు తిరిగిస్తే సరిపోతుంది. లేకపోతే మాత్రం పరిస్థితులు బాగుండవు— వెళ్తున్నా" అంటూ అనవలసిన నాలుగు మాటలు అనేసి విసురుగా బయటకు వచ్చేసాడు.

రిక్షా ఎక్కుతూంటే "మామయ్యా ! అంటూ మురళి పరుగెత్తుకు వచ్చేడు ఏడ్పుడుసు వచ్చే మురళిని చూస్తే అసహ్యం వేస్తోంది కృష్ణకు. ఈ వేళ వినుగ్గా వేజన్నాడు "ఏం?" అని.

"నాపి కోసమేగా నాన్నతో దెబ్బలాడేవ్ నువ్వు"

"అవును"


"ఇదిగో నా వాచీ నువ్వు తీసుకో. ఇంక నాన్నతో దెబ్బ లాడవుగదూ?" అంటూ గుప్పిట్లోంచివాళ్ళమ్మ ఏదో తీర్థంలో కొనిచ్చిన రోల్డుగోల్డు బొమ్మవాచి చేతిలో పెట్టి మాట్లాడకుండా పారిపోయాడు.

హృదయం బరువెక్కింది. రిక్షా భారంగా ముందుకు పోయింది.





Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6&7 Thambuchetty Street
Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



[illegible] [పుట : ౨౪౦]

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.